RNI No. APTEL/2008/23088

# తెలంగాణ పత్రిక

TELANGANA PATRIKA
TELUGU DAILY

తెలుగు దిన పత్రిక

నిజం మా విజన్

Epaper.Telanganapatrika.in

తెలంగాణ తల్లి



ఎడిటర్ : బూర్ల వెంకన్న కరీంనగర్ సంపుటి :17 సంచిక :189 గురువారం , అక్టోబర్ 30, 2025, పేజీలు -20 వెల :5/-

# మొంథా తుపాన్..

## సీఎం రేవంత్ రెడ్డి కీలక ఆదేశాలు



**తెలంగాణ పత్రిక ప్రతినిధి:** మొంథా తుపాన్ ప్రభావంతో రాష్ట్రంలో కురుస్తున్న వర్షాలపై అధికారులు అప్రమత్తంగా ఉండాలని సీఎం రేవంత్ రెడ్డి ఆదేశించారు. ఈ మేరకు తుపాన్ ఎఫెక్ట్‌పై సంబంధిత అధికారులతో బుధవారం ముఖ్యమంత్రి సమీక్ష నిర్వహించారు. రాష్ట్రంలో వరిధాన్యం, పత్తి కొనుగోలు కేంద్రాల్లో రక్షణ చర్యలు తీసుకోవాలన్నారు. ఉమ్మడి ఖమ్మం, వరంగల్, నల్గొండ జిల్లాల్లో అధిక ప్రభావం ఉందని చెప్పారు. రైళ్లు నిలిచిపోవడంతో ప్రయాణికులకు ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయాలని సూచించారు. రెవెన్యూ, విద్యుత్, పంచాయతీరాజ్, ఆర్ అండ్ బీ, వైద్యారోగ్య, పోలీస్, అగ్నిమాపక శాఖలు, ఎస్‌డీఆర్ఎఫ్ సిబ్బంది సమన్వయంతో పని చేయాలని ముఖ్యమంత్రి సూచించారు. హైదరాబాద్ నగరం -మిగతా2లో

## రిజర్వేషన్ల సాధనకు

# త్వరలో బీసీ రథయాత్ర..

### విద్యార్థుల ఫీజు బకాయిలపై సీఎంకు కృష్ణయ్య లేఖ



**తెలంగాణ పత్రిక ప్రతినిధి:** స్థానిక సంస్థల్లో 42 శాతం రిజర్వేషన్ల సాధన కోసం త్వరలో బీసీ రథయాత్ర చేపట్టనున్నట్లు తెలంగాణ బీసీ సంఘాల జేఏసీ చైర్మన్, ఎంపీ ఆర్.కృష్ణయ్య తెలిపారు. మంగళవారం విద్యానగర్‌లోని బీసీ భవన్‌లో ఆయన మాట్లాడారు. బీసీ రిజర్వేషన్ల అమలును రాష్ట్ర ప్రభుత్వం వెంటనే పూర్తి చేయకపోతే నవంబరు రెండవ వారంలో రథయాత్ర ప్రారంభించి రాష్ట్రవ్యాప్తంగా ఆందోళన చేపడతామన్నారు. -మిగతా2లో



## అజహరుద్దీన్ కు మంత్రి పదవి..!

-తెలంగాణ కేబినెట్‌లోకి అజారుద్దీన్..
-నిర్ణయం తీసుకున్న సీఎం రేవంత్ రెడ్డి
- రేపే అజారుద్దీన్ మంత్రిగా ప్రమాణ స్వీకారం

**తెలంగాణ పత్రిక ప్రతినిధి:** తెలంగాణ రాష్ట్ర కేబినెట్ లోకి భారత మాజీ క్రికెటర్, కాంగ్రెస్ నేత మహమ్మద్ అజారుద్దీన్ ఎంట్రీ ఇవ్వనున్నారు. ఈ మేరకు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నిర్ణయం తీసుకున్నారు. శుక్రవారం అజారుద్దీన్ -2లో

## భారీ వర్షాలు..

## స్కూళ్లకు సెలవు

**తెలంగాణ పత్రిక ప్రతినిధి:**

తుఫాన్ ప్రభావంతో పలు జిల్లాల్లో భారీ వర్షాలు కురుస్తున్నాయి. ఈ నేపథ్యంలో సిద్దిపేట కలెక్టర్ గురువారం జిల్లాలోని అన్ని స్కూళ్లకు సెలవు ప్రకటించారు. ఇప్పటికే యాదాద్రి భువనగిరి, వరంగల్, హనుమకొండ, భూపాలపల్లి, ములుగు జిల్లాల్లో సెలువ ప్రకటించారు. ఉమ్మడి కరీంనగర్, ఖమ్మం, నల్గొండ జిల్లాల్లోనూ కుండపోత వర్షాలు కురుస్తుండటంతో సెలవు ఇవ్వాలని విద్యార్థులు, తల్లిదండ్రులు కోరుతున్నారు.

## అధికారులు అప్రమత్తంగా ఉండాలి: మంత్రి సీతక్క



**తెలంగాణ పత్రిక ప్రతినిధి:** మొంథా తుఫాను నేపథ్యంలో అధికారులు అప్రమత్తంగా ఉండాలని పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ ధనసరి అనసూయ (సీతక్క) దిశానిర్దేశం చేశారు. తుఫాను పరిస్థితిని ఎప్పటికప్పుడు సమీక్షిస్తూ, అత్యావసర చర్యలకు సిద్ధంగా ఉండాలని ఆదేశించారు. మొంథా తుఫానుపై అధికారులతో టెలికాన్ఫరెన్స్ ద్వారా మంత్రి సీతక్క బుధవారం సమీక్షా సమావేశం నిర్వహించారు.మొంథా తుఫాన్ ప్రభావం తీవ్రంగా ఉన్న మహబూబాబాద్, ములుగు జిల్లాల కలెక్టర్లు, ఇతర అధికారులతో మంత్రి సీతక్క మాట్లాడారు.తుఫాను కారణంగా అధికారులు చేపట్టిన చర్యలపై మంత్రి సీతక్క తెలుసుకున్నారు. ఈ సందర్భంగా అధికారులకి కీలక -మిగతా2లో

## జూబ్లీహిల్స్‌లో కేటీఆర్ ప్రచారం..

## షెడ్యూల్ ఫిక్స్




**తెలంగాణ పత్రిక ప్రతినిధి:** జూబ్లీహిల్స్ ఉపఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా బీఆర్ఎస్ పార్టీ ప్రచారం ముమ్మరం చేసింది. ఆ పార్టీ జూబ్లీహిల్స్ అభ్యర్థి మాగంటి సునీత విస్తృతంగా ప్రచారం నిర్వహిస్తున్నారు. జూబ్లీహిల్స్ ప్రచారంలో బీఆర్ఎస్ ముఖ్యనేతలు కూడా రంగంలోకి దిగనున్నారు. మాజీ మంత్రి కేటీఆర్ జూబ్లీహిల్స్ నియోజకవర్గంలో వరుస రోడ్ షోలు నిర్వహించనున్నారు. ఈ మేరకు షెడ్యూల్ ఖరారైంది. ఈనెల 31 నుంచి నవంబర్ 9 వరకు నియోజకవర్గాన్ని మాజీ మంత్రి చుట్టేయనున్నారు. వరుసగా 10 రోజుల పాటు బైపోల్స్‌లో కేటీఆర్ రోడ్ షోలు, కార్నర్ మీటింగ్స్ -మిగతా2లో



## బీఆర్ఎస్, కాంగ్రెస్‌ను బొంద పెట్టాలి..

**తెలంగాణ పత్రిక ప్రతినిధి:** జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలను బొంద పెట్టాలని ఎంపీ ఈటల రాజేందర్ పిలుపునిచ్చారు. దేశం సురక్షిత ంగానూ, సుభిక్షంగానూ ఉండాలంటే మోదీ ప్రధానిగా ఉండాలని ఆయన పేర్కొన్నారు. కృష్ణానగర్ ఏ, బీ బ్లాక్‌లలో బీజేపీ అభ్యర్థి లంకాల దీపక్‌రెడ్డి గెలుపును కాంక్షిస్తూ మంగళవారం ఆయన ప్రచారం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సంక్షేమం కావాలంటే బీజేపీకి ఓటు వేయాలన్నారు.కాంగ్రెస్, బీఆర్ఎస్ నాయ కులు సోప్‌టాప్ గాళ్లని,వాళ్ల మీద ప్రజలకు విశ్వాసం లేదని విమర్శించారు. కార్యక్రమంలో బీజేపీ -మిగతా2లో

## మొంథా తుఫాన్ ఎఫెక్ట్..

# హైదరాబాద్‌లో భారీ వర్షం..




**తెలంగాణ పత్రిక ప్రతినిధి:** నగరంలోని పలు ప్రాంతాల్లో తెల్లవారుజాము నుంచి భారీ వర్షం కురుస్తోంది. ఈ నేపథ్యంలో అధికారులు అప్రమత్తంగా ఉండాలని జలమండలి ఎండీ అశోక్ రెడ్డి ఆదేశించారు. నగరంలో కురుస్తున్న వర్షం వల్ల ప్రజలకు ఇబ్బంది లేకుండా అన్ని రకాల ముందస్తు చర్యలు చేపట్టాలని సూచించారు. తరచూ.. సీవరేజీ ఓవర్ ఫ్లో అయ్యే మ్యాన్ హోల్స్ గుర్తించి నివారణ చర్యలు చేపట్టాలని తెలిపారు. ముంపునకు గురైన ప్రాంతాల్లో మ్యాన్‌హోల్స్ దగ్గర హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేయాలని పేర్కొన్నారు. డీప్ మ్యాన్‌హోల్స్ దగ్గర సీవరేజి సూపర్‌వైజర్లు ఉండేలా ఆదేశాలు జారీ చేశారు. -మిగతా2లో

## నిండు కుండలా మూసీ నది..

2లో

**తెలంగాణ పత్రిక ప్రతినిధి:**

కేతేపల్లి మండల పరిధిలోని మూసీ నది నిండు కుండలా మారింది. ఎగువన కురుస్తున్న భారీ వర్షాలతో పాటు ఉస్మాన్ సాగర్, హిమాయత్ సాగర్ నుంచి మూసీకి భారీగా వరద నీరు వచ్చి చేరుకుంటుంది.




## ఓవర్సీస్ స్కాలర్‌షిప్ బకాయిలపై

### తెలంగాణ ప్రభుత్వం కీలక నిర్ణయం



**తెలంగాణ పత్రిక ప్రతినిధి:**

తెలంగాణ ఓవర్సీస్ విద్యార్థులకు గుడ్ న్యూస్. గత కొంత కాలంగా పెండింగ్‌లో ఉన్న స్కాలర్‌షిప్ బకాయిలను చెల్లించాలని ప్రభుత్వం నిర్ణయించుకుంది. 2022 నుంచి ఉన్న మొత్తం బకాయిలు క్లియర్ చేయాలని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క ఆదేశాలు జారీ చేశారు. ఈ మేరకు ఆర్థిక శాఖ అధికారులను డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క ఆదేశించారు. ప్రభుత్వం తీసుకున్న ఈ నిర్ణయంతో ఎస్సీ, ఎస్టీ, బీసీ, ఓసీ, మైనారిటీ విద్యార్థులకు భారీ ఊరట లభించనుంది.

## చిట్టీల పేరుతో

## రూ.12 కోట్ల ఘరానా మోసం

**తెలంగాణ పత్రిక ప్రతినిధి:**

సైబరాబాద్‌లో చిట్టీల పేరుతో ఓ దంపతులు ఘరానా మోసానికి పాల్పడ్డారు. సాఫ్ట్‌వేర్ ఎంప్లాయిస్, గృహిణులు ఇతర వ్యక్తుల నుంచి సుమారు రూ. 12 కోట్ల వరకు దంపతులు మహమ్మద్ అలీ, రేష్మా వసూలు చేసినట్లు సమాచారం. దంపతులు 2016 నుంచి నగరంలో చిట్టీలను నడుపుతున్నట్లు బాధితులు తెలిపారు. కొద్ది రోజుల క్రితం చిట్టిలను ఆపేస్తున్నట్టు తెలిపారని పేర్కొన్నారు. చిట్టీలను -మిగతా2లో

## రాష్ట్రంలో పేదలందరికీ ఇందిరమ్మ ఇండ్లు

- పట్టణ ప్రాంతాల్లో నిబంధనలు సడలింపు
- జూబ్లీహిల్స్ ఎన్నికల ప్రచారంలో మంత్రి పొంగులేటి
- మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి సమక్షంలో బిఆర్ఎస్ నుంచి 300 మంది కాంగ్రెస్ లో చేరిక



**తెలంగాణ పత్రిక ప్రతినిధి:** రాష్ట్రంలో అర్హులైన పేదలందరికీ ఇందిరమ్మ ఇండ్లు నిర్మించి ఇవ్వడమే ఈ ఇందిరమ్మ ప్రభుత్వ ప్రథమ లక్ష్యమని రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. ఇప్పటికే రాష్ట్రంలో నాలుగు లక్షల పైగా ఇండ్లు మంజూరు చేశామని ఇందులో 3 లక్షలకు పైగా ఇండ్లు వివిధ నిర్మాణ దశలో ఉన్నాయని తెలిపారు. జూబ్లీహిల్స్ ఎన్నికల ప్రచారంలో భాగంగా రెహమత్ నగర్ డివిజన్ లోని కార్మికనగర్‌లో మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి బుధవారం కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్‌కు మద్దతుగా పాదయాత్ర నిర్వహించారు. -మిగతా2లో

## ఇజ్రాయిల్ దాడులు

### గాజాలో 60మంది మృతి

**తెలంగాణ పత్రిక ప్రతినిధి:**

గాజా శాంతి ప్రణాళిక ఒప్పందాన్ని ఇజ్రాయిల్ పదే పదే ఉల్లంఘిస్తోంది.గాజాలో రాత్రిపూట ఇజ్రాయిల్ జరిపిన దాడుల్లో సుమారు 60మంది మరణించారని, వారిలో చాలా మంది చిన్నారులు ఉన్నారని స్థానిక ఆస్పత్రి అధికారులు బుధవారం తెలిపారు.ఇజ్రాయిల్ వైమానిక దాడుల తర్వాత రాత్రి సుమారు 10 మృతదేహాలు ఆస్పత్రికి -2లో



తెలంగాణ పత్రిక
TELANGANA PATRIKA TELUGU DAILY
తెలుగు దిన పత్రిక
నిజం మా నిజం

GENERAL NEWS

### మొంథా తుఫాను..

## అధికారులు అప్రమత్తంగా ఉండాలి

-మొదటిపేజీ తరువాయి: ఈ సందర్భంగా అధికారులకి కీలక ఆదేశాలు జారీ చేశారు. చలిగాలులు తీవ్రంగా ఉన్న నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉంటూ, స్వీయ నియంత్రణ పాటించాలని సూచించారు. రైతులు పంటల విషయంలో తగిన జాగ్రత్తలు తీసుకోవాలని మార్గనిర్దేశం చేశారు. పశువుల కాపరులు తమ పశువులని జాగ్రత్తగా చూసుకోవాలని సూచించారు మంత్రి సీతక్క. మత్స్యకారులు చేపల వేటకు వెళ్లవద్దని సూచించారు. ప్రజలు వాగులు, చెరువులు దాటే ప్రయత్నం చేయొద్దని, నీటి ప్రవాహం ఎక్కువగా ఉన్న ప్రాంతాలకు దూరంగా ఉండాలని దిశానిర్దేశం చేశారు. పలు చోట్ల రైళ్లు నిలిచిపోయినట్లు సమాచారం అందుతున్న క్రమంలో ప్రయాణికులకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా తక్షణమే సహాయక చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. ప్రయాణికులకు ఆహారం, తాగునీరు వంటి అవసరాలు వెంటనే అందించాలని ఆదేశించారు. తుఫాను ప్రభావం తగ్గే వరకు ప్రజలు రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాలను పాటించాలని, అత్యవసరమైతే తప్పా ఇళ్ల నుంచి బయటకు రావొద్దని మంత్రి సీతక్క సూచించారు.

## రిజర్వేషన్ల సాధనకు త్వరలో బీసీ రథయాత్ర..

-మొదటిపేజీ తరువాయి: విద్యార్థుల ఫీజు బకాయిలపై సీఎంకు కృష్ణయ్య లేఖ

పెండింగ్‌లో ఉన్న ఇంజనీరింగ్, పీజీ, డిగ్రీ కాలేజీ విద్యార్థుల ఫీజు బకాయిలను విడుదల చేయాలని ఎంపీ ఆర్. కృష్ణయ్య మంగళవారం సీఎం రేవంత్‌రెడ్డికి లేఖ రాశారు. ఈ సందర్భంగా విద్యానగర్‌లోని బీసీ భవన్‌లో ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం విద్యార్థుల ఫీజు బకాయిలను విడుదల చేయకపోవడం తగదన్నారు.

## నిండు కుండలా మూసీ నది..

-మొదటిపేజీ తరువాయి: కేతేపల్లి మండల పరిధిలోని మూసీ నది నిండు కుండలా మారింది. ఎగువన కురుస్తున్న భారీ వర్షాలతో పాటు ఉస్మాన్ సాగర్, హిమాయత్ సాగర్ నుంచి మూసీకి భారీగా వరద నీరు వచ్చి చేరుకుంటుంది. ఈ నేపథ్యంలో మూసీ ప్రాజెక్టు ఏడు గేట్లను 4 అడుగుల మేర ఎత్తి దిగువకు 20 వేల క్యూసెక్కుల నీటిని విడుదల చేస్తున్నారు. మూసీ ప్రాజెక్టు యొక్క 3, 4, 5, 6, 8, 10, 12 క్రస్ట్ గేట్లను 4 అడుగుల మేర ఎత్తినట్లు అధికారులు తెలిపారు. గేట్లను ఎత్తడంతో దిగువ ప్రాంతాల ప్రజలను అప్రమత్తం చేస్తున్నారు.

## చిట్టీల పేరుతో రూ.12 కోట్ల ఘరానా మోసం

-మొదటిపేజీ తరువాయి: చిట్టీలను ఆపడంతో.. తమ డబ్బులు ఇవ్వాలని డిమాండ్ చేసినట్లు చెప్పారు. తమ ఇల్లు అమ్మి డబ్బు ఇస్తామని అలీ, రేష్మా చెప్పారని బాధితులు వివరించారు. అనంతరం కొన్ని రోజుల తరువాత అలీ, రేష్మా చెప్పపెట్టకుండా ఇంటికి తాళం వేసి పారిపోయినట్లు బాధితులు పేర్కొన్నారు. ఫోన్‌లు కూడా స్విచ్ ఆఫ్ రావడంతో పోలీస్‌లను ఆశ్రయించినట్లు తెలిపారు. మహమ్మద్ అలీ, రేష్మాపై సైబరాబాద్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేసినట్లు చెప్పారు. ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసిన పోలీసులు దర్యాప్తు చేస్తున్నట్లు వెల్లడించారు. అలీ, రేష్మా వద్ద సుమారు 50 మందికి పైగా చిట్టిలు వేసినట్లు సమాచారం. ప్రస్తుత కాలంలో డబ్బులు సేవ్ చేయడానికి మధ్యతరగతి వారు ఎక్కువగా చిట్టీలు వేస్తుంటారు. వారు సంపాదించిన దానిలో ప్రతి నెలా కొంత దాచుకుని చిట్టీల రూపంలో పొదుపు చేస్తారు. ఈ చిట్టీల ద్వారా వచ్చిన డబ్బును కుటుంబ అవసరాలకు ఉపయోగిస్తుంటారు. అయితే ఇదే అదునుగా భావించిన కొంతమంది దుండగులు.. అధిక వడ్డీ రేట్లు ఇస్తామని ప్రజలకు ఆశ చూపి డబ్బులు మోసం చేస్తున్నారు.

## ఇజ్రాయిల్ దాడులు..గాజాలో 60మంది మృతి

-మొదటిపేజీ తరువాయి: ఇజ్రాయిల్ వైమానిక దాడుల తర్వాత రాత్రి సుమారు 10 మృతదేహాలు ఆస్పత్రికి చేరుకున్నాయని, ముగ్గురు మహిళలు, ఆరుగురు చిన్నారులవి ఉన్నాయని సెంట్రల్ సిటీ డీర్ అల్ -బలాలోని అక్సా ఆస్పత్రి తెలిపింది. దక్షిణ గాజాలో, ఖాన్‌యూనిస్ లోని నాజర్ ఆస్పత్రి ప్రాంతంలో ఇజ్రాయిల్ ఐదు దాడులు జరిపిందని అధికారులు తెలిపారు. అక్కడి నుండి 20 మృతదేహాలు వచ్చాయని, వాటిలో 13మంది చిన్నారులు, ఇద్దరు మహిళలు ఉన్నారని అన్నారు. సెంట్రల్ గాజాలోని పలు చోట్ల, అల్ అవ్దా ఆస్పత్రి 30 మృతదేహాలు వచ్చాయని తెలిపింది. వాటిలో 14మంది చిన్నారులు ఉన్నారు. హమాస్ కాల్పుల విరమణను ఉల్లంఘించిందని ఆరోపిస్తూ గాజాపై శక్తివంతమైన దాడులు నిర్వహించాల్సిందిగా ఇజ్రాయిల్ ప్రధాని నెతన్యాహూ సైన్యాన్ని ఆదేశించిన తర్వాత ఈ దాడులు చోటుచేసుకున్నాయి.

## మాజీ మంత్రి హరీష్ తండ్రి చిత్రపటానికి టీపీసీసీ చీఫ్ నివాళులు



హైదరాబాద్, అక్టోబర్ 29, తెలంగాణ పత్రిక: మాజీ మంత్రి హరీష్ రావు తండ్రి సత్యనారాయణ రావు చిత్రపటానికి టీపీసీసీ అధ్యక్షులు, ఎమ్మెల్సీ మహేష్ కుమార్ గౌడ్ నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన కుటుంబ సభ్యులను ఓదార్చారు. ఈ కార్యక్రమంలో ఎస్టీ కార్పొరేషన్ చైర్మన్ బెల్లయ్య నాయక్, మాజీ ఎంపీ మధు యాష్కీ గౌడ్, భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

# మొంథా తుపాన్.. సీఎం రేవంత్ రెడ్డి కీలక ఆదేశాలు

-మొదటిపేజీ తరువాయి: విద్యుత్, పంచాయతీరాజ్, ఆర్ అండ్ బీ, వైద్యారోగ్య, పోలీస్, అగ్నిమాపక శాఖలు, ఎస్‌డీఆర్‌ఎఫ్ సిబ్బంది సమన్వయంతో పని చేయాలని ముఖ్యమంత్రి సూచించారు. హైదరాబాద్ నగరంలో ప్రజల నుంచి వచ్చే వినతులకు జీహెచ్‌ఎంసీ, హైడ్రా, ఎస్‌డీఆర్‌ఎఫ్, అగ్నిమాపక శాఖ సిబ్బంది తక్షణమే స్పందించాలన్నారు. వరదలో చిక్కుకుపోయిన లోతట్టు ప్రాంతాల ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించాలని సీఎం ఆదేశించారు. చెరువులు, రిజర్వాయర్ల వద్ద నీటి స్థాయిపై పర్యవేక్షణ కొనసాగించాలన్నారు. నీటితో నిండిన రోడ్లు, కాజ్‌వేలపై రాకపోకల నిషేధం విధించాలని చెప్పారు. వర్షం కారణంగా పేరుకుపోయిన పారిశుద్ధ్య పనులు, దోమల నివారణకు సంబంధించి సీఎం పలు సూచనలు చేశారు. ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా, విషజ్వరాలు వ్యాపించకుండా తగు చర్యలు త్వరితగతిన తీసుకోవాలన్నారు. వైద్యశాఖ మందులు సిద్ధంగా ఉంచి వైద్య శిబిరాలు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలని.. ఎక్కడా ఇబ్బందులు కలుగకుండా చూడాలన్నారు. నీటి పారుదల శాఖ అధికారులు, సిబ్బంది రిజర్వాయర్లు, చెరువులు, కుంటల నీటి మట్టాన్ని ఎప్పటికప్పుడు పరిశీలిస్తూ.. నీటి విడుదలపై ముందుగానే కలెక్టర్లకు, క్షేత్రస్థాయి సిబ్బందికి సమాచారం ఇవ్వాలని సీఎం సూచించారు. పూర్తిగా నిండిన చెరువులు, రిజర్వాయర్ల వద్ద ఇసుక బస్తాలను ముందుగానే సిద్ధంగా ఉంచాలన్నారు. రోడ్లపై నీరు నిలిచిన ప్రాంతాల్లో, లో లెవల్ బ్రిడ్జీలు, కాజ్‌వేలపై నుంచి రాకపోకలను పూర్తిగా నిషేధించాలని, పోలీసులు, రెవెన్యూ అధికారులు వాటి సమీపంలో బారికేడ్లు ఏర్పాటు చేసి పర్యవేక్షణ చేయాలని దిశానిర్దేశం చేశారు.

## తెలంగాణ కేబినెట్ లోకి అజారుద్దీన్

-మొదటిపేజీ తరువాయి: శుక్రవారం అజారుద్దీన్ మంత్రిగా ప్రమాణ స్వీకారం చేయనున్నారు. ఇటీవల గవర్నర్ కోట ద్వారా ఎమ్మెల్సీగా అజారుద్దీన్ పేరును రాష్ట్ర ప్రభుత్వం ప్రతిపాదించింది. ఆ ప్రతిపాదనకు గవర్నర్ ఆమోదం లభించడంతో మంత్రి పదవి ఇవ్వాలని సీఎం రేవంత్ రెడ్డి నిర్ణయించారు. అజారుద్దీన్ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కలిసి తనకు ఇచ్చిన ఈ అవకాశంపై సఎంకు కృతజ్ఞతలు తెలియజేశారు. పార్టీ పట్ల చిత్తశుద్ధితో, నిబద్ధతగా పనిచేస్తానని, రాష్ట్ర అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేస్తానని అజారుద్దీన్ పేర్కొన్నారు. అజారుద్దీన్ మంత్రి పదవిలోకి రావడం ద్వారా ఓల్డ్ సిటీలో కాంగ్రెస్ శ్రేణుల్లో కొత్త ఉత్సాహం నెలకొనే అవకాశం కనిపిస్తుంది. ఓల్డ్ సిటీ ముస్లిం ఓటర్లను ఆకర్షించేందుకు, మైనార్టీ వర్గాల మద్దతును బలోపేతం చేసేందుకు ఈ నిర్ణయం కీలకంగా మారనుంది. క్రికెటర్ గా భారత జట్టుకు కెప్టెన్గా వ్యవహరించిన అజారుద్దీన్ 2019లో తెలంగాణ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడిగా కూడా బాధ్యతలు నిర్వహించారు. ప్రస్తుతం రాష్ట్ర క్యాబినెట్లో కీలక బాధ్యతలు స్వీకరించనున్నారు. అజారుద్దీన్ కేబినెట్లోకి రావడంతో మైనార్టీ వర్గాలకు సముచిత స్థానం దక్కినట్లుగా రాజకీయ విశ్లేషకులు పేర్కొంటున్నారు. ఈ నిర్ణయంతో జీహెచ్‌ఎంసీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి మేయర్ పీఠాన్ని కైవసం చేసుకునే అవకాశం దక్కవచ్చని పలువురు అంచనాకు వచ్చారు.

## జూబ్లీహిల్స్‌లో కేటీఆర్ ప్రచారం.. షెడ్యూల్ ఫిక్స్

-మొదటిపేజీ తరువాయి:

కేటీఆర్ ప్రచార షెడ్యూల్:

అక్టోబర్ 31న షేక్‌పేట్ నవంబర్ 1న రెహమత్ నగర్ నవంబర్ 2న యూసుఫ్‌గూడ నవంబర్ 3న బోరబండ నవంబర్ 4న సోమాజిగూడ నవంబర్ 5న వెంకట్రావు నగర్, నవంబర్ 6న ఎర్రగడ్డ డివిజన్ నవంబర్ 8న షేక్‌పేట్, యూసుఫ్‌గూడ, రెహమత్ నగర్ డివిజన్లలో రోడ్ షో నిర్వహించనున్నారు. ఇక చివరి రోజు నవంబర్ 9న షేక్‌పేట్ నుంచి బోరబండ వరకు నిర్వహించే బైక్ ర్యాలీతో కేటీఆర్ ప్రచారం ముగియనుంది. వరుస సమావేశాలు... మరోవైపు వరుస సమావేశాలతో కేటీఆర్ బుధవారం బిజీబిజీగా గడుపనున్నారు. కుల సంఘాలతో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ సమావేశాలు నిర్వహించారు. బీఆర్ఎస్ ఆధ్వర్యంలో ఈరోజు మున్నూరుకాపు ఆత్మీయ సమ్మేళనం జరుగనుంది. తెలంగాణభవన్‌లో జరుగనున్న ఈ సమావేశానికి కేటీఆర్ ముఖ్య అతిథిగా హాజరుకానున్నారు.

## బీఆర్ఎస్, కాంగ్రెస్?ను బొంద పెట్టాలి..

-మొదటిపేజీ తరువాయి: కార్యక్రమంలో బీజేపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. ఉపఎన్నికలో కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలకు బుద్ధి చెప్పాలని బీజేపీ ఎమ్మెల్సీ మల్క కొమరయ్య పిలుపునిచ్చారు. బీజేపీ అభ్యర్థి లంకాల దీపక్‌రెడ్డికి మద్దతుగా వెంగళరావునగర్ డివిజన్‌లోని ఏజీ కాలనీ, లక్ష్మీనగర్ తదితర ప్రాంతాల్లో ఆయన ప్రచారం చేశారు. పది సంవత్సరాలు అధికారంలో ఉన్న బీఆర్ఎస్ పార్టీ, గడిచిన రెండు సంవత్సరాలుగా రాష్ట్రాన్ని పాలిస్తున్న కాంగ్రెస్ పార్టీ వైఫల్యాలను ప్రజలకు వివరించారు. వెంగళరావునగర్ కాలనీలో మాజీ ఎంపీ బూర నర్సయ్యగౌడ్, జవహర్ నగర్‌లో బండారు విజయలక్ష్మి పాదయాత్ర నిర్వహించారు. కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర నాయకులు ఎస్.రామచంద్రారెడ్డి, జయశ్రీ, స్థానిక నాయకులు నవీన్, సుప్రియాగౌడ్, శివ, శ్రీకాంత్, సురేష్, కిట్టు పాల్గొన్నారు.

# మొంథా తుఫాన్ ఎఫెక్ట్.. హైదరాబాద్‌లో భారీ వర్షం..

-మొదటిపేజీ తరువాయి: నగర ప్రజలు ఎలాంటి పరిస్థితుల్లోనూ మ్యాన్‌హోల్స్ మూతలను తెరవకూడదని అశోక్ రెడ్డి సూచించారు. ఎమర్జెన్సీ కోసం జలమండలి హెల్ప్ లైన్ 155313కి కాల్ చేయాలని ఆయన కోరారు. జంట జలాశయాల గేట్లు ఎత్తిన నేపథ్యంలో జలమండలి అధికారులు అప్రమత్తంగా ఉండాలన్నారు. కాగా, మొంథా తుఫాన్ ప్రభావం కారణంగా తెలంగాణలోని పలు చోట్ల భారీ వర్షాలు కురుస్తున్న విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలోనే నగరంలో గత కొన్ని రోజులుగా వర్షాలు పడుతున్నాయి. హైదరాబాద్ నగరంలో కురుస్తున్న భారీ వర్షాలతో ప్రజలు అతలాకుతలం అవుతున్నారు. వర్షాలతో రోడ్లన్నీ చెరువులను తలపిస్తున్నాయి. మ్యాన్‌హోల్స్ పొంగిపొర్లుతున్నాయి. పలు కాలనీలు జలదిగ్బంధంలో చిక్కుకున్నాయి. మరికొన్ని ప్రాంతాల్లో కిలోమీటర్ల మేర ట్రాఫిక్ నిలిచిపోవడంతో వాహనదారులు ఇబ్బందులు పడుతున్నారు. గచ్చిబౌలి, ఖాజాగూడ, నానక్‌రాంగూడ, ముషీరాబాద్, ఆర్టీసీ క్రాస్ రోడ్స్, గాంధీనగర్, కవాడిగూడ, భోలక్‌పూర్, అంబర్‌పేట, కాచిగూడ, నల్లకుంట, బర్కత్‌పురా, బీఎన్‌రెడ్డినగర్, మీర్‌పేట్, బాలాపూర్, బడంగ్‌పేట్, మహేశ్వరం, తుక్కుగూడ, పహాడీషరీఫ్, జవహర్‌నగర్, చిక్కడపల్లి, బాగ్‌లింగంపల్లి, దోమలగూడలో వర్షం కురుస్తోంది. నగర వ్యాప్తంగా భారీ వర్షం కురుస్తుండటంతో లోతట్టు ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అధికారులు సూచిస్తున్నారు.

# రాష్ట్రంలో పేదలందరికీ ఇందిరమ్మ ఇండ్లు

-మొదటిపేజీ తరువాయి: ఈ సందర్భంగా మంత్రి సమక్షంలో దాదాపు 300 మంది బిఆర్ఎస్ నుంచి కాంగ్రెస్ పార్టీలో చేరారు. రెహ్మత్ నగర్ డివిజన్ కు కాంగ్రెస్ ఇన్‌ఛార్జిగా నియమితులైన రెండవ రోజునే మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఓవైపు విస్థారంగా వర్షం పడుతున్నా ముమ్మర ప్రచారాన్ని సాగించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ పట్టణ ప్రాంతాల్లోని పేదలకు ప్రయోజనం కలిగేలా ఇందిరమ్మ ఇండ్ల నిబంధనలను సడలించామని తెలిపారు. గత పదేళ్లుగా పేదల కోసం ఒక్క చిన్న ఇల్లు కూడా కట్టని కేసీఆర్ కమీషన్లపై ఆశతో కాళేశ్వరం ప్రాజెక్ట్‌ను కట్టారని ఆరోపించారు. తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాష్ట్రాభివృద్ధికోసం అహర్నిశలూ కష్టపడుతున్నారని పేర్కొన్నారు. గతంలో ఈ ప్రాంతంలో కాంగ్రెస్ నేత జనార్ధన్ రెడ్డి పేదల కోసం కృషి చేశారని గుర్తుచేశారు. జిహెచ్ఎంసీ, హెచ్ఎండిఎ పరిధిలోని అర్హులైన పేదలందరికీ పట్టాలిచ్చి ఇండ్లు కట్టిస్తామని ప్రకటించారు. అంతేగాక గత ప్రభుత్వ హయాం నుంచి అసంపూర్తిగా ఉండిపోయిన రెండు పడక గదుల ఇండ్లను పూర్తి చేసి పేదలకు ఇస్తామని మంత్రి పొంగులేటి హామీ ఇచ్చారు. రాష్ట్రంలోనూ, జూబ్లీహిల్స్ నియోజకవర్గంలోనూ కాంగ్రెస్ ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి పనులు చూసి బిఆర్ఎస్ నుంచి కాంగ్రెస్‌లో చేరిన 300 మందికి ప్రాతినిధ్యం వహిస్తున్న చేపల కృష్ణ, ఆనందరావు, ఫిలిం ఫెడరేషన్ నాయకుడు బసాడ కృష్ణ, లక్ష్మి తదితరులకు కాంగ్రెస్ కండువాలు కప్పి మంత్రి స్వాగతించారు. వర్షాన్ని సైతం లెక్కచేయకుండా పెద్ద ఎత్తున ప్రజలు తరలివచ్చి నృత్యాలు, బాణాసంచాతో మంత్రి పొంగులేటికి స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో పలువురు ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, స్థానిక కౌన్సిలర్ సిఎన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## జూబ్లీహిల్స్ ఎన్నికల్లో ములుగు జిల్లా కాంగ్రెస్ నాయకుల ప్రచారం

-ప్రజా ప్రభుత్వం పథకాలను ప్రజలకు వివరించాలి

-నాయకులకు మంత్రి సీతక్క దిశానిర్దేశం..

హైదరాబాద్, అక్టోబర్ 29, తెలంగాణ పత్రిక: జూబ్లీహిల్స్ ఉపఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థి నవీన్ యాదవ్ విజయం కోసం ములుగు జిల్లా కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు ఉత్సాహంగా ప్రచారం నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు పైడాకుల అశోక్ నేతృత్వంలో వారు మంత్రి సీతక్కను ప్రజా భవన్‌లో కలిసి సమావేశమయ్యారు. ఈ సమావేశంలో పార్టీ విజయం కోసం చేపట్టాల్సిన వ్యూహాలపై మంత్రి సీతక్క పలు కీలక సూచనలు చేశారు. ప్రజా ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ఇంటింటికీ చేర్చాలని, అదే సమయంలో బీఆర్ఎస్ తప్పుడు ప్రచారాన్ని ఖండిస్తూ, బీజేపీ, బీఆర్ఎస్ మధ్య ఉన్న రహస్య పొత్తును ప్రజలకు బహిర్గతం చేయాలని సూచించారు. నవీన్ యాదవ్ విజయం ఖాయమే అయినప్పటికీ, అతి విశ్వాసం వద్దని, ప్రతి ఓటరును వ్యక్తిగతంగా కలిసి, కాంగ్రెస్ ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లేలా సమగ్రంగా ప్రచారం కొనసాగించాలని మంత్రి సీతక్క సూచించారు.



## మాకు వర్షం అడ్డంకి కాదు... ప్రజల ఆశీర్వాదమే మా బలం..

-ఎడతెరిపిలేని వర్షం కూడా అడ్డు కాలేదు..

-ప్రజల మనసు గెలుచుకున్న నవీన్ యాదవ్..

హైదరాబాద్, అక్టోబర్ 29, తెలంగాణ పత్రిక: జూబ్లీహిల్స్ నియోజకవర్గం సోమాజిగూడ డివిజన్‌లోని ఎల్లారెడ్డిగూడ, ఇమామ్‌గూడ, అంబేద్కర్ నగర్ ప్రాంతాల్లో బుధవారం కుండపోత వర్షం కురుస్తున్నా, కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి నవీన్ యాదవ్ ఇంటింటి ప్రచారంలో భాగంగా ప్రజల మధ్యకు వెళ్లారు. గొడుగు లేకుండా వర్షంలో తడుస్తూ ప్రతి ఇంటి వద్దకు చేరి ప్రజలతో ఆత్మీయంగా మాట్లాడి, వర్షాకాలంలో ఇబ్బందులు పడుతున్న వారి సమస్యలు తెలుసుకున్నారు. నవంబర్ 11న జరిగే ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ చేతి గుర్తుపైన ఓటు వేసి వేయించి భారీ మెజార్టీతో గెలిపించి, జూబ్లీహిల్స్ నియోజకవర్గం అభివృద్ధికి ప్రజలందరూ తోడ్పడాలని ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో సోమాజిగూడ డివిజన్ ఇన్చార్జ్, భువనగిరి ఎంపీ చామాల కిరణ్ కుమార్ రెడ్డి, కార్పొరేటర్ సంగీత శ్రీనివాస్ యాదవ్, రియాజ్ గారు, జయరాం, గౌంటి సాయి యాదవ్, స్థానిక నాయకులు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, మహిళలు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# తానెక్కడున్న ధ్యాసంతా పశ్చిమ ప్రజల వైపే

తెలంగాణ పత్రిక హనుమకొండ జిల్లా స్టాఫ్ రిపోర్టర్ అక్టోబర్ 29

మొంథా తుఫాన్ ప్రభావం నేపథ్యంలో వరంగల్ పశ్చిమ నియోజకవర్గ ప్రజలకు ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి అప్రమత్తంగా ఉండాలని పిలుపు. ఫోన్ ద్వారా అధికారులకు పలు సూచనలు చేసిన ఎమ్మెల్యేలు. కాంగ్రెస్ పార్టీ శ్రేణులను అధికారులకు, ప్రజలకు సహాయక చర్యలు అందేలా చూడాలని ఆదేశించారు. మొంథా తుఫాన్ ప్రభావం తెలంగాణ పలు జిల్లాలను ప్రభావితం చేస్తున్న క్రమంలో, వరంగల్ పశ్చిమ నియోజకవర్గ ప్రజలు పూర్తి స్థాయిలో అప్రమత్తంగా ఉండాలని స్థానిక ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఎమ్మెల్యే ప్రజలను ఉద్దేశించి మాట్లాడుతూ, ప్రస్తుతం



రాష్ట్రంలోని పలు ప్రాంతాల్లో భారీ వర్షాలు, గాలులు మరియు వాతావరణ మార్పులు నమోదవుతున్నాయి. ఈ పరిస్థితుల్లో ప్రజలు జాగ్రత్తగా ఉండటం అత్యంత అవసరం. అత్యవసరమైన పనులు తప్ప బయటకు వెళ్లకుండా ఇంట్లోనే సురక్షితంగా ఉండాలని అందరికీ విజ్ఞప్తి చేస్తున్నట్లు తెలిపారు. వరంగల్ పశ్చిమ నియోజకవర్గంలోని అధికారులు, ప్రజాప్రతినిధులు మరియు సిబ్బంది అందరూ ఎప్పటికప్పుడు పరిస్థితులను గమనించి, అవసరమైన చోట సహాయక చర్యలు తీసుకునేలా తగు ఏర్పాట్లు చేయాలని ఎమ్మెల్యే నాయిని సూచించారు. చలికాలం ప్రారంభమవుతున్న ఈ సమయంలో వాతావరణంలో మార్పులు ఎక్కువగా ఉండే అవకాశం ఉంది. ఈ నేపథ్యంలో పిల్లలు, వృద్ధులు ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలి. నీటి నిల్వల దగ్గర, విద్యుత్ తీగల దగ్గర, పాత చెట్ల సమీపంలో వెళ్లకూడదు. అవసరమైతే స్థానిక అధికారులను సంప్రదించాలి అని ఎమ్మెల్యే రాజేందర్ రెడ్డి తెలిపారు. అత్యవసర ప్రాంతాలలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు కూడా సహాయం చేయాలని పిలుపునిచ్చారు.

# ముఖ్యమంత్రి రేవంత్‌కు మంత్రి ఉత్తమ్ కి సవాల్

-విసిరిన సేవాలాల్ సేన రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, భూపరీక్షణ సమితి అధ్యక్షుడు సపవట్ సుమన్ నాయక్

మఠంపల్లి, అక్టోబర్29(తెలంగాణ పత్రిక)

తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి రెండున్నర సంవత్సరాలు కాగా ఇప్పటివరకు లంబాడిల కు మంత్రి పదవి ఇవ్వకుండా డ్రామాలాడుతున్నరు లంబాడా ప్రజలు దాదాపు 40 లక్షల మంది ఉన్న ఈ వర్గానికి మంత్రి పదవి ఎందుకు ఇవ్వలేదో దీనికి ఈ రాష్ట్ర ముఖ్యమంత్రి సమాధానం చెప్పాలని జూబ్లీ హిల్స్ స్వతంత్ర అభ్యర్థి, సేవాలాల్ సేన రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సపవట్ సుమన్ నాయక్ తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ని,నీటి పారుదల శాఖ మంత్రి ఎన్. ఉత్తమ్ కుమార్ రెడ్డి డిమాండ్ చేశారు. ఈ లంబాడా జాతి మరి ఈ ముఖ్యమంత్రి కి పడదా లేదా ఇంకా అంటరాని వర్గంగా మాత్రమే



చూస్తున్నారా! దీనికి సమాధానం చెప్పాలి.. వారి ఏ వర్గానికి సపోర్ట్ చేస్తున్నారో తన కోణం చెప్పాలని సుమన్ నాయక్ డిమాండ్ చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ప్రధానంగా లంబాడ ప్రజలకు ఏ ఒక్క స్కీములు లేకుండా కేవలం ఓటు బ్యాంకులు గా వాడుకుంటున్న రేవంత్ ప్రభుత్వానికి రానున్న స్థానిక ఎన్నికలలో కారు కాల్చి వాత పెట్టడానికి ఈ రాష్ట్ర ప్రజలు లంబడ జాతి సిద్ధంగా ఉన్నారని వారు తెలిపారు.అదేవిధంగా ఏం వెలగబెట్టారని జూబ్లీహిల్స్ ఎన్నికల్లో కాంగ్రెస్ ముఖ్యమంత్రి, మంత్రులు ఓట్లు అడుగుతున్నారని ఆయన ఏద్దేవా చేశారు, కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యేలు ఏ ముఖం పెట్టుకొని వాడల్లో పోవాలి అర్థం కావడం లేదాఅని స్వతహాగా ఎమ్మెల్యేలు అంటున్న సంగతి రేవంత్ రెడ్డికి వినపడటం లేదా కనపడటం లేదా లంబాడా జాతికి మంత్రి పదవి ఇవ్వకపోతే జూబ్లీహిల్స్ లో కాంగ్రెస్ పార్టీని చిత్తుగా ఓడిస్తామ ని హెచ్చరించారు.అదేవిధంగా సీఎం తర్వాత నేనే సీఎం అంటున్న ఉత్తంకుమార్ రెడ్డి జాబ్ మేళలో ఎంతమందికి ఉద్యోగ అపాయింట్మెంట్ ఇచ్చారో బహిర్గతం చేయాలని డిమాండ్ చేశారు.

# ఇరుముడి అంటే ఏమిటి ? దాని అంతరార్థము ఏమిటి?

-కవి,లెక్చరర్ వైద్య.శేషారావు

కామారెడ్డి,అక్టోబర్29,(తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)

ఇరుముడి అంటే రెండుముడు లనియు, ముడుపులని అర్థం. ఇరుముడిలోని మొదటి భాగ ములో నేతితో నింపిన కొబ్బరి కాయ,పసుపు,అగరువత్తులు, సాంబ్రాణి, వత్తులు, తమల పాకులు,పోకవక్కలు,నిమ్మపం డు,బియ్యం,పెసరపప్పు,అటు కులు, మరమరాలు, పై పెంకు నూరిన కొబ్బరికాయలు మూ డు పెడతారు.రెండవ భాగము లో ప్రయాణానికి కావలసిన బియ్యం, ఉప్పు, మిరపకాయ లు, పప్పు, నూనె వగైరాలు జాకెట్ ముక్కలు పెడతారు. భక్తి,శ్రద్ధ” అనే రెండు భాగము లు కలిగిన ఇరుముడిలో భక్తి అనే భాగమునందు ముద్ర కొబ్బరికాయ కలిగిన ముద్ర సంచిని ఉంచి, శ్రద్ధ అనే రెం డవ భాగంలో తాత్కాలికంగా ఉపయోగించే ద్రవములను పెడతారు.భక్తి, శ్రద్ధలు ఎక్క డైతే ఉంటాయో అక్కడే ఓం కారం ఉంటుందన్న నిజానికి నిదర్శనంగా ఇరుముడిని ఓం కారమనే త్రాటితో బిగించి కడ తారు.ముద్ర సంచిలోగురుస్వా మి %ఎ%మూడుసార్లు బియ్య ము వేయటంవలన యాత్రా సమయములో మూడు విధ ములైన విఘ్నములు అనగా, మెరుపులు, వర్షము, వడగం డ్లు వంటివి ఆధిభౌతిక విఘ్న ము భూకంపములు, అగ్నిప్ర మాదములు, వరదలు వంటి వి ఆధ్యాత్మిక విఘ్నము జడ త్వము, భక్తిశ్రద్ధలు సన్నగిల్లు ట, కామక్రోధాది అరిషడ్వర్గ ములు చుట్టుముట్టుటలను అతిక్రమించవచ్చునని భక్తుల నమ్మకము.ఇంటి ముందు కొబ్బరికాయ కొట్టి, ఇరుముడి కట్టించుకున్న తరువాత మళ్ళీ ఇంటికి వెళ్ళకూడదని అంటా రు. ఎందుకు ?పరదేశ యాత్ర వెళ్తున్న తన ఇంటిని, ఇంటి లోని వారిని సురక్షితముగ తాను తిరిగి వచ్చేంతవరకు కాపాడమని గ్రామ పొలిమేర దేవతకు ప్రార్థించుకునే చర్య యే ఇది.యాత్రకు బయలు దేరేవారు గుమ్మం వద్ద కొబ్బ రికాయ కొట్టి ప్రార్థించుకోగానే తన పరివార గణములో ఒక గణమును మన ఇంటి ముం గిట మనము తిరిగి వచ్చు వర కు కాపలకాయుటకుకేటాయిం చును.మనము శబరియాత్ర నుండి తిరిగి వచ్చినతరువా త గుమ్మముయందు ఉన్నదేవ తకు తిరిగి నమస్కరించి కొబ్బ రికాయ కొట్టి





ఇంటిలోపలికి వెళ్ళవలెను.కొబ్బరికాయలోనే నెయ్యి ఎందుకుపోయాలి? కొబ్బరికాయ పైన ఉండే మూ డు కన్నులు శివుని నేత్రాలుగా, కొబ్బరికాయ చుట్టూ ఉండే నిలువు చారలు విష్ణు నామా లుగా కలిగి ఉండి, శివకేశవుల అంశతో పుట్టిన అయ్యప్పను కొబ్బరికాయలోని కొబ్బరిగా భావిస్తారు. కొబ్బరికాయలో నెయ్యి పోయడమంటే సాక్షాత్ అయ్యప్పను అభిషేకించటం అనిభక్తులువిశ్వసిస్తారుఎరుమేలి అనగా అర్థమేమిటి ? ఎరుమేలిలో పేటతుళ్ళి ఎందు కు ఆడతారు?ఎరుమా అనగా పశువు, కొల్లి అనగా చంపటం. ఎరుమేలి వచ్చిన ప్రతి అయ్య ప్పభక్తుడుతనలోనిపశురూపం లో ఉన్న అజ్ఞానం, అహంకార మును వదిలి పెట్టాలనిఅర్థము మనిషిలోని యవ్వనం, భోగం, భాగ్యం, అందం, ఇవేవి శాశ్వ తం కావని, అయ్యప్ప శరణ మే ముక్తికి మార్గమని, నాకు భవబంధాలు, భోగభాగ్యాల కన్నా నీ నామమే గొప్పదని భగవంతునిలో ఐక్యం కావా లని తనను తాను మరచి పో యి “స్వామి దింతక తోంతోం, అయ్యప్ప దింతక తోంతోం” అంటూ భక్తితో పరవశిం చిపో యి చేసే నృత్యమే ఈ పేటతు ల్లి.అభిషేకం చేసిన తరువాత నేతికొబ్బరికాయనుహోమగుం డంలో ఎందుకు వేస్తారు?శరీర మనే కొబ్బరికాయలో తన ప్రా ణాన్ని నెయ్యిగా పోసి స్వామి వారికి అర్పణ చేయడమే అభి షేకం యొక్క అంతరార్థం. అభి షే కించిన తరువాత శరీ రాన్ని అగ్నికి ఆహుతిచేయడం అన్న మాట.భగవదనుగ్రహం కలిగిం చే మూడు నియమములు ఏ మిటి ? ఆహార నియ మము, దీక్ష సమయంలో తిన వలసి న, తినకూడని ఆహార ముల గూర్చితెలుపును.ఆచార ని యమము,దీక్ష సమయం లో చేయవలసిన,చేయకూడని పనులగూరిచితెలుపును.విహార నియమము దీక్ష సమయంలో చేసేనదీస్నానములు, దేవాలయ ముల సందర్శన, సత్పురు షులబోధనలను వినడం, సజ్జ న సాంగత్యం మొదలగు వా టినిగూరిచితెలుపును. ఈమూ డునియమములను పాటించి నవారికి దైవానుగ్రహం కలుగు ననిభక్తులనమ్మకం.దీక్షలో ఒక్కో సంవత్సరమునస్వాము లనుఒక్కోపేరుతోపిలుస్తారు,అవి ఏమిటి?శరం కన్నెస్వా మి ,కత్తిస్వామి, గంటస్వామి, గదస్వామి, పెరుస్వామి జ్యోతి స్వామిరవిస్వామి, చంద్రస్వామి, వేలాయుధంస్వామి, విష్ణుస్వామి, శంఖస్వామి, నాగస్వామి, మురళిస్వామి పద్మస్వామిత్రిశూలం స్వామి, కొండస్వామి, ఓంస్వామి, గురుస్వామి-శబరిమల ధ్వజస్తంభము యొక్క విశిష్టతఏమిటిఆధ్వజస్తంభముపై గుర్రపు బొమ్మ యుండు టకు కారణమేమిటి ? శబరిమ ల ధ్వజస్తంభముపై గుర్రపు బొ మ్మ కు ఒక పరమార్ధ తత్వము గలదు. స్వామివారు తురగ వాహన ప్రియుడు. దీనిని వాజి వా హనము అని కూడ అంటా రు. శ్రీ అయ్యప్పస్వామి వారు రా త్రి పూటల ఈ హయము నెక్కి పరిసర ప్రాంతమంతయు తిరిగిదుష్టగ్రహములుఆయాగ్రామ మునందు ప్రవేశించకుండా కాపలా కాస్తారట. అయ్యప్ప స్వామి వారు తెల్లని అశ్వమె క్కి వనప్రాంతమంతా తిరుగు తూ నడిచి వచ్చే తన భక్తుల కు వన్యమృగములచే, దుష్ట గ్రహములచే ఎట్టి ఆపదలు కలగనీయక అదృశ్యరూపుడై వారిని శబరిగిరి చేరుస్తారట. దీనిని హరివరాసనం పాటలో తురగ వాసనం స్వామి సుంద రాసనం అని వర్ణించారు.

## ధాన్యం కొనుగోళ్లలో సమస్యల పరిష్కారానికి కంట్రోల్ రూమ్



తెలంగాణ పత్రిక హనుమకొండ జిల్లా స్టాఫ్ రిపోర్టర్ అక్టోబర్ 29

వరి ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో రైతులకు ఎదురయ్యే సమస్యల పరిష్కారానికి కలెక్టరేట్లో కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేసినట్లు హనుమకొండ కలెక్టర్ స్నేహ శబరీష్ తెలిపారు. ధాన్యం కొనుగోలులో ఎదురయ్యే సమస్యల పై ఫిర్యాదుల స్వీకరణకు కలెక్టరేట్లో ఏర్పాటు చేసిన కంట్రోల్ రూమ్ను కలెక్టర్ మంగళవారం ప్రారంభించారు.

## అమరవీరుల స్మరణార్థం.. వరంగల్లో సైకిల్ ర్యాలీ



తెలంగాణ పత్రిక హనుమకొండ జిల్లా స్టాఫ్ రిపోర్టర్ అక్టోబర్ 29

పోలీస్ అమరవీరుల సంస్మరణ దినోత్సవాన్ని పురస్కరించుకుని వరంగల్ పోలీస్ కమిషనరేట్ ఆధ్వర్యంలో నేడు సైకిల్ ర్యాలీని నిర్వహించారు. కమిషనర్ సన్ ప్రీత్ సింగ్ ర్యాలీని ప్రారంభించారు. పోలీస్ కమిషనరేట్ నుంచి హనుమకొండ కలెక్టర్ కార్యాలయం వరకు కొనసాగిన ఈ ర్యాలీలో పోలీస్ అధికారులు, స్థానిక యువత ఉత్సాహంగా పాల్గొన్నారు. జిల్లా ఉన్నతాధికారులు కూడా ఇందులో పాల్గొని అమరవీరులకు నివాళు లర్పించారు.

## పట్టాలపై వరద.. డోర్నకల్లో నిలిచిన గోల్కొండ ఎక్స్ప్రెస్

తెలంగాణ పత్రిక హనుమకొండ జిల్లా స్టాఫ్ రిపోర్టర్ అక్టోబర్ 29



మహబూబాబాద్ జిల్లా వ్యాప్తంగా ఉదయం నుంచి ఎడతెరిపి లేకుండా కురుస్తున్న భారీ వర్షం కారణంగా డోర్నకల్ రైల్వే స్టేషన్లో రైల్వే పట్టాలపైకి వరద నీరు భారీగా చేరింది. దీంతో రైళ్ల రాకపోకలకు తీవ్ర అంతరాయం ఏర్పడింది. గోల్కొండ ఎక్స్ప్రెస్ రైలు స్టేషన్లోనే నిలిచిపోవడంతో ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.

## రాష్ట్ర మంత్రి పొంగులేటికి శుభాకాంక్షలు తెలిపిన కాంగ్రెస్ నేత ‘కేకేడి’

కూకట్‌పల్లి అక్టోబర్ 29 (తెలంగాణ పత్రిక)



రాష్ట్రమంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డిని కాంగ్రెస్ పార్టీ నాయకులు దొంతమాల కిషోర్ కుమార్ రెడ్డి (కేకేడీ) నగరంలో మర్యాదపూర్వకంగా కలిసి ఆయనకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం కేకేడి మాట్లాడుతూ, ప్రజా నాయకులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి రాష్ట్ర మంత్రిగా తెలంగాణ అభివృద్ధికి విశేషంగా కృషి చేస్తున్నారన్నారు. ప్రజలకు అభివృద్ధి, సంక్షేమ పథకాల ఫలాలు అందించడంలో పొంగులేటి నిరంతరం పాటుపడుతున్నారని కితాబిచ్చారు. ఈ కార్యక్రమంలో పలువురు కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## పేదింటి ఆడబిడ్డ వివాహానికి 20 వేల రూపాయల ఆర్థిక సహాయం

-అందజేసిన గొప్ప మనసు చాటుకున్న మాజీ సర్పంచ్,డా.రాజునాయక్

యాచారం అక్టోబర్ 29 (తెలంగాణ పత్రిక):-



పేదింటి ఆడబిడ్డ వివాహానికి ఆర్థిక సహాయం అందజేసి నందివనపర్తి మాజీ సర్పంచ్,డా.రాజునాయక్ తన గొప్ప మనసును చాటుకున్నారు.యాచారం మండలం నందివనపర్తి గ్రామానికి చెందిన అవనీల ధనమ్మ,ముత్యాలు దంపతుల రెండవ కుమార్తె వివాహానికి గ్రామ మాజీ సర్పంచ్ డా.రాజునాయక్ 20 వేల రూపాయల ఆర్థిక సహాయం అందజేశారు.అనంతరం మాట్లాడుతూ నిరుపేద ఆడబిడ్డలకు వి ఆర్ ఫౌండేషన్ ఎల్లప్పుడు అండగా ఉంటుందని తెలిపారు.గ్రామంలోని నిరుపేదలకు ఏ ఆపద వచ్చిన సహాయం చేయడంలో ముందుంటానని హామీ ఇచ్చారు.ఈ యొక్క కార్యక్రమంలో పగిల్ల శ్రీనివాస్,కొండాపురం జంగయ్య తదితరులు పాల్గొన్నారు.

## ప్రజలు అప్రమత్తంగా ఉండాలి...



మఠంపల్లి, అక్టోబర్ 29(తెలంగాణ పత్రిక)

సూర్యాపేట జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ ఆదేశాల మేరకు మఠంపల్లి మండలం మంచ్యతండా గ్రామ పంచాయతీ కార్యదర్శి మాలోతు కిషన్ నాయక్ భారీ వర్షాన్ని సైతం లెక్కచేయకుండా కలక్టర్ ఆదేశాల మేరకు విధినిర్వహణలో భాగంగా తన సిబ్బందితో కలసి మట్టితో నిర్మించిన పూరి గుడిసెలలో నివసిస్తున్న గిరిజనుల యోగ క్షేమాలను తెలుసుకుంటూ ఎలాంటి ఇబ్బంది ఉన్న నేను మీకు అందుబాటులో ఉన్నానంటూ వారికి భరోసా కల్పిస్తున్న గ్రామ పంచాయతీ కార్యదర్శి పట్టుదల పట్ల గ్రామస్థులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

## నారా రోహిత్ దంపతులను ఆశీర్వదించిన కంటెస్టెడ్ కార్పొరేటర్ డాక్టర్ కొడాలి రవికుమార్

కూకట్‌పల్లి అక్టోబర్ 29 (తెలంగాణ పత్రిక)



తెలుగు సినీ యువ కథానాయకులు నారా రోహిత్ వివాహం సందర్భంగా నగర శివారులోని మోకిల జన్వాడ జెన్ కన్వెన్షన్ లో అట్టహాసంగా ఏర్పాటు చేసిన సంగీత్ వేడుకలకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు కుటుంబానికి అత్యంత సన్నిహితులైన హైదర్ నగర్ 123 డివిజన్ కంటెస్టెడ్ కార్పొరేటర్ డాక్టర్ కొడాలి రవికుమార్ హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. అనంతరం డాక్టర్ కొడాలి రవికుమార్ మాట్లాడుతూ, అద్భుతమైన నటనతో తెలుగు అభిమానుల మనసు గెలుచుకున్న నారా రోహిత్ వైవాహిక జీవితంలోకి అడుగుపెడుతుండడం శుభ పరిణామమన్నారు. నూతన దంపతులు ఆయురారోగ్యాలు అష్టైశ్వర్యాలతో నిండు నూరేళ్ల సంసార జీవితాన్ని కొనసాగించాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నట్లు తెలిపారు. సంగీత్ వేడుకలకు హాజరైన సినీ నటులు మంచు మనోజ్ కుమార్, అల్లరి నరేష్, అజయ్ ప్రభృతులను డాక్టర్ కొడాలి రవికుమార్ మర్యాదపూర్వకంగా కలిశారు.

## జిన్నారం సీఐ రమణారెడ్డి ఎమ్మెల్యే జిఎంఆర్‌ను మర్యాదపూర్వకంగా కలిసారు



పటాన్చెరు నియోజకవర్గం అక్టోబర్ 29 తెలంగాణ పత్రిక

జిన్నారం సీఐగా ఇటీవల బదిలీపై వచ్చిన రమణారెడ్డి బుధవారం ఉదయం పటాన్చెరు శాసనసభ్యుడు గూడెం మహిపాల్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు. జిన్నారం సర్కిల్ పరిధిలో ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా శాంతిభద్రతలను కట్టుదిట్టంగా పర్యవేక్షించాలని ఎమ్మెల్యే సూచించారు. ఈ సందర్భంగా ప్రాంతంలోని నేర పరిస్థితులు, ట్రాఫిక్ సమస్యలు, పోలీసు సిబ్బంది సమన్వయంపై చర్చించారు. ఎమ్మెల్యే స్థానిక ప్రజలతో సమన్వయం కాపాడుతూ ప్రజాభద్రతకు ప్రాధాన్యం ఇవ్వాలని సీఐకి సూచించారు.

## సీఎం రేవంత్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరిన మందలపు సాయిబాబు చౌదరి

కూకట్‌పల్లి అక్టోబర్ 29 (తెలంగాణ పత్రిక)



కూకట్‌పల్లి నియోజకవర్గం కేపీహెచ్‌బీ కాలనీకి చెందిన 114 డివిజన్ బీఆర్ఎస్ పార్టీ మాజీ అధ్యక్షులు, సీనియర్ నాయకులు మందలపు సాయిబాబు చౌదరి తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఏ.రేవంత్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. రాష్ట్ర మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, కూకట్‌పల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బండి రమేష్, శేరిలింగంపల్లి శాసనసభ్యులు అరెకపూడి గాంధీ సమక్షంలో సీఎం రేవంత్ రెడ్డి సాయిబాబు చౌదరికి కాంగ్రెస్ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా మందలపు సాయిబాబు చౌదరి మాట్లాడుతూ, తెలంగాణ రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి అండగా ఉంటూ పార్టీ ఇంచార్జ్ బండి రమేష్ నాయకత్వంలో కూకట్ పల్లి నియోజకవర్గంతోపాటు కేపీహెచ్‌బీ కాలనీ డివిజన్ ను అభివృద్ధి పథంలో ముందుకు తీసుకుపోవాలనే ఆలోచనతో కాంగ్రెస్ పార్టీలో చేరినట్లు తెలిపారు. తనకు మద్దతుగా నిలిచిన ప్రతి ఒక్కరికి ఆయన పేరుపేరునా ధన్యవాదాలు తెలిపారు. సాయిబాబు చౌదరితోపాటు గాదెల అనిల్ కుమార్, వాసురెడ్డి సుధీర్, దొప్పలపూడి రత్నాకర్, చిలుకూరి గోవిందరాజు, వాసిరెడ్డి ప్రదీప్, మన్నే సుబ్రహ్మణ్యం, కాజా నవీన్ తదితరులు సీఎం రేవంత్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు.

# తుపాను ప్రభావంతో రైతులు నష్టపోకుండా చూడాలి

**-వర్షాల దృష్ట్యా ప్రజలు, రైతులు అధికారులు అప్రమత్తంగా ఉండాలి.**

**-జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్.**

ఏటూరునాగారం(ములుగు) అక్టోబర్29 తెలంగాణ పత్రిక ములుగు జిల్లా స్టాపర్:



తుపాను ప్రభావం వల్ల రానున్న రెండు రోజులు భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ హెచ్చరికలు చేసిన నేపథ్యంలో అధికారులు అప్రమత్తం గా ఉంటూ రైతులకు, ప్రజలకు ఇబ్బందులు కలగకుండా చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. ఆదేశించారు.బుధవారం జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. అదనపు కలెక్టర్లు, జిల్లా, మండల స్థాయి అధికారులు, తహసిల్దార్లతో టెలి కాన్ఫెరెన్స్ నిర్వహించి పలు సూచనలు చేశారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ తుఫాను ప్రభావంతో కురుస్తున్న వర్షాల వల్ల... రైతులకు నష్టం వాటిల్లకుండా వ్యవసాయ, మార్కెటింగ్, రెవిన్యూ, డి ఆర్డీ ఓ సంబందిత శాఖల అధికారులు సమన్వయంతో ముందు జాగ్రత్త చర్యలు తీసుకోవాలని అన్నారు. తుపాను ప్రభావం వల్ల రానున్న రెండు రోజులు భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ హెచ్చరికలు చేసిన నేపథ్యంలో రైతులకు నష్టం వాటిల్లకుండా ముందు జాగ్రత్త చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. కొనుగోలు కేంద్రాలకు రైతులు తరలించిన వరి ధాన్యం నిల్వలతో పాటు ఆయా ప్రాంతాల్లో ఆరబెట్టిన పంట ధాన్యం వర్షానికి తడిసి నష్టపోకుండా రైతులకు టార్పాలిన్లను అందుబాటులో ఉంచాలని అన్నారు. తుపాను ప్రభావం గురించి రైతులకు తెలియజేస్తూ, అప్రమత్తం చేయాలని కలెక్టర్ సూచించారు. రానున్న రెండు రోజుల పాటు వరి కోతలు జరపకుండా రైతులకు క్షేత్రస్థాయిలో అవగాహన కల్పించాలని అన్నారు. కొనుగోలు కేంద్రాల నుండి మిల్లులకు ధాన్యం పంపిన వెంటనే దిగుమతి చేసుకునేలా పర్యవేక్షణ జరపాలని, వెంటవెంటనే ట్రక్ షీట్లు తెప్పించుకుని ట్యాబ్ ఎంట్రీలు చేయించాలని ఆదేశించారు. నీటిపారుదల శాఖ అధికారులు వారి వారి పరిధిలోని చెరువులను నిత్యం పర్యవేక్షిస్తూ ఏదైనా అత్యవసర మరమ్మతులు ఉన్నచో యుద్ధ ప్రాతిపదికన చేపట్టి పూర్తి చేయాలన్నారు. భారీ వర్షాలు కురుస్తున్న దృష్ట్యా అధికారులు కార్యస్థానంలో ఉంటూ 24 గంటలు ప్రజలకు అందుబాటులో ఉండాలని అన్నారు. వర్షాల దృష్ట్యా తక్షణ సహాయం కొరకు కలెక్టరేట్ టోల్ ఫ్రీ నెంబర్ 18004257109 కు కంట్రోల్ రూమ్‌లో 24 గంటలు అధికారులు, సిబ్బంది షిఫ్టుల వారిగా అందుబాటులో ఉంటూ, వర్షానికి, జలమాయమైయ్యే ప్రాంతాల సమస్య కు సంబంధించిన ఫిర్యాదులు అందిన వెంటనే సంబంధిత శాఖల అధికారులను తక్షణ పరిష్కార నిమిత్తం పంపడం జరుగుతుందని కలెక్టర్ తెలిపారు. ప్రజలు కూడా ఎవరికి వారు అప్రమత్తంగా ఉంటూ, తగు జాగ్రత్తలు పాటించాలని అన్నారు. లోతట్టు ప్రాంతాలు, నదీ పరీవాహక ప్రాంతాల ప్రజలను ముందుగానే అప్రమత్తం చేయాలని అధికారులకు సూచించారు. ఆయా శాఖల అధికారులు పరస్పర సమన్వయంతో పని చేస్తూ, జిల్లాలో ఎక్కడ కూడా ఎలాంటి అవాంచనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా అప్రమత్తతతో వ్యవహరించాలని అన్నారు. విధుల పట్ల ఎవరైనా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే కఠిన చర్యలు తప్పవని కలెక్టర్ స్పష్టం చేశారు. లో లెవెల్ వంతెనలు, కాజ్ వేల మీదుగా వరద ప్రవాహం ఉన్న సమయాలలో రాకపోకలను నిషేధించాలని, చెరువులు, కాలువలు, నదులలో చేపల వేట, ఈత కోసం ఎవరూ వెళ్ళకుండా కట్టడి చేయాలన్నారు. వర్షాల వల్ల చెరువులు, కాలువ కట్టలు తెగి పోకుండా ముందు జాగ్రత్తలు తీసుకోవాలని, నిరంతర పర్యవేక్షణ కొనసాగించాలని అన్నారు. పురాతన, శిథిలావస్థకు చేరిన భవనాలలో ఉంటున్న వారిని వెంటనే ఖాళీ చేయించాలని, లోతట్టు ప్రాంతాల ప్రజలను సురక్షిత ప్రదేశాలకు తరలించాలన్నారు. పునరావాస కేంద్రాలను ముందుగానే గుర్తిస్తూ, అవసరమైన సమయంలో వరద ప్రభావిత ప్రాంతాల ప్రజలను అక్కడికి తరలించి ఆహారం, ఇతర సదుపాయాలు సమకూర్చేలా ఏర్పాట్లు చేసుకోవాలని కలెక్టర్ తెలిపారు. వర్షాలతో వరద జలాలు ఏర్పడి సీజనల్ వ్యాధులు ప్రబలే అవకాశాలు ఉన్నందున ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు. ఏమైనా అత్యవసర పరిస్థితులు ఉంటే తక్షణమే తన దృష్టికి తీసుకురావాలని కలెక్టర్ సూచించారు.

# గ్రామాలను పరిశుభ్రంగా తయారు చేయాలి

**-అనుమతి లేకుండా ఇంటి నిర్మాణాలు చేపట్టిన వారి పై కఠిన చర్యలు**

**-నవంబర్ 1 నుంచి నవంబర్ 7 వరకు ప్రత్యేక పారిశుధ్య డ్రైవ్**

**-పంచాయతీ శాఖ పని తీరు పై సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించిన జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష**

పెద్దపల్లి,ప్రతినిధి అక్టోబర్ 29 ( తెలంగాణ పత్రిక )



గ్రామాలను పరిశుభ్రంగా తయారు చేయాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు.బుధవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సమీకృత జిల్లా కలెక్టరేట్ లో పంచాయతీ శాఖ పని తీరు పై సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ, గ్రామాల్లో అనుమతి లేకుండా ఎలాంటి నిర్మాణాలు చేయరాదని. అక్రమ నిర్మాణాల చేసిన వారి పై కఠిన చర్యలు తీసుకుంటామని, నవంబర్ 1నుంచి నవంబర్ 7 వరకు పెద్దపల్లి జిల్లాలోని ప్రతి గ్రామంలో ప్రత్యేక పారిశుద్ధ్య డ్రైవ్ చేపట్టాలని , గ్రామాలలో ప్లాస్టిక్ ఎక్కడ ఉండడానికి వీలు లేదని, చిన్న కవర్ కూడా ఉండవద్దని, ఆ రీతీలో పారిశుధ్య పనులు చేయాలని కలెక్టర్ సూచించారు.గ్రామీణ ప్రాంతాలలో ఖాళీ స్థలాలు ఎక్కడ చెత్త ఉండకుండా చూసుకోవాలని, ప్రతి ఇంటి నుంచి చెత్త సేకరణకు నిర్దిష్ట షెడ్యూలు ఫాలో కావాలని, ప్రజలు ఎవరు బయట చెత్త వేయడానికి వీలు లేదని అన్నారు. గ్రామీణ ప్రాంతాలలో నీరు నిల్వ ఉండకుండా చర్యలు తీసుకోవాలన్నారు. గ్రామాలలో ఉన్న పిచ్చి మొక్కలను, పోదలను పూర్తి స్థాయిలో తొలగించాలని , కాల్వల పక్కన ఉన్న చెత్త శుభ్రం చేయాలని, ప్రభుత్వ పాఠశాలలు, ఆసుపత్రులు, పంచాయతీ భవనం, ప్రభుత్వ కార్యాలయాల పరిధిలో పారిశుధ్య నిర్వహణకు అధిక ప్రాధాన్యత కల్పించాలని, గ్రామాలలో అందుబాటులో ఉన్న ట్రాక్టర్లను పూర్తిస్థాయిలో వినియోగించుకోవాలని కలెక్టర్ సూచించారు.గ్రామాలలో స్పష్టమైన మార్పు కనిపించేలాగా పారిశుధ్య నిర్వహించాలని కలెక్టర్ ఆదేశించారు. ప్రస్తుతం గ్రామీణ ప్రాంతాలలో పన్ను వసూలు చాలా తక్కువగా ఉందని , నవంబర్ 7 నాటికి కనీసం నిర్దేశించుకున్న లక్ష్యంలో 60% పన్ను వసూలు పూర్తి చేయాలని కలెక్టర్ ఆదేశించారు. తడి చెత్త పొడి చెత్త వేరువేరుగా సేకరించడం పట్ల ప్రజలకు అవగాహన కల్పించాలని అన్నారు. గ్రామాలలో త్రాగునీటి సరఫరా వ్యవస్థను చెక్ చేసుకోవాలని ఎక్కడైనా చిన్న చిన్న ఇబ్బందులు ఏర్పడితే వెంటనే పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని, ప్రతి ఇంటికి శుద్ధమైన త్రాగునీరు సరఫరా చేయాలని కలెక్టర్ సూచించారు.ఈ సమావేశంలో జిల్లా పంచాయతీ అధికారి వీర బుచ్చయ్య , ఎంపిఓ లు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గోన్నారు.

# అవినీతి నిర్మూలనకు అందరూ కృషి చేయాలి జిల్లా కలెక్టర్

సంగారెడ్డి అక్టోబర్ 28 (తెలంగాణ పత్రిక) న్యూస్ ప్రతినిధి.





ఉద్యోగులు, నిజాయితీ, నిష్పక్ష పాతః ముగా , బాధ్యతాయుత భావనలతో విధులు నిర్వహించాలని జిల్లా కలెక్టర్ పి ప్రావీణ్య అన్నారు. సంగారెడ్డి కలెక్టరేట్ సమావేశ మందిరంలో మంగళవారం కేంద్ర విజిలెన్స్ కమిషన్ ఆధ్వర్యంలో జరుగుతున్న విజిలెన్స్ అవగాహన వారోత్సవాల లో భాగంగా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ పాల్గొని, అధికారులతో కలిసి విజిలెన్స్ ప్రతిజ్ఞ చేయించి, విజిలెన్స్ అవగాహన పోస్టర్‌ను విడుదల చేశారు. ఈ సందర్భముగా కలెక్టర్ మాట్లాడుతూ వృత్తికి విలువతెచ్చేది నైతికత అని , విధినిర్వహణలో పారదర్శకత, నిష్పక్షపాతత, నిజాయితీ విలువలను కాపాడడం ప్రతి ప్రభుత్వ ఉద్యోగి యొక్క బాధ్యత అని అన్నారు. పారదర్శకత తో మంచి పాలన సాధ్యమవుతుందని, సమగ్రతతో సేవలందించడం ద్వారా ప్రజల నమ్మకాన్ని గెలుచుకోవచ్చని ఆమె సూచించారు.ప్రతి శాఖాధికారి తన కార్యాలయంలో అవగాహన కార్యక్రమాలు, ప్రతిజ్ఞా కార్యక్రమాలు నిర్వహించి సిబ్బందిలో బాధ్యత, సమగ్రత విలువలను పెంపొందించాలని ఆమె సూచించారు. ఈ కార్యక్రమంలో సి హెచ్ శ్రుత కీర్తి, ఎస్పి, రీజినల్ విజిలెన్స్ అండ్ ఎన్ఫోర్స్‌మెంట్, ఆర్‌సీపురం యూనిట్, అదనపు కలెక్టర్ (రెవెన్యూ) మాధురి , సతీష్ రెడ్డి, డీఎస్పి, వివిధ శాఖల అధికారులు, ఆర్‌సీపురం యూనిట్‌కు చెందిన విజిలెన్స్ సిబ్బంది పాల్గొన్నారు.

## విద్యార్థి జీవితాలతో చెలగాటమాడుతున్న దేవి నర్సింగ్ స్కూల్ యాజమాన్యంపై కేసులు నమోదు చేయాలి

**– పీడీఎస్యూజిల్లా ఉపాధ్యక్షుడు సందీప్**

పటాన్చెరు నియోజకవర్గం అక్టోబర్ 29 తెలంగాణ పత్రిక




దేవి నర్సింగ్ స్కూల్ ముత్తంగి యాజమాన్యం విద్యార్థుల జీవితాలతో చెలగాటమాడుతున్నదని పీడీఎస్యూజిల్లా ఉపాధ్యక్షుడు సందీప్ ఆరోపించారు. బుధవారం స్థానిక పీడీఎస్యూడివిజన్ కమిటీ సమావేశంలో మాట్లాడిన ఆయన, కాలేజీలో అడ్మిషన్ తీసుకున్న విద్యార్థులను నానా ఇబ్బందులకు గురిచేస్తూ అధిక ఫీజులు వసూలు చేస్తున్నారని, ఎలాంటి బోధన లేకుండా హాస్పిటళ్లకు పంపించి డబ్బులు వసూలు చేస్తున్నారని అన్నారు. ప్రశ్నించిన విద్యార్థులను సస్పెండ్ చేస్తామంటూ బెదిరిస్తున్నారని పేర్కొన్నారు. జిల్లా కలెక్టర్, డీఎంహెచ్ఓలు తక్షణమే స్పందించి కాలేజీ యాజమాన్యంపై చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. విద్యార్థుల భవిష్యత్తు కోసం పీడీఎస్యూతరపున పోరాటం కొనసాగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో పీడీఎస్యూ నాయకులు వాసు, అనిల్, శ్రీకాంత్, పావని, లావణ్య, సురేష్, అశ్విని, సుధా, మహేశ్వరి తదితరులు పాల్గొన్నారు.

# ఏబీవీపీ ఆధ్వర్యంలో రాస్తారోకో

పెద్దపల్లి, జిల్లా ఆర్సి అక్టోబర్ 29 (తెలంగాణ పత్రిక)

పెండింగులో ఉన్న రూ.7వేల 5 వందల కోట్ల ఫీజు రీయింబర్సుమెంటు స్కాలరు షిప్పులు వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ ఆద్వర్యంలో పెద్దపల్లి జిల్లా కేంద్రంలో బుధవారం రాస్తారోకో నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కన్వీనర్ బండి రాజశేఖర్ మాట్లాడుతూ,ఏళ్ళ తరబడిగా ఫీజు రీయింబర్సుమెంట్,స్కాలరు షిప్పులు విడుదల చేయని కారణంగా విద్యార్థులు నరకయాతన అనుభస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి రెండేళ్లు అయినా పెండింగ్ బకాయిలను చెల్లించకుండా నిర్లక్ష్యం చేస్తోందని మండిపడ్డారు. రీయింబర్సుమెంట్, స్కాలరుషిప్పులు విద్యార్థుల హక్కును,వాటిని ఇవ్వకుండా పేద విద్యార్థులను విద్యకు దూరం చేస్తోందని ద్వజమెత్తారు.డిగ్రీ, పీజీ,ఇంజనీరింగ్ పూర్తి అయిన తర్వాత కూడా సర్టిఫికెట్స్ రాక ఒక వైపు, ఉన్నత



విద్యకు మరొక వైపు ఉద్యోగ అవకాశాలు వచ్చినా కూడా సర్టిఫికెట్స్ లేని కారణంగా విద్యార్థుల జీవితాలు అంధకారంలోకి నెట్టబడుతున్నారని ధ్వజమెత్తారు.ప్రభుత్వాలు మారుతున్నా,విద్యావ్యవస్థ తీరు మారడంలేదని నిస్సహాయత వ్యక్త పరిచారు.పేద విద్యార్థులకు విద్యను దూరం చేసే దిశగా ప్రభుత్వం కుట్ర చేస్తుందని ఆరోపించారు.ఒక వేల ప్రభుత్వ, ఉద్దేశ్యం అదే అయితే గనక కాంగ్రెస్ భరతం పడతామని హెచ్చరించారు.డిగ్రీ,పీజీ, ఇంజనీరింగ్ పూర్తిచేసిన వేలాది మంది విద్యార్థులు స్కాలరుషిప్పుల కోసం వేచి చూస్తున్నారని, వారందరి ఉసురు కాంగ్రెస్ నేతలకు తగులుతుందని శాపనార్థాలు పెట్టారు. విద్యా వ్యవస్థను పటిష్ట పర్చాల్సిన ప్రభుత్వమే విద్యను అంధకారంలోకి నెట్టి వేస్తూ, నూతనంగా ఇంటర్నేషనల్ పాఠశాలలంటూ, యూనివర్సిటీలంటూ కొత్త హామీలతో చేతులు దులుపుకుంటోందని ఆక్షేపించారు.ప్రభుత్వం వెంటనే స్కాలరుషిప్పులు,ఫీజు రీయింబర్సుమెంటు విడుదల చేయని పక్షంలో ఆందోళనలు ఉధృతం చేస్తామని వారు స్పష్టం చేశారు.ఈ ఆందోళనలో ఎస్. ఎఫ్.డి.రాష్ట్ర కోకన్వీనర్ మారం సందీప్,ఎస్.ఎఫ్.ఎస్.రాష్ట్ర కోకన్వీనర్ ఓమేష్,విభాగ్ హాస్టల్స్ కన్వీనర్ రాచూరి ప్రవీణ్,రాష్ట్ర కార్యవర్గసభ్యులు అజయ్,నగర కార్యదర్శి జంగపల్లి అరవింద్,నాయకులు అరవింద్ గణేష్,దినేష్, జశ్వంత్ దేవా, విగ్నేష్ విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# విశ్వాసనీయతకు చిరునామా మా ప్యానల్..

**– భారీ మెజార్టీతో గెలిపించండి**

**– కాంగ్రెస్ పార్టీ కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ ఇన్చార్జి వెలిచాల రాజేందర్ రావు**

కరీంనగర్ టౌన్,అక్టోబర్29(తెలంగాణ పత్రిక)

విశ్వాసంగా సేవలందించడమే ధ్యేయంగా మీ ముందుకు వచ్చిన మా పానల్ అభ్యర్థులను అర్బన్ బ్యాంక్ ఎన్నికల్లో అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కాంగ్రెస్ పార్టీ కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ ఇన్చార్జి వెలిచాల రాజేందర్ రావు పేర్కొన్నారు .విశ్వాసనీయతకు చిరునామా మా ప్యానల్ అభ్యర్థులు అనీ ఏలాంటి లాభాపేక్ష లేకుండా సేవలు అందించేందుకు సిద్ధంగా ఉన్నారని, వారిని ఎన్నికల్లో ఆదరించాలని విజ్ఞప్తి చేశారు. బుధవారం కరీంనగర్ లోని లేక్ పోలీస్ స్టేషన్, మానేరు డ్యాం కట్టపై అర్బన్ బ్యాంకు అభ్యర్థుల గెలుపు కోసం వెలిచాల రాజేందర్ రావు ప్రచారం చేశారు. ఈ సందర్భంగా వాకర్సు, మహిళలు సీనియర్ సిటిజన్స్, పలువురు ప్రతినిధులను కలిసి తమ ప్యానల్ అభ్యర్థులను గెలిపించాలని కోరారు. వాకర్సు, స్విమ్మర్స్, క్రీడా కారులు పలు స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులతో రాజేందర్ రావు ప్రత్యేకంగా మాట్లాడారు. విశ్వాసంగా, అవినీతి రహితంగా సభ్యులు మెచ్చేలా డిపాజిట్లకు రక్షణ కల్పించేలా వారిలో నమ్మకం



కలిగేలా అర్బన్ బ్యాంకును తెలంగాణ రాష్ట్రంలోనే స్మార్ట్ బ్యాంకుగా తీర్చిదిద్దుతామని పేర్కొన్నారు. జాతీయ బ్యాంకులకు దీటుగా అర్బన్ బ్యాంకును తీర్చిదిద్దుతామని మెరుగైన సేవలు అందించేలా డిజిటలైజేషన్ హామీ ఇచ్చారు. ఖాతాదారులకు వెంట వెంటనే సేవలు అందేలా బ్యాంకును సంస్కరిస్తామని చెప్పారు. అర్బన్ బ్యాంకు అభివృద్ధిలో మా తండ్రి మాజీ ఎమ్మెల్యే మాజీ ఎమ్మెల్సీ జగపతిరావు కీలక పాత్ర ఉందని తెలిపారు. గతంలో అర్బన్ బ్యాంక్ ఎన్నికల్లో నాలుగుసార్లు సొంతంగా ప్యానల్ ఏర్పాటు చేసి గెలిపించుకున్నారనీ, రెండుసార్లు ముద్దసాని కనుకయ్య ఒకసారి బొమ్మరాతి రాజేశం మరోసారి డి శంకర్ కు అర్బన్ బ్యాంక్ చైర్మన్ గా అవకాశం కల్పించారని తెలిపారు. తన తండ్రి అర్బన్ బ్యాంకు అభివృద్ధికి ఏ విధంగా కృషి చేశారో.. అదే విధంగా తాను ముందుండి బ్యాంకును అన్నిరంగాల్లో తీర్చిదిద్దుతామని హామీ ఇచ్చారు. తాను ముందుండి బ్యాంకు అభివృద్ధికి కృషి చేస్తాననీ, ఎక్కడికెళ్లినా అర్బన్ బ్యాంక్ మెంబర్లు తమ ప్యానెల్ కు స్వచ్ఛందంగా మద్దతు తెలుపుతున్నారనీ, వారినీ మెజార్టీతో గెలిపించేందుకు సిద్ధంగా ఉన్నారని పేర్కొన్నారు. అర్బన్ బ్యాంక్ ఎన్నికల్లో తమ ప్యానల్ అభ్యర్థులను భారీ మెజార్టీతో గెలిపించాలని రాజేందర్ రావు కోరారు. గతంలో అవినీతి ఆరోపణలు చేసుకున్న వారు ఎన్నికలను ఆపిన వారు మళ్లీ అధికారం కోసం ప్రాకులాడుతున్నారనీ, వారి పట్ల అర్బన్ బ్యాంక్ మెంబర్లు జాగ్రత్తగా వ్యవహరించాలని సూచించారు. వారు మళ్లీ ముందు కు వచ్చి ఓట్లు అడగడం విచిత్రంగా ఉందని పేర్కొన్నారు. అర్బన్ బ్యాంక్ మెంబర్లు అప్రమత్తంగా ఉండి తమ ప్యానెల్ ను ఆదరించాలని రాజేందర్ రావు కోరారు.ఈ కార్యక్రమంలో అర్బన్ బ్యాంకు ప్యానల్ అభ్యర్థులు మూల వెంకట రవీందర్ రెడ్డి, ఇ లక్ష్మణ్ రాజు, అనురాసు కుమార్, వజీర్ అహ్మద్, ఉయ్యాల ఆనందం, చిందం శ్రీనివాస్, నార్ల శ్రీనివాస్, మన్నె అనంత రాజు, మునిఫల్లి ఫణిత, దామెర శ్రీలత రెడ్డి కాంగ్రెస్ నాయకులు, ఆకుల ఉదయ్ అనంతుల రమేష్ తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# నష్టపోయిన రైతులను ప్రభుత్వం ఆదుకోవాలి

**-ఎకరాకు రూ. 50వేలు పరిహారం అందించాలి**

**-బీఆర్ఎస్ జిల్లా నాయకులు అల్లం ప్రదీప్ రెడ్డి**

దేవరుప్పుల, అక్టోబర్ 29 (తెలంగాణ పత్రిక):

జిల్లావ్యాప్తంగా ఎడతెరిపి లేకుండా కురుస్తున్న భారీ వర్షాల కారణంగా దెబ్బతిన్న రైతుల పంటలను వ్యవసాయ అధికారులతో ప్రభుత్వం వెంటనే అంచనా వేయించి ఆదుకోవాలని బీఆర్ఎస్ జిల్లా నాయకులు అల్లం ప్రదీప్ రెడ్డి డిమాండ్ చేశారు. బుధవారం దేవరుప్పులలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ అకాల వర్షాల వలన నష్టపోయిన ప్రతి రైతుకు ఎకరాకు 50 వేల చొప్పున నష్టపరిహారం అందించాలన్నారు. పంట చేతికి వచ్చే సమయంలో తుఫాను కురియటం వల్ల



జనగామ జిల్లా రైతాంగం తీవ్రంగా నష్టపోయిందన్నారు. గాలికి వరి చేను అడ్డం పడిందని, గింజలు మొలక వచ్చే ప్రమాదం ఉందన్నారు. అదేవిధంగా పత్తి, మొక్కజొన్న పంటలు తడవటం వల్ల చేనుపైనే మొలకలు వచ్చాయన్నారు. పత్తి తడిసిపోయి ఏరే అవకాశం కూడా లేకుండా పోయిందన్నారు. లక్షల రూపాయలు పెట్టుబడి పెట్టి కనీసం కష్టం కూడా చేతికి రాకుండా నష్టపోయిన ప్రతి రైతును ప్రభుత్వం ఆదుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. కల్లాల్లో తడిసిన వడ్లు, మొక్కజొన్న లాంటి పంటలను ప్రభుత్వం పూర్తిగా కొనుగోలు చేసి రైతాంగాన్ని ఆదుకోవాలని అన్నారు. ప్రభుత్వానికి ఎలక్షన్ల పైన ఉన్న శ్రద్ధ రైతులపై లేకపోవడం దురదృష్టకరమన్నారు. రైతు ప్రభుత్వం అని గొప్పలు చెప్పుకునే కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు సహాయం చేసి తమ చిత్తశుద్ధి చాటుకోవాలన్నారు. రైతులకు పంట బీమా అమలు చేసి రైతులందరికీ సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేశారు. వెంటనే ప్రభుత్వం కళ్ళు తెరిచి రాజకీయాలు మాని నష్టపోయిన రైతులందరికీ నష్టపరిహారం అందించే దిశగా చర్యలు చేపట్టాలని ఆయన డిమాండ్ చేశారు.

# ఆయిల్ పామ్ పంట సాగుకు రైతులు ముందుకు రావాలి జిల్లాకలెక్టర్ పి. ప్రావీణ్య







సంగారెడ్డి అక్టోబర్ 29 (తెలంగాణ పత్రిక) న్యూస్ ప్రతినిధి

ఉద్యాన మరియు పట్టు పరిశ్రమ శాఖ, ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం (PACS) ఆధ్వర్యంలో బుధవారం సంగారెడ్డి జిల్లాలో "ఆయిల్ పామ్ పంట అవగాహన సదస్సును నిర్వహించారు. ఈ సదస్సులో ముఖ్య అతిథిగా జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య పాల్గొన్నారు.ఆయిల్ పామ్ పంట ఆర్థికంగా లాభదాయకం. నీటి వనరులు ఉన్న ప్రాంతాల్లో ఈ పంట విస్తరణకు రైతులు ముందుకు రావాలి. ప్రభుత్వం అందిస్తున్న సబ్సిడీ, ప్రోత్సాహక పథకాలు రైతులకు ఎంతో మేలు చేస్తాయి అని పేర్కొన్నారు. ఉద్యాన శాఖ అధికారులు ప్రతి మండలంలో ఆయిల్ పామ్ సాగుకు అనుకూలమైన భూభాగాలను గుర్తించాలి. రైతులకు తగిన శిక్షణ, అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలి.పి.ఎ.సి.ఎస్.సెక్రటరీ లు గ్రామస్థాయిలో రైతులను చైతన్యపరచడం లో కీలకపాత్ర పోషించాలి అని సూచించారు. ఈ సందర్భంగా ఉద్యాన శాఖ అధికారి, పట్టు పరిశ్రమ శాఖ అధికారి, సహకార సంఘాల ప్రతినిధులు, రైతులు, పి.ఎ.సి.ఎస్. సెక్రటరీలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## చెరువును తలపిస్తున్న హన్మకొండ బస్టాండ్

తెలంగాణ పత్రిక హనుమకొండ జిల్లా స్టాఫ్ రిపోర్టర్ అక్టోబర్ 29



వరంగల్, హన్నకొండ, కాజీపేటలో ఈ రోజు తెల్లవారుజాము నుంచి వర్షం కురుస్తోంది. ఈ క్రమంలో ట్రై సిటీలోని పలు ప్రాంతాలు నీట మునిగాయి. ముఖ్యంగా హన్నకొండ బస్టాండ్ పరిసర ప్రాంతాలన్నీ చెరువులను తలపిస్తున్నాయి. ఇప్పటికే పలు బస్సుల రాకపోకలకు అంతరాయం కలగగా, ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. అలాగే పలు లోతట్టు ప్రాంతాల్లోకి మోకాలు లోతు నీరు చేరింది.

## వరంగల్ రైల్వే స్టేషన్లో నిలిచిపోయిన ఈస్ట్ కోస్ట్ ఎక్స్ప్రెస్

తెలంగాణ పత్రిక హనుమకొండ జిల్లా స్టాఫ్ రిపోర్టర్ అక్టోబర్ 29



వరంగల్ రైల్వే స్టేషన్లో సికింద్రాబాద్–హౌరా ఈస్ట్ కోస్ట్ ఎక్స్ప్రెస్ నిలిచిపోయింది. పట్టాలపైకి వరదనీరు చేరడంతో రైళ్ల రాకపోకలు పూర్తిగా స్తంభించాయి. ప్రయాణికులు స్టేషన్లోనే ఇరుక్కుపోయారు. అధికారులు పరిస్థితిని సమీక్షించి, నీరు తగ్గిన తర్వాతే రైళ్లను మళ్లీ నడపనున్నట్లు తెలిపారు. రైల్వే ప్రయాణికులు సహకరించాలని కోరుతున్నారు.

## స్టేట్లోనే వరంగల్లో అత్యధిక వర్షపాతం

తెలంగాణ పత్రిక హనుమకొండ జిల్లా స్టాఫ్ రిపోర్టర్ అక్టోబర్ 29



TELANGANA DEVELOPMENT PLANNING SOCIETY
PLANNING DEPARTMENT, GOVERNMENT OF TELANGANA
TGDPS

Telangana Development Planning Society

Today's Rainfall(mm) from 29/10/2025 08:30Hrs to 29/10/2025 11:00Hrs

| S.No. | District | Mandal | Location | Rainfall(mm) |
|---|---|---|---|---|
| 1 | Warangal | Parvathagiri | Kalleda | 91.0 |
| 2 | Yadadri Bhuvanagiri | Addagudur | Addagudur | 91.0 |
| 3 | Mahabubabad | Dornakal | Dornakal | 90.3 |
| 4 | Warangal | Wardhannapet | Wardhannapet | 88.3 |
| 5 | Mahabubabad | Kuravi | Ayyagaripalle | 82.5 |
| 6 | Warangal | Raiparthy | Raiparthy | 82.0 |
| 7 | Mahabubabad | Mahabubabad | Ammanagal | 80.3 |
| 8 | Nalgonda | Devarakonda | Mudigonda | 78.8 |
| 9 | Suryapet | Thungathurthi | Thungathurthi | 78.8 |
| 10 | Jangaon | Palakurthy | Gudur | 77.5 |
| 11 | Suryapet | Nagaram | Phanigiri | 66.8 |

రాష్ట్రవ్యాప్తంగా ఈ రోజు ఉదయం 8:30 గంటల నుంచి 11 గంటల వరకు వర్షాలు విస్తృతంగా కురిశాయి. అనేక జిల్లాలో భారీ వర్షాలు నమోదయ్యాయి. వర్షపాతం పరంగా వరంగల్ జిల్లా పర్వతగిరి మండలంలోని కల్లెడ, యాదాద్రి భువనగిరి జిల్లా అడ్డగూడురు మండలంలోని అడ్డగూడురు గ్రామం 91 మిల్లీమీటర్ల వర్షపాతంతో అగ్రస్థానంలో నిలిచాయి. మహబూబాబాద్ జిల్లా దోర్నకల్ మండలం 90.3 మిల్లీమీటర్ల వర్షం నమోదయ్యాయి.ద

## బోర్లు బావి దగ్గర రైతులు జాగ్రత్తగా ఉండాలి

భిక్నూర్, అక్టోబర్ 29 (తెలంగాణ పత్రిక మండల ప్రతినిధి)



భిక్నూర్ మండలం కేంద్రంలో ఏఈ సంకీర్త్ మాట్లాడుతు మండల కేంద్రంతో పాటు వివిధ గ్రామాల రైతులు, భారీ తుఫాన్ వర్షాలు ఉండటం వలన రైతులు బోర్ షాటర్ల దగ్గర తగిన జాగ్రత్తలు తీసుకుని డిపార్ట్మెంట్ వారికి సహకరించాలని ఈ సందర్భంగా తెలిపారు.

## 100 మంది కార్యదర్శులకి షోకాజ్ నోటీసులు?

**-గుప్పుమన్న వార్తా కథనం..**

**-ఎంతవరకు నిజం..**




కామారెడ్డి, అక్టోబర్ 29 ( తెలంగాణ పత్రిక )

కామారెడ్డి జిల్లా కేంద్రంలో దాదాపు 100 మంది పంచాయతీ కార్యదర్శులకు షోకాజ్ నోటీసులు అందాయనే ఒక వార్త కథనం షాక్ కి గురి చేసింది. వివరాల లోకి వెళ్తే ఒక పత్రికలో వచ్చిన వార్త కథనం ప్రకారం ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం పై జిల్లా అధికారులు ఎప్పటికప్పుడు ఆదేశాలు ఇస్తూ ఉన్నా కానీ అనుకున్న స్థాయిలో పురోగతి లేనందున జిల్లా కలెక్టర్ ఆదేశాల మేర నిర్లక్ష్యం వహించిన పంచాయతీ కార్యదర్శులకు షోకాస్ నోటీసులు అందజేశారు అనే వార్తా కథనం జిల్లాలో కలకలం రేపింది. ఈ షోకస్ నోటీసులు ఇచ్చి దాదాపు పది రోజులు గడుస్తున్న ఏక్కడ కూడా ఈ విషయం బయటకు రాకుండా జాగ్రత్తలు తీసుకున్నారని సమాచారం. ఏది ఏమైనప్పటికీ షోకాస్ నోటీసుల వార్త షికారు చేయకముందే జిల్లా అధికారులు ధ్రువీకరించాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

# మొదటి ప్రయత్నంలోనే ఎంబీబీఎస్ సీటు సాధించిన నిశిత

ఇల్లంతకుంట, అక్టోబర్ 29 తెలంగాణ పత్రిక



ఇల్లంతకుంట గ్రామానికి చెందిన బొంగోని నిశిత ఎంబీబీఎస్ సీటు సాధించింది. మొదటి దశ కౌన్సెలింగ్‌లో భూపాలపల్లి ప్రభుత్వ మెడికల్ కాలేజీలో, రెండో దశలో మంచిర్యాల ప్రభుత్వ మెడికల్ కాలేజీలో సీటు పొందింది. నిశిత రాష్ట్ర ర్యాంక్ 2708, ఆల్ ఇండియా ర్యాంక్ 146432 సాధించింది. ఎటువంటి లాంగ్‌టర్మ్ కోచింగ్ లేకుండా మొదటి ప్రయత్నంలోనే ఈ విజయాన్ని సాధించడం విశేషం.ఆమె పాఠశాల విద్యను కేరళ మోడల్ హైస్కూల్, ఇల్లంతకుంటలో, ఇంటర్ విద్యను ఆల్ఫోర్స్ జూనియర్ కాలేజ్, కొత్తపల్లిలో పూర్తి చేసింది.తల్లిదండ్రులు బొంగోని సత్యనారాయణ, జ్యోతి ఆనందం వ్యక్తం చేశారు. గ్రామస్థులు, బంధువులు, ఉపాధ్యాయులు నిశితను అభినందించారు.

# స్వర్గీయ వంగవీటి మోహన రంగా విగ్రహావిష్కరణ కార్యక్రమానికి గ్రంథాలయ చైర్మన్ పసుపులేటి వీరబాబు ని ముఖ్య అతిథిగా ఆహ్వానించిన

-సత్తుపల్లి మున్నూరు కాపు సంఘం నాయకులు, తోట గణేష్



కొత్తగూడెం ఆర్ సి అక్టోబర్ 29 (తెలంగాణ పత్రిక )

ఉమ్మడి ఖమ్మం జిల్లా, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, జిల్లా గ్రంథాలయ కార్యాలయంలో కలిసి, జిల్లా గ్రంథాలయ చైర్మన్ పసుపులేటి వీరబాబుని సత్తుపల్లి మున్నూరు కాపు సంఘ నాయకులు కలిసి ఈ వచ్చే నెల రెండో తేదీన సత్తుపల్లిలో జరగబోయే స్వర్గీయ వంగవీటి మోహనరంగా విగ్రహావిష్కరణ కార్యక్రమానికి రావలసిందిగా ఆహ్వాన పత్రికను అందజేయడం జరిగింది, వారిని పసుపులేటి వీరబాబు,సత్కరించారు,ఈ కార్యక్రమంలో పాల్గొన్న నాయకులు సత్తుపల్లి మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ మున్నూరు కాపు నాయకులు తోటా గణేష్ , భీమిశెట్టి రఘురాం, తోట కిరణ్, తోటా నాని తదితరులు పాల్గొన్నారు.

# ధాన్యం కొనుగోలు కేంద్రాలను పరిశీలించిన కలెక్టర్



మెదక్ జిల్లా చేగుంట మండల్ తెలంగాణ పత్రిక. /29/10/2025

చేగుంట మండల్ కర్ణంపల్లి గ్రామంలో ఐకెపి ధాన్యం సెంటర్లలో ఏర్పాటుచేసిన వరి ధాన్యం కొనుగో లు కేంద్రాన్ని మెదక్ జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ సందర్శించారు కురుస్తున్న వర్షాలకు రైతులు అప్రమత్తంగా ఉండాలని ఇంకా రానున్న మూడు రోజులపాటు వరి కోత చేయవద్దని సూచించారు కొనుగోలు కేంద్రాలలో రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా కొనుగోలు జరపాలని అని సూచించారు ఇట్టి ఈ కార్యక్రమంలో చేగుంట తహసిల్దార్ శివప్రసాద్ ఐకెపి ఎపిఎం దుర్గా ప్రసాద్ వివో లు ను తదితరులు పాల్గొన్నారు.

# సంగారెడ్డి బి ఆర్ ఎస్ విద్యార్థి విభాగం ఆధ్వర్యంలో మా ధర్నా

సంగారెడ్డి అక్టోబర్ 29 (తెలంగాణ పత్రిక) న్యూస్ ప్రతినిధి.......




పెండింగ్ లో ఉన్న స్కాలర్షిప్ ఫీజు రియంబర్స్మెంట్ వెంటనే చెల్లించాలని కోరుతూ బి ఆర్ ఎస్ విద్యార్థి విభాగం ఆధ్వర్యంలో సంగారెడ్డి జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు బుధవారం ధర్నా నిర్వహించారు. రెండు సంవత్సరాల కొల్లి ఫీజు రీయింబర్స్మెంట్ రావడం లేదని ఇలాంటి అప్పుడు విద్యార్థులు ఎలా చదువుకోవాలి ఏమి చేయాలని ఆలోచనలు సందిగ్ధత వ్యక్తం చేస్తున్నారని విద్యార్థులు తెలిపారు. ప్రతినెలా ఇస్తామన్నా ఫీజు రియంబర్స్మెంట్ ఎక్కడ పోయిందని వాళ్లు ప్రశ్నిస్తున్నారు. అనంతరం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో వినతి పత్రం సమర్పించారు. ప్రభుత్వం రియంబర్స్మెంట్ వెంటనే విడుదల చేయకపోతే పేద విద్యార్థులు చదువుకోక దూరం అవుతున్నారని నాయకులు రాజేందర్ నాయక్ అఖిల్ విమర్శించారు. నిరుపేదలకు ఫీజులు రెంబర్స్మెంట్ ఇవ్వకపోతే ఎలా చదువుకుంటారని ఆయన ప్రశ్నించారు. కోటికి ఉన్న అన్నం తింటారు కూటికి ఉన్న అన్న మీద వింటారు కానీ పేదలను అర్థం చేసుకునే మనసు ఉండి విద్యార్థుల యొక్క ఆఫీసు రియంబర్స్మెంట్ తప్పకుండా ఇవ్వాలని ప్రభుత్వానికి డిమాండ్ చేశారు.

# నేటి ప్రవాహంతో కొట్టుకుపోయిన డీసీఎం వాహనం గల్లంతైన డ్రైవర్

ఏన్కూర్ తెలంగాణ పత్రిక అక్టోబర్ 29:

ఏన్కూరు మండలంలోని జన్నారం గ్రామం లోని నిమ్మ వాగు నీటి ఉధృత పెరిగింది. డీసీఎం వాహనం అదుపుతప్పి నిమ్మ వాగులో పడి కొట్టుకుపోయింది. డ్రైవర్ గల్లంతు అశ్వరావుపేట కు చెందిన డ్రైవర్ గా గుర్తించారు. డ్రైవర్ నిర్లక్ష్యమే కారణం.నీటి ప్రవాహం ఎక్కువగా ఉన్నచోట ప్రజలు మొంథా తుఫాన్ తీవ్రత దృష్ట్యా అధికారులు పూర్తిగా అప్రమత్తంగా ఉండాలని హెచ్చరికలు జారీ చేశారు. తుఫాను ప్రభావం వల్ల తెలంగాణ రాష్ట్రంలోని ములుగు, భద్రాద్రి కొత్తగూడెం, ఖమ్మం జిల్లాలకు రెడ్ అలర్ట్ జారీ



చేయబడింది.అధికారులు సహాయక చర్యలు చేపట్టుతున్నారు.విద్యా సంస్థలకు సెలవులు ప్రకటించడం, మత్స్యకారులకు ముందస్తు హెచ్చరికలు ఇవ్వడం వంటి చర్యలు తీసుకుంటున్నారు.అత్యవసరమైతే తప్ప ప్రజలు బయటకు రావద్దని, విద్యుత్ స్తంభాలు, చెట్ల వద్ద అప్రమత్తంగా ఉండాలని సూచిస్తున్నారు. వాచ్ - వర్డ్ సిస్టం ద్వారా అధికారులు ప్రతీ గంటకు తుఫాన్ పరిస్థితిని పర్యవేక్షిస్తున్నారు.స్వల్ప సమయంలో తుఫాన్ తీవ్రత పెరిగే అవకాశం ఉంది.అధికారులు రెడ్ అలర్ట్ ప్రాంతాల్లో ప్రత్యేకంగా క్రియాశీలక చర్యలు చేపడుతున్నారు.ప్రజలు అధికారుల సూచనలు పాటించాలని తెలిపారు.

# పగ పట్టిన ప్రకృతి దెబ్బతిన్న పత్తి, వరి..

-చేతికొచ్చే సమయంలోభారీ గా దెబ్బ తిన్న వరి, పత్తి
-పంటను చూసి రైతు కళ్ళల్లో కన్నీరు..
-అకాల వర్షాల వల్ల రైతుల కష్టం నీటి పాలు..

తల్లాడ, తెలంగాణ పత్రిక అక్టోబర్ 29

మండలంలోని పలు ప్రాంతాల్లో అకాల వర్షం కారణంగా రైతుల యొక్క వరి పంట నీట మునిగి తీవ్ర స్థాయిలో నష్టం వాటిల్లింది ఒకపక్క పత్తి పంట తడిసి నష్టపోవడం జరిగింది వరి చేతికి వొస్తున్న వేళలో అకాల వర్షం కారణంగా పంట నీట మునగడం అన్నదాతలను తీవ్ర దిగ్భ్రాంతికి గురి చేసింది ఒక పక్క గిట్టు బాటు ధర లేక పోవడం మరో పక్క ప్రకృతి పసిగట్టి రైతులను దిగ్భ్రాంతికి గురి చేస్తున్నాయ్ గత ప్రభుత్వం లో నీట మునిగినా రైతులకు నష్ట పరిహారం చేయిస్తామని నిమ్మించారు ప్రభుత్వాలు మారిన రైతు బతుకులు మాత్రం మారటం లేదు అన్ని రంగాల్లో అభివృద్ధి కన





బడుతున్న రైతు ను మాత్రం ఆదుకునే నాధుడే లేదని అన్నదాతలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు రైతు లేకుంటే రాజ్యం లేదు అని చెప్పుకోవడానికి తప్ప ఎటువంటి ఉపయోగం లేదని రైతు పరిస్థితి మరింత దినస్థితిలో ఉందని ప్రస్తుత పరిస్థితిలో రైతులు తీవ్రంగా నష్ట పోవడం జరుగుతుంది అని అవసరానికి మందు కట్ట దొరకక పండించిన గిట్టు బాటు ధరలేక రైతులు అప్పుల పాలు కావడం జరుగుతుంది మిర్చి పంట సైతం దెబ్బ తినడం జరిగింది ఎవరో వస్తారు రైతు బాధలు తీరుస్తారు అని అన్నదాత ఎదురు చూపులు కనీసం ఆదుకుని నష్ట పరిహారం ఇస్తే పెట్టు బడి ఖర్చులు వస్తాయి అని ప్రభుత్వం తమకు ఎలాగైనా సాయం అందించి రైతు కు అండగా నిలబడి పేరు పొందాలని రైతులు మాట్లాడారు దీని పై ప్రభుత్వం స్పందించి తక్షణమే చర్యలు తీసుకోవాలని మండల రైతులు కోరుకుంటున్నారు.

# అధిక వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో విద్యుత్తుతో అప్రమత్తంగా ఉండండి

-తల్లాడ,విద్యుత్ శాఖ ఏఈ..

తల్లాడ, తెలంగాణ పత్రిక అక్టోబర్ 29

తెగిన విద్యుత్తు తీగలను తాకరాదు. స్తంభాల దగ్గర ఉండరాదు.ఎక్కడైనా తీగలు తెగి ఉన్నా, స్తంభాలు ఒరిగినా, కూలిపోయినా టోల్ ఫ్రీ నంబరు 1912 కి లేదా సంబంధిత విద్యుత్తు అధికారులకు సమాచారం అందించాలి. ఇళ్లలో తడి చేతులతో స్విచ్ లను ఆన్ ఆఫ్ చేయడం, ప్లగ్గను ముట్టుకోవడం ప్రమాదకరం. వర్షం కురిసే సమయంలో విద్యుత్తు స్తంభాలు, నియంత్రికల వద్ద నిల్చోరాదు. ఇంటి మీటరు, ఫ్యూజ్ బాక్స్ వద్ద నీరు చేరి ఉంటే జాగ్రత్త పడాలి. నీటితో తడిసిన నేలపై నిల్చుని విద్యుత్తు పరికరాలను ఆన్ చేయవద్దు. వర్షంలో విద్యుత్తు మోటార్లు, పంపుసెట్లను



ఉపయోగించకూడదు. వాన పడుతున్న సమయంలో చెట్ల కింద, ఇంటి పైకప్పుపై నిల్చుని ఫోన్ మాట్లాడకూడదు. ఇళ్లలోకి నీరు చేరితే తాత్కాలికంగా విద్యుత్తు సరఫరాను ఆఫ్ చేసుకోవాలి. ట్రాన్స్ ఫార్మర్స్ మరియు పోల్స్ కు దగ్గరగా వెళ్లకూడదు విద్యుత్ స్తంభాలకు పశువులను కట్టి వేయకూడదు వర్షాల సమయంలో విద్యుత్ పట్ల మరింత జాగ్రత్తలు వహించాలి అని తల్లాడ విద్యుత్ ఏఈ రాయలు ప్రసాద్ మాట్లాడారు.

# మొంథా తుఫాన్ తీవ్రత పై అధికారులు అప్రమత్తం గా ఉండాలి

-సత్తుపల్లి శాసనసభ్యులు మట్టా రాగ మయి..

తల్లాడ, తెలంగాణ పత్రిక అక్టోబర్ 29

తుఫాన్ ప్రభావం తీవ్రస్థాయిలో ఉంటుందనే వాతావరణ శాఖ హెచ్చరికల నేపథ్యంలో అధికారులు అందరూ అప్రమత్తంగా ఉండాలని సత్తుపల్లి శాసనసభ్యురాలు మట్టా రాగమయి దయానంద్ సూచించారు. ఈ రోజు, రేపు భారీ నుంచి అతి భారీ వర్షాలు తీవ్ర గాలులు వీస్తాయని వాతావరణ శాఖ జారీ చేసిన నేపథ్యంలో ఎక్కడ ఎటువంటి ప్రాణ నష్టం మరియు ఆస్తి నష్టం జరగకుండా చర్యలు తీసుకోవాలని అధికారులను ఎమ్మెల్యే ఆదేశించారు.



ఎప్పటికప్పుడు ప్రజలను అప్రమత్తం చేసేలా సమాచార వ్యవస్థలు సిద్ధంగా ఉండాలని సూచించారు. విద్యుత్, త్రాగునీరు, అంతరాయం కలగకుండా చూడాలని అధికారులకు సూచించారు. రోడ్లు,చెరువులు మరియు కాలువ గట్లు కోతకు గురైతే తక్షణం మరమ్మత్తులు చేయాలని అధికారులకు సూచించారు. అలాగే శిథిలావస్థ ఇళ్ళు,భవనాలలో ఉన్నవారిని అప్రమత్తంగా ఉంచేలా చర్యలు తీసుకోవాలి చూసించారు. అవసరం అయితే వారిని పునరావస్థ కేంద్రాలు తరలించి అక్కడ అవసరమైన అన్ని సౌకర్యాలు కల్పించాలని అధికారులు ఆదేశించారు. ప్రజలకు ఎటువంటి ఇబ్బంది లేకుండా చూడాలని అధికారులకు ఆదేశించారు. ప్రజలు కూడా భారీ వర్షాల వలన అప్రమత్తంగా ఉండాలని అవసరం అయితే పోలీసులకు , సంబంధిత అధికారులకు సమాచారం అందించాలని కోరారు. ప్రజలు అధికార యంత్రంగానికి సహకరించాలని విజ్ఞప్తి చేశారు.

# ముంత తుఫాన్ ప్రభావం - జిల్లాలో విస్తృత నష్టం

మఠంపల్లి, అక్టోబర్ 29(తెలంగాణ పత్రిక)

ముంత తుఫాన్ ప్రభావంతో నల్లగొండ జిల్లాలో అనేక మండలాలు తీవ్ర నష్టాన్ని చవిచూశాయి. గత రెండు రోజులుగా కురుస్తున్న అతి భారీ వర్షాలు, బలమైన గాలుల కారణంగా రహదారులు తెగిపోవడం, వంతెనలు దెబ్బతినడం, విద్యుత్ స్తంభాలు కూలిపోవడం వంటి పరిస్థితులు ఏర్పడ్డాయి. అనేక గ్రామాలు విద్యుత్ సరఫరా లేక చీకటిలో మగ్గుతున్నాయి. గ్రామీణ ప్రాంతాల్లో వరి, పత్తి, మిర్చి, మక్కజొన్న తదితర పంటలు తడిసి ముద్దయి రైతులు తీవ్ర ఆర్థిక నష్టాన్ని ఎదుర్కొంటున్నారు. ధాన్యం సేకరణ కేంద్రాల్లో నిల్వ ఉన్న వడ్లు నీటమునిగిపోవడంతో రైతులు తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మండల పరిధిలోని పలు గ్రామాల్లో కంచెలు, గోడలు కూలిపోవడం, కొన్ని చోట్ల ఇళ్లు నేలమట్టం కావడం



వంటి సంఘటనలు నమోదయ్యాయి. గ్రామీణ రహదారులు వర్షపు నీటితో కొట్టుకుపోవడంతో రవాణా వ్యవస్థ దెబ్బతిన్నది. కొన్ని ప్రాంతాల్లో చెట్లు, విద్యుత్ పోల్స్ కూలిపోవడంతో ట్రాఫిక్ అస్తవ్యస్తమైంది. రైతులు, సాధారణ ప్రజలు పెద్ద ఎత్తున నష్టాలను ఎదుర్కొంటున్న నేపథ్యంలో ప్రభుత్వం వెంటనే పంటల నష్టం అంచనా వేయించి, తగిన పరిహారం ప్రకటించాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు. వర్షం ప్రభావిత ప్రాంతాల్లో వెంటనే విద్యుత్ పునరుద్ధరణ, రహదారి మరమ్మత్తులు, తాత్కాలిక నివాస సదుపాయాలు కల్పించాలనే ఆవశ్యకత వ్యక్తమవుతోంది. -తక్షణ చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి:ఇరుగు పిచ్చయ్య, బి ఆర్ ఎస్ మండల అధ్యక్షులు, మఠంపల్లి జిల్లా ప్రజలు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తూ తుఫాన్ బాధిత కుటుంబాలకు తక్షణ సహాయం, ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో తడిసిన ధాన్యాన్ని సేకరించడంలో సడలింపులు ఇవ్వాలని అయన కోరుతున్నారు.

# మండల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి.

గుండాల తెలంగాణ పత్రిక ప్రతినిధి:( యాదాద్రి)

మండల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని తహశీల్దార్ ఎస్. హరికృష్ణ అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇటీవల ఎడతెరిపి లేకుండా కురుస్తున్న భారీ వర్షాల నేపథ్యంలో గ్రామాల్లో ప్రజలు అత్యవసర సమయాల్లో తప్ప ఎవరు బయటకు రాకూడదని శిధిలావస్థలో ఉన్న ఇండ్లలో నివసించకూడదని, మూసి పరివాహ లోతట్టు ప్రాంతాల్లో, చెరువుకుంటలు విద్యుత్ స్తంభాల వద్దకు ఎవరు పోకూడదని ఏదైనా అత్యవసర పరిస్థితుల్లో రెవెన్యూ, పోలీస్, విద్యుత్ శాఖ వారికి సహాయ చర్యల నిమిత్తంసమాచారం అందించాలని అన్నారు.



# ఆత్మగౌరవ నిరసన ప్రదర్శన సభను విజయవంతం చేయండి

దేవరుప్పుల, అక్టోబర్ 29 (తెలంగాణ పత్రిక):

నవంబర్ 1న హైదరాబాద్ లో జరిగే దళితుల ఆత్మగౌరవ నిరసన ప్రదర్శనను విజయవంతం చేయాలని ఎమ్మార్పీఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు, జనగామ జిల్లా ఇంచార్జ్, బోడ సునీల్ మాదిగ పిలుపునిచ్చారు. బుధవారం దేవరుప్పుల మండల ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ గవాయి పై దాడి జరిగి నేటికీ 20 రోజులు అవుతుందని ఇంత వరకు అరెస్టు చేయలేదన్నారు. ముఖ్యంగా దళితులు ఉన్నత స్థానంలో కూర్చోవడం కొంతమంది అగ్రకులాలకు గిట్టడం లేదని, అందుకే ఈ దాడికి



పాల్పడ్డారన్నారు. ఇది చీఫ్ జస్టిస్ పై జరిగిన దాడి కాదని యావత్తు న్యాయ వ్యవస్థ దళిత సమాజంపై జరిగిన దాడిగా భావిస్తున్నామన్నారు. ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా చూసే బాధ్యత ప్రభుత్వాలపై ఉందన్నారు. తక్షణమే దాడి చేసిన వారిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. నవంబర్ 1న హైదరాబాద్ లో జరిగే దళితుల ఆత్మగౌరవ నిరసన ప్రదర్శనకు మండలంలో అన్ని గ్రామాల నుంచి కార్యకర్తలు ప్రజలు అధిక సంఖ్యలో తరలివచ్చి విజయవంతం చేయాలని కోరారు. కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ దేవరుప్పుల మండల అధ్యక్షుడు పడమంటి నర్సింహ్మా మాదిగ, విహెచ్పిఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి ధరావత్ స్వామి నాయక్, ఎమ్మార్పీఎస్ మండల నాయకులు కొంగరి రాములు, జోగు రవి, ఉప్పుల యాకయ్య, చింత యాకుబ్, జోగు కొమురయ్య, చింత పరుశురాములు, బోడ వినోద్ తదితరులు పాల్గొన్నారు.

# నగరంలో వర్షాల వేళ క్షేత్ర స్థాయిలో పర్యటించిన హైడ్రా,జీహెచ్ ఎంసీ కమిషనర్లు

-రహదారులపై నీరు నిలవకుండా చూడాలంటూ ఆదేశం..

సికింద్రాబాద్/కంటోన్మెంట్/ తెలంగాణ పత్రిక అక్టోబర్ 29:

మోంథా తీవ్ర తుపానుతో ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాల నేపథ్యంలో లకడికాపూల్ పరిసర ప్రాంతాల ను హైడ్రా,జీహెచ్ ఎంసీ కమిషనర్లు ఏవీ రంగనాథ్,ఆర్ వీ కర్ణన్ పరిశీలించారు. మాసబ్ ట్యాంకు నుంచి లకడికాపూల్ వైపు వస్తున్నప్పుడు మెహదీ ఫంక్షన్ హాల్ వద్ద వర్షపు నీరు రోడ్డు మీద నిలవడానికి కారణాలను అధికారులను అడిగి తెలుసు కున్నారు. ఇక్కడ వర్షపు నీరు నిలవడంతో తీవ్ర ట్రాఫిక్ సమస్యలు తలెత్తుతున్నాయని, వెంటనే ఈ సమస్యను పరిష్కరించాలని ఇరువురు కమిషనర్లు అధికారులను ఆదేశించారు. ఇప్పటికే ఇక్కడ ఇరువైపులా రోడ్డును తవ్వి రెండు ఫీట్ల విస్తీర్ణంతో



ఉన్న పైపులైన్లను వేశామని వాటికి మహవీర్ ఆసుపత్రి పరిసరాలతో పాటు చింతలబస్తీ ప్రాంతాల నుంచి వచ్చిన మురుగు, వరద నీటిని అనుసంధానం చేయాల్సి నవసరం ఉందన్నారు. త్వరితగతిన ఈ పనులు కూడా పూర్తి చేయాలని సూచించారు. ఈ లోగా మహవీర్ ఆసుపత్రి ముందు నుంచి మెహిదీ ఫంక్షన్ హాల్ వరకు రోడ్డుకు పక్కగా ఉన్న పైపులైన్లలో పేరుకు పోయిన మట్టిని తొలగిస్తే



సమస్య చాలా వరకు పరిష్కారం అవు తుందని కమిషనర్లు సూచించారు. ఒకటి రెండు రోజుల్లో ఈ పనులు పూర్తి చేయాలని ఆదేశించారు. ట్రాఫిక్ పోలీసులు కూడా సహకరించి పైపులైన్ల అనుసంధాన పనులు త్వరగా జరిగేలా సహకరించాలని సూచించారు. లకడికాపూల్ పరిసరాలను సందర్శించిన వారిలో హైడ్రా అదనపు సంచాలకులు వర్ల పాపయ్య, ట్రాఫిక్ డీసీపీ శ్రీనివాస్ కూడా కమిషనర్లతో పాటు ఉన్నారు..

# పెండింగ్లో ఉన్న స్కాలర్షిప్, ఫీజు రియంబర్స్మెంట్ వెంటనే విడుదల చేయాలనీ బిక్షాటన

-ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో సిరిసిల్ల పాత బస్టాండు ఆవరణలో దోసిడి పట్టి భిక్షాటన చేసిన నాయకుల్ను

-ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్ష,కార్యదర్శి కుర్ర రాకేష్, మంద అనిల్ కుమార్న్

సిరిసిల్ల ప్రతినిధి, అక్టోబర్ 29, తెలంగాణ పత్రిక

అఖిల భారత విద్యార్థి సమాఖ్య రాజన్న సిరిసిల్ల జిల్లా సమితి ఆధ్వర్యంలో జిల్లా కేంద్రం పాత బస్టాండ్ ఆవరణలో ప్రజలకు విద్యార్థుల సమస్యలను తెలుపుతూ వర్షంలో దోసెడు పట్టి భిక్షాటనతో నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్ష,కార్యదర్శి కుర్ర రాకేష్ ,మంద అనిల్ కుమార్ మాట్లాడుతూ...అఖిల భారత విద్యార్థి సమాఖ్య రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు సిరిసిల్ల పాత బస్టాండ్ ఆవరణలో "దోసెడు భిక్షాటనతో నిరసన" చేసినట్లు తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండు సం"ల కాలం కావస్తున్న విద్యారంగనికి ఇచ్చిన హామీలు గాలికొదిలేసిన పరిస్థితి అన్నారు. విద్యారంగాన్ని విస్మరిస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. 8000 కోట్ల పైచిలుకు ఫీజు రీయింబర్స్మెంట్ , స్కాలర్షిప్ పెండింగ్లో ఉండడంవల్ల విద్యార్థులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని



వెంటనే వాటిని విడుదల చేయాలని అలాగే గత బిఆర్ఎస్ ప్రభుత్వం పది సం"లు అధికారంలో ఉన్న విద్యార్థులకు అన్యాయం చేసింది విద్యార్థుల బలిదానాల మీద ఏర్పడిన రాష్ట్రం మళ్ళీ అదే దిశగా విద్యార్థుల బలిదానాలు కోరుకుంది పూర్తిగా విద్య వ్యవస్థ భ్రష్టు పట్టించింది గుర్తు చేశారు. అధికారంలోకి వచ్చిన తెలంగాణ ఇచ్చిన పార్టీ అని చెప్పుకునే కాంగ్రెస్ పార్టీ రాష్ట్రంలోనీ విద్యార్థుల సమస్యలు మరిచిపోయారా అన్నారు. విద్యార్థులకు ఎలాంటి సమస్యలు వచ్చినా ఏఐఎస్ఎఫ్ అండగా ముందుతుందాన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇటీవల ప్రవేటు దసరాలోగా 600 కోట్లు రిలీజ్ చేస్తామని, దీపావళి తర్వాత 600 కోట్లు రిలీజ్ చేస్తామని మాయమాటలు చెప్పి మాట తప్పింది ఇప్పటికైనా



పెండింగ్లో ఉన్న స్కాలర్షిప్ ఫీజు రివర్స్మెంట్ విడుదల చేయాలని డిమాండ్ చేస్తున్నాం. సర్టిఫికెట్ల కోసం ఇబ్బందులు పడుతున్న విద్యార్థులను ఆదుకోండి. ఫీజు రీయింబర్స్మెంట్ విడుదల ఇంకెప్పుడు ? ఫీజు రియంబర్స్మెంట్ బకాయిలు పాతవి, కొత్తవి అనకుండా మొత్తం వెంటనే విడుదల చేయాలి. సర్కార్ ఫీజులు చెల్లింపులు చేయకపోతే విద్యార్థుల చదువులు కొనసాగేదెలా అని అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వెంటనే విద్యార్థులకు న్యాయం చెయ్యాలి లేని యడల భవిష్యత్ కార్యాచరణ రూపొందించుకొని ఉద్యమాలు ఉద్రిక్తం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు కుర్ర రాకేష్ జిల్లా, కార్యదర్శి మంద అనిల్ కుమార్ ,జిల్లా ఉపాధ్యక్షులు పెండెల ఆదిత్య నాయకులు శశి కుమార్, బట్టి హరికృష్ణ, రాహుల్, సంపత్, శ్రీకాంత్, సన్నీ పాల్గొన్నారు.

# రైతులపై పెట్టిన కేసులను ఎత్తివేయాలి

-పండించిన పంటను కొనాలని అడగడం నేరమా ..

-కొనుగోలు చేస్తలేరని రోడ్ ఎక్కడం... మేము చేసిన తప్ప

-అన్నం పెట్టి అన్నదాతపై కేసులు పెడతారా....

-పేరుకే...నా.. రైతే రాజు... అనడం....దేశానికి వెన్నుముక్క అని రైతు నడ్డి విరుస్తారా....

-మాజీ ఎంపీపీ తుల శ్రీనివాస్....

-సోనాల మండల కేంద్రంలో నల్ల బ్యాడ్జి లతో నిరసన...

-గురువారం సోనాల వాణిజ్య, వ్యాపార సంస్థల బంద్

బోథ్ నియోజకవర్గ ప్రతినిధి-తెలంగాణ పత్రిక-అక్టోబర్ 29 :-

సోనాల మండల కేంద్రంలో విలేకరుల సమావేశం లో మాజీ ఎంపీపీ తుల శ్రీనివాస్ మాట్లాడుతూ... సోమవారం రైతులు తాము పండించిన సోయా మరియు మొక్కజొన్న పంటను కొనుగోలు చేయమని సోనాల అంతరాష్ట్ర రహదారిపై ధర్న



నిర్వహించుకుంటే రైతులపై కేసు వేయడం సిగ్గుచేటు అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చినటువంటి ఆరు గ్యారెంటీలు అమలు చేయడంలో విఫలమైందని, కాంగ్రెస్ పార్టీ నాయకుల ఒత్తిడి చేయడం వల్లే రైతులపై కేసులు చేయడం, రైతుల సహనాన్ని పరీక్ష చేయడం ప్రభుత్వానికి మంచిది కాదని రైతుల తలుచుకుంటే రాజ్యాలు కూలిపోతాయని అన్నారు. రేపు గురువారం రైతులపై కేసులు వేసినందుకు సోనాల లో స్వచ్ఛందంగా సంపూర్ణ బంద్ పాటించాలని వ్యాపార మరియు వాణిజ్య సంస్థలు మద్దతు ఇవ్వాలని అన్నారు. కాంగ్రెస్ నాయకులకు రైతులపై ప్రేమ ఉంటే వెంటనే సోనాల లో సోయా మరియు మొక్కజొన్న కేంద్రాన్ని ప్రారంభించి రైతులకు మేలు చేయాలన్నారు. అంతేకానీ రైతుల పై కేసులు వేసి రైతు వ్యతిరేక విధానాలు అవలంబించడం సరికాదన్నారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు సోనాల మండల కేంద్రంలో సోయా కొనుగోలు కేంద్రం ప్రారంభించకపోతే బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్ ద్వారా కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించే విధంగా చేస్తామన్నారు, దీనికి కాంగ్రెస్ పార్టీలకు నాయకులు సహకరించాలన్నారు. కార్యక్రమంలో రైతులు, బిఆర్ఎస్ నాయకులు, తదితరులు పాల్గొన్నారు..

# మొంథా తూఫాను దృష్ట్యా ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

-పొంగుతున్న వాగుల వైపు వెళ్లవద్దు.

-తెలంగాణ జర్నలిస్టు మీడియా యూనియన్, ఉమ్మడి ఖమ్మం జిల్లా అధ్యక్షులు, కొప్పుల రమేష్

కొత్తగూడెం ఆర్ సి అక్టోబర్ 29 (తెలంగాణ పత్రిక )

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా:- ఈనెల 29 నుంచి ఒకటో తారీకు వరకు తుఫాను కారణంగా ప్రజలు అప్రమంతంగా ఉండాలని పొంగుతున్న వాగుల వైపు ప్రజలు వెళ్లొద్దని విస్తరంగా వర్షాలు కురవడంతో వాగులు పొంగిపొర్లే అవకాశం ఉందని వాగుల వైపు కు చేపల వేటకు వెళ్ళద్దని, వర్షాలు తగ్గేవరకు బయటకు రాకూడదని ప్రజలకు సూచించారు. అలాగే పొంగేపోర్లే వాగుల దగ్గర ప్రమాద హెచ్చరిక బోర్డులు



బారికేడ్లు లను ఏర్పాటు చేయాలని అధికారులను సూచించారు. కరెంటు స్తంభాలు దగ్గర, నిలబడరాదు, స్థానిక ప్రజలను అప్రమత్తం చేయాలని, జిల్లా కలెక్టర్ అధికారులను ఆదేశించారు, భారీ చెట్లకులే ప్రమాదం ఉన్నది కాబట్టి, వర్షం వచ్చినప్పుడు చెట్ల కింద నిలబడకూడదు, మోద తుఫానును పరిగణలోకి తీసుకొని, స్థానిక ప్రజాప్రతినిధులు, ప్రజలకు ఎలా ఇబ్బంది కలగకుండా, సహకరించాలని ఈ పత్రిక ప్రకటన ద్వారా తెలియజేస్తున్నాము,

# శ్రీనన్న పుట్టినరోజు శుభాకాంక్షలు

(తెలంగాణ పత్రిక అక్టోబర్ 29 ఉమ్మడి ఖమ్మం జిల్లా బ్యూరో)

తెలంగాణ రాష్ట్ర రెవిన్యూ మరియు గృహ నిర్మాణ శాఖ మంత్రి శ్రీ పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి కి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసిన నాయకులు తాటి జయప్రకాష్, ఎనిగింద్ల నాగేశ్వరరావు, కరాటే వేణు. మంత్రి కి ఆయురారోగ్యాలతో పాటు దీర్ఘాయుష్మాన్ భవ అనే ఆకాంక్షలు తెలిపారు.



# బీఆర్ఎస్ లో చేరికలు



గుండాల తెలంగాణ పత్రిక ప్రతినిధి:( యాదాద్రి)

గుండాల మండలంలోని సుద్దాల గ్రామానికి చెందిన మాజీ ఉప సర్పంచ్ బత్తిని రవికుమార్ గౌడ్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీకి రాజీనామా చేసి సుమారు100 మంది నాయకులు మూకుమ్మడిగా బీఆర్ఎస్ పార్టీలో చేరారు. కండువా కప్పి సాధారణంగా పార్టీలోకి ఆహ్వానించిన మండల అధ్యక్షులు ఎండి ఖలీల్, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ మందడి రామకృష్ణారెడ్డి. ఈ సందర్భంగా రవికుమార్ మాట్లాడుతూ మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ చేసిన అభివృద్ధిని చూసి తన నాయకత్వాన్ని బలోపేతం చేసేందుకే పార్టీలో చేరినట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షులు కొండపల్లి మొగులాల్ ,మాజీ జెడ్పి వైస్ చైర్మన్ గడ్డమీది పాండరి, మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ మూగల శ్రీనివాస్, మహోదయ్ నగేష్ తదితరులు పాల్గొన్నారు

# ఖమ్మంలో కదులుతున్న రైలులో ప్రత్యక్షమైన కొండ చిలువ



(తెలంగాణ పత్రిక అక్టోబర్ 29 ఉమ్మడి ఖమ్మం జిల్లా బ్యూరో)

ఖమ్మం లో కొండ చిలువ కలకలం రేపింది. కదులుతున్న రైలులో ఓ కొండ చిలువ ప్రయాణీకులను భయభ్రాంతులకు గురిచేసింది. రైల్వే పోలీసులు సకాలంలో స్పందించి కొండ చిలువను పట్టుకోవడంతో అంతా ఊపిరి పీల్చుకున్నారు. వరంగల్ నుంచి విజయవాడ వెళ్లే మార్గంలో అండమాన్ ఎక్స్ప్రెస్లో ఎస్ 2 ఏసీ బోగీలో మూత్రశాల వద్ద కొండ చిలువను చూసిన ప్రయాణీకులు భయాందోళనలకు గురయ్యారు. బిగ్గరగా కేకలు పెట్టారు. టిటిఇ అక్కడకు చేరుకుని పామును గుర్తించి సమీప రైల్వే స్టేషన్ ఖమ్మం ఆర్పిఎఫ్ పోలీసులకు సమాచారం అందించాడు. వారు ఖమ్మం నగరానికి చెందిన పాములు పట్టే మస్తాన్ అనే వ్యక్తిని పిలిపించారు. ఖమ్మం రైల్వేస్టేషన్లో రైలు ఆగగానే రైల్వే పోలీసులు మస్తాన్ బోగి వద్దకు వెళ్లి కొండ చిలువను పట్టుకున్నారు.

# రెబ్బనపల్లి గ్రామంలో వరి కొనుగోలు కేంద్రం ఏర్పాటు



తెలంగాణ పత్రిక అక్టోబర్ 29 దండేపల్లి

దండేపల్లి మండలంలోని రెబ్బనపల్లి గ్రామంలో ఐకెపి సీసీ లావణ్య ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఏర్పాటు చేయడం జరిగింది ఆమె మాట్లాడుతూ ప్రతి రైతు దళారులను ఆశ్రయించకుండా ప్రభుత్వ కొనుగోలు కేంద్రం లోనే వరి ధాన్యాన్ని విక్రయించి గిట్టు బాటు ధర పొందాలని సూచించారు. తాలు తప్ప లేని నాణ్యమైన వరి ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాలకు తీసుకువచ్చి నిర్వాహకులకు సహకరించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో , ముత్యం శ్రీనివాస్ .బండ రాకేష్ .బందెల శ్రీనివాస్ గౌడ్. పేరం మల్లయ్య .కొట్టే సత్తయ్య. ముత్తె సునీల్. గ్రూపు సభ్యురాలు తదితరులు పాల్గొన్నారు,,

## మొంథ తుఫాన్ తో ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

తెలంగాణ ఆంధ్ర రాష్ట్ర ప్రజలకు నమస్కారములు తెలియజేస్తూ భారీ వర్షం సూచన ప్రజలు బొమ్మ కట్టిరమేష్ వర్మ,

ములుగు జిల్లా, (తెలంగాణ పత్రిక)అక్టోబర్ 29



జిల్లా బ్యూరో, ములుగు, తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, తెలుగు రాష్ట్ర ల ప్రజలకు, తెలియజేయునది, ఏమనగా, ముంద తుపాను తో ప్రజలు,చిన్న పిల్లలను బయటకు పంపించకూడదు అని పెద్దవారు అత్యవసరం ఉంటేనే బయటికి వెళ్లాలని తెలంగాణ ప్రజాసేన వ్యవస్థాపకుడు,బొమ్మకట్టిరమేష్ వర్మ, అన్నారు రమేష్ వర్మ మాట్లాడుతూ గాలులు ఈదురు లతో వచ్చే మొ0థ తుఫాను వాళ్ళ బయటికి రావద్దని అకాల వర్షం కారణాలవల్ల రైతులు తీవ్రంగా నష్టపోతున్నారు అని కష్టపడి తెచ్చుకున్న పంటలు నీట మునిగి రైతులకు ఎంతో నష్టం కలుగుతుందని మొ0థ తుఫాన్ వల్ల నష్టపోయిన రైతులను ప్రభుత్వమే ఆదుకోవాలని అని ప్రజాసేన వ్యవస్థాపకులు బొమ్మ కంటి రమేష్ వర్మ అన్నారు,

## కొణిజర్ల మండలం లాలాపురం తీగలబంజారా వద్ద గల పగిడేరు వాగు వరద ప్రవాహన్ని పరిశీలించిన పోలీస్ కమిషనర్ సునీల్ దత్..



(తెలంగాణ పత్రిక అక్టోబర్ 29 ఉమ్మడి ఖమ్మం జిల్లా బ్యూరో)

జిల్లాలో భారీ వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని పోలీస్ కమిషనర్ సునీల్ దత్ సూచించారు. బుధవారం కొణిజర్ల మండలం లాలాపురం తీగలబంజారా వద్ద గల పగిడేరు వాగు వరద ప్రవాహన్ని పోలీస్ కమిషనర్ సునీల్ దత్ సందర్శించారు. కొనిజర్ల మండలం అంజనాపురం వద్ద నిమ్మవాగులో డీసీఎం వ్యాన్ పడిపోవడంతో స్థానిక పోలీసులను NDRF బృందలను అప్రమత్తం చేశారు. జిల్లాలో రెండు రోజులు గా కురుస్తున్న వర్షాలకు వాగులు ఉధృతంగాప్రవహిస్తుండటంతో నీట మునిగిన రోడ్లను దాటే ప్రయత్నం చేయవద్దని విజ్ఞప్తి చేశారు. ఎగువ ప్రాంతంలో అధిక వర్షాల మూలంగా మున్నేరు వరద ఉధృతి పెరిగే అవకాశాన్ని దృష్టిలో పెట్టుకొని అధికారులను అప్రమత్తం చేశామని తెలిపారు. ప్రజలు కూడా అపప్రమత్తంగా ఉండాలని, తగు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.

## జన హృదయనేత బెల్లం శీనన్న జన్మదిన వేడుకలకు తరలిరండి

మండల యూత్ కాంగ్రెస్ నాయకులు నల్లమల్ల నీరన్ కుమార్, షేక్ నజీర్

(తెలంగాణ పత్రిక అక్టోబర్ 29 ఉమ్మడి ఖమ్మం జిల్లా బ్యూరో)



తిరుమలాయపాలెం మండల ప్రజల పక్షాన నిలబడుతున్న ఏకైక నాయకుడు తిరుమలాయపాలెం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మాజీ జెడ్పిటిసి బెల్లం శ్రీనివాస్ జన్మదిన వేడుకలు అక్టోబర్ 30వ తేదీన గురువారం ఉదయం 10.30 గంటలకు తిరుమలాయపాలెం మండల కేంద్రం లో జన్మదిన వేడుకలను నిర్వహించడం జరుగుతుందని కావున కాంగ్రెస్ పార్టీ నాయకులు మాజీ ప్రజాప్రతినిధులు కార్యకర్తలు. బెల్లం శ్రీనివాస్ అభిమానులు అధిక సంఖ్యలో హాజరై ఈ జన్మదిన వేడుకల కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని మండల యూత్ కాంగ్రెస్ నాయకులు నల్లమల్ల నీరన్ కుమార్ షేక్ నజీర్ తెలిపారు.

## భారీ వర్షాల నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

-జగిత్యాల జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్.

జగిత్యాల పట్టణం (తెలంగాణ పత్రిక) అక్టోబర్ 29



తుఫాన్ నేపథ్యంల జిల్లాలో 2 రోజుల పాటు భారీ వర్షాలు కురిసే అవకాశం అన్నందున ప్రజలు అప్రమత్తంగా ఉండాలని కలెక్టర్ బి. సత్యప్రసాద్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు.వాతావరణ శాఖ సూచనల ప్రకారం బంగాళాఖాతంలో ఏర్పడిన మొంథా తుఫాన్ కారణంగా జిల్లాలో అక్టోబర్ 29,30 తేదీలలో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉన్నందున అధికారులు అప్రమత్తంగా ఉండాలని మరియు అందరు అధికారులు అందుబాటులో ఉండాలని కలెక్టర్ ఆదేశించారు.నీటి వనరులలో నిల్వలను ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని, ఎక్కడ ఎటువంటి ప్రమాదాలు జరగకుండా అప్రమత్తంగా ఉండాలని అన్నారు.జిల్లావ్యాప్తంగా మత్స్యకారులు ఎవరూ చేపల వేటకు వెళ్ళవద్దని సూచించారు కల్వర్టులు దాటువద్దని,నీటి వనరుల సమీపంలో ప్రయాణాలు చేయవద్దని,అవసరమైన జాగ్రత్తలు తీసుకోవాలని కోరారు. అత్యవసమైతే తప్ప ప్రజలు ఇండ్ల నుండి బయటకు రావద్దని కలెక్టర్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

# డీప్‌ఫేక్ మోసాలకు 'సేఫ్ వర్డ్' సజ్జనార్ కీలక సూచన

-డీప్‌ఫేక్ మోసాలపై హైదరాబాద్ సీపీ సజ్జనార్ హెచ్చరిక..
-గొంతు,ముఖం మార్చి డబ్బులు డిమాండ్ చేస్తున్న కేటుగాళ్లు..
-కుటుంబ సభ్యులతో 'సేఫ్ వర్డ్' ఏర్పాటు చేసుకోవాలని సూచన..
-సందేహాస్పద కాల్స్ వస్తే రహస్య పదం అడగాలని వెల్లడి..
-మోసాలు గుర్తిస్తే వెంటనే 1930కి ఫిర్యాదు చేయాలని విజ్ఞప్తి..

సికింద్రాబాద్/కంటోన్మెంట్/ తెలంగాణ పత్రిక అక్టోబర్ 29:



టెక్నాలజీ సాయంతో విస్తరిస్తున్న డీప్‌ఫేక్ మోసాలపై హైదరాబాద్ పోలీస్ కమిషనర్ వీసీ సజ్జనార్ ప్రజలను అప్రమత్తం చేశారు. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ) ఉపయోగించి మనకు తెలిసిన వారి ముఖం, గొంతును సృష్టించి మోసాలకు పాల్పడుతున్నారని,ఇలాంటి వాటి నుంచి రక్షణ పొందేందుకు సేఫ్ వర్డ్ (రహస్య పదం) ఒకటే సురక్షితమైన మార్గమని ఆయన సూచించారు..

-మోసం చేసే విధానం ఇదే...

సైబర్ నేరగాళ్లు మన కుటుంబ సభ్యులు లేదా స్నేహితుల ముఖం,గొంతును ఏఐ టెక్నాలజీతో క్లోన్ చేస్తున్నారు.ఆ తర్వాత మనకు వీడియో లేదా ఆడియో కాల్ చేసి, తాము ఏదో అత్యవసర పరిస్థితుల్లో చిక్కుకున్నామని నమ్మించి డబ్బులు డిమాండ్ చేస్తున్నారు.అచ్చం మనకు తెలిసిన వారిలాగే మాట్లాడటంతో చాలామంది సులభంగా మోసపోతున్నారు.ఈ తరహా మోసాలు దేశవ్యాప్తంగా పెరిగిపోతున్నాయని, ఈ ఏడాది చివరి నాటికి వీటి వల్ల సుమారు రూ.70,000 కోట్ల నష్టం వాటిల్లవచ్చని పై-ల్యాబ్స్ నివేదిక అంచనా వేసినట్లు సజ్జనార్ పేర్కొన్నారు.

-సేఫ్ వర్డ్ ఎలా పనిచేస్తుంది..?

ఈ డీప్‌ఫేక్ మోసాల బారిన పడకుండా ఉండేందుకు కుటుంబ సభ్యులు, సన్నిహితులు ముందుగానే ఒక 'సేఫ్ వర్డ్' లేదా రహస్య కోడ్‌ను ఏర్పాటు చేసుకోవాలి. ఎప్పుడైనా మీకు తెలిసిన వారి నంబర్ నుంచి గానీ,కొత్త నంబర్ నుంచి గానీ కాల్ వచ్చి డబ్బు అడిగితే, ముందుగా ఆ సేఫ్ వర్డ్‌ను చెప్పమని అడగాలి. వారు సరైన పదం చెప్పలేకపోతే అది మోసపూరిత కాల్ అని గుర్తించాలి. ఎలాంటి పరిస్థితుల్లోనూ వాస్తవాలు నిర్ధారించుకోకుండా డబ్బు పంపవద్దని ఆయన స్పష్టం చేశారు.తెలియని నంబర్ల నుంచి వచ్చే లింకులను క్లిక్ చేయవద్దని,కేవలం రూపం, స్వరం చూసి మోసపోవద్దని సజ్జనార్ హెచ్చరించారు. ఎవరైనా ఇలాంటి డీప్‌ఫేక్ కాల్స్ చేసి డబ్బులు అడిగితే,వెంటనే మోసమని గ్రహించి సైబర్ క్రైమ్ హెల్ప్‌లైన్ నంబర్ 1930కి ఫిర్యాదు చేయాలని ఆయన కోరారు..

## అమరవీరుల త్యాగాలకు నివాళిగా మెగా రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేసిన మండల పోలీసులు

వాంకిడి, అక్టోబర్ 29 (తెలంగాణ పత్రిక):-





జిల్లా ఎస్పీ కాంతిలాల్ పాటిల్ ఆదేశాల మేరకు పోలీసు అమరవీరుల సంస్మరణ దినోత్సవాన్ని పురస్కరించుకుని వాంకిడి మండల ఎస్సై దుర్గం మహేందర్ పిలుపుతో జిల్లా ఎస్పీ కార్యాలయంలో బుధవారం రక్తదాన శిబిరం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వాంకిడి మండలానికి చెందిన 15 మంది యువకులు స్వచ్ఛందంగా రక్తదానం చేశారు. ఈ సందర్భంగా ఎస్సై మహేందర్ మాట్లాడుతూ... రక్తదానం ప్రాణధానమని, ప్రాణాపాయ స్థితిలో ఉన్నవారిని కాపాడటంలో ఇది కీలకమని అన్నారు. అమరవీరుల వారోత్సవాల సందర్భంగా యువకులు పాల్గొనడం అభినందనీయమని పేర్కొన్నారు. విధి నిర్వహణలో ప్రాణత్యాగం చేసిన పోలీసు అమరవీరుల త్యాగాలను సమాజం ఎప్పటికీ మరువవదని అన్నారు. వారి జ్ఞాపకార్థం ప్రతి సంవత్సరం పోలీస్ ఫ్లాగ్ డే నిర్వహిస్తామని తెలిపారు. పోలీసులు శాంతి భద్రతలతో పాటు సేవా కార్యక్రమాల్లోనూ ముందుంటారని చెప్పారు. రక్తదానంపై ఉన్న అపోహలను నమ్మకుండా ప్రతి ఒక్కరూ ముందుకు రావాలని పిలుపునిచ్చారు. రక్తదానం ప్రమాదాల సమయంలో, ప్రాణాపాయ స్థితుల్లో ఉన్నవారికి, తలసేమియా రోగులకు ఎంతో మేలు చేస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంగిలి రాకేష్, పందిర్ల భిక్షపతి, రామకృష్ణ, నాగరాజ్, భక్తరాజ్, చునర్కర్ సోను తదితరులు పాల్గొన్నారు.

# పకడ్బందిగా ఇందిరమ్మ ఇండ్ల సర్వే నిర్వహించాలి

-బోథ్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి ఆడే గజేందర్

బోథ్ నియోజకవర్గ ప్రతినిధి-తెలంగాణ పత్రిక- అక్టోబర్ 29:-



ఆదిలాబాద్ జిల్లా బోథ్ నియోజకవర్గం బజార్హత్నూర్ మండలంలోని దేగామా ముంపు బాధితులకు న్యాయం చేసేవిధంగా చూడాలని గతంలో జిల్లా ఇంచార్జి మంత్రి జూపల్లి కృష్ణారావు ని కోరగా గురువారం రోజు రెవెన్యూ అధికారులు ముంపు ప్రాంతాల్లో సర్వే నిర్వహించారు, అధికారాలతో కలిసి సర్వేలో బోథ్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి ఆడే గజేందర్ , ఆదిలాబాద్ జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మల్లెపూల నర్సయ్య పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆడే గజేందర్ అధికారులతో మాట్లాడుతూ..పకడ్బందిగా సర్వే నిర్వహించి, ప్రభుత్వానికి నివేదిక ఇవ్వాలని మరియు సర్వే ఆధారంగా బాధితులకు న్యాయం చేసేవిధంగా జిల్లా ఇంచార్జి మంత్రి తో మాట్లాడుతానని ఎవరు అధైర్య పడవద్దు అని ఇది ప్రజా పాలన ప్రభుత్వం అని బాధితులకు తెలిపారు ఆయన వెంట బోథ్ మార్కెట్ అధ్యక్షులు బొడ్డు గంగయ్య మండల అధ్యక్షులు జల్కే పాండురంగ్ బోథ్ నియోజకవర్గ యూత్ అధ్యక్షుడు బద్దం పోతారెడ్డి నాయకులు కార్యకర్తలు ఉన్నారు.

# ఐద్వా జిల్లా మహాసభలను జయప్రదం చేయాలి

పటాన్చెరు నియోజకవర్గం అక్టోబర్ 29 తెలంగాణ పత్రిక



బీరంగూడలో ముఖ్య కార్యకర్తల సమావేశం అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం (ఐద్వా) సంగారెడ్డి జిల్లా నాలుగో మహాసభలను విజయవంతంగా నిర్వహించాల్సిందిగా అధ్యక్ష జి.సునీత, కార్యదర్శి నాయిని లలిత పిలుపునిచ్చారు. బుధవారం అమీన్పూర్ మండలం బీరంగూడలో ఐద్వా మండల కమిటీ ఆధ్వర్యంలో ముఖ్య కార్యకర్తల సమావేశం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జిల్లా మహాసభలు అక్టోబర్ 30న సంగారెడ్డి పట్టణంలోని కేకే భవనంలో జరగనున్నట్లు తెలిపారు. ఈ మహాసభలకు ఐద్వా జాతీయ అధ్యక్షురాలు శ్రీమతి టీచర్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మల్లు లక్ష్మి ముఖ్య అతిథులుగా హాజరవనున్నారని తెలిపారు. మహిళల హక్కులు, విద్య, వైద్యం, బాల్యవివాహాలు, వరకట్న వేధింపులు, పనిస్థలాల్లో లైంగిక వేధింపులు, స్థానిక సంస్థల్లో రిజర్వేషన్ల వంటి సమస్యలపై చర్చ జరగనుందని తెలిపారు. జిల్లాలో మహిళా ఉద్యమాన్ని మరింత బలోపేతం చేయడం, భవిష్యత్ కార్యాచరణకు దిశానిర్దేశం చేయడం ఈ మహాసభల లక్ష్యమని చెప్పారు. కార్యక్రమంలో సుజాత, మల్లేశ్వరి, పద్మావతి, సరస్వతి, చుక్కాకుల సుజాత, లావణ్య, లక్ష్మి, శివపార్వతి తదితరులు పాల్గొన్నారు.

# మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి కి జన్మదిన శుభాకాంక్షలు

-నాయకుల శుభాకాంక్షలు రాష్ట్ర అభివృద్ధికి ఆయన కృషి ప్రశంసనీయం

(తెలంగాణ పత్రిక అక్టోబర్ 29 ఉమ్మడి ఖమ్మం జిల్లా బ్యూరో)




తెలంగాణ రాష్ట్ర రెవిన్యూ మరియు గృహ నిర్మాణ శాఖ మంత్రి శ్రీ పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి కి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసిన నాయకులు తాటి జయప్రకాష్, ఎనిగిండ్ల నాగేశ్వరరావు, కరాటే వేణు, కాంపటి రమేష్, మొలిచెర్ల సైదులు, ఉపేందర్. మంత్రి కి ఆయురారోగ్యాలతో పాటు దీర్ఘాయుష్మాన్ భవ అనే ఆకాంక్షలు తెలుపుతూ, ఆయన నాయకత్వంలో రాష్ట్ర అభివృద్ధి కార్యక్రమాలు మరింత వేగంగా ముందుకు సాగాలని కోరుకున్నారు. పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి గారు ప్రజా సంక్షేమం పట్ల చూపుతున్న అంకితభావం, ఖమ్మం జిల్లా అభివృద్ధికి చేస్తున్న కృషి ప్రశంసనీయం అని వారు పేర్కొన్నారు. ప్రజల సమస్యలను ఎల్లప్పుడూ ముందుండి పరిష్కరించే మంత్రి సేవా తపన అందరికీ ఆదర్శంగా నిలుస్తోందని అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో కాంపటి రమేష్ మొలిచెర్ల సైదులు కరాటే వేణు ఉపేందర్ పాల్గొన్నారు.

# గుండాలలో కమ్యూనిటీ కాంటాక్ట్ ఆపరేషన్..

**-ఇచ్చోడ మండలం గుండాలలో ఉదయం 5 గంటల నుండి ప్రారంభం.**

**-36 బైక్‌లు, 6 ఆటోలు, 2 ట్రాక్టర్లు స్వాధీనం**

బోథ్ నియోజకవర్గ ప్రతినిధి-తెలంగాణ పత్రిక- అక్టోబర్ 29:-

అదిలాబాద్ జిల్లా ఇచ్చోడ మండలంలోని గుండాల గ్రామంలో బుధవారం రోజున ఉదయం, మన ఆదిలాబాద్ జిల్లా ఎస్పి అఖిల్ మహాజన్, ఐపిఎస్ ఆదేశాల మేరకు, ఉట్నూర్ అదనపు ఎస్పి కాజల్ సింగ్ ఐపీఎస్ ఆధ్వర్యంలో గుండాల గ్రామంలో కమ్యూనిటీ కాంటాక్ట్ ఆపరేషన్ నిర్వహించడం జరిగింది. ఈ ఆపరేషన్‌లో గుండాల గ్రామ పరిధిలో మొత్తం 36 బైక్‌లు, 6 ఆటోలు, 2 ట్రాక్టర్లు తగిన రిజిస్ట్రేషన్ పత్రాలు లేకుండా గుర్తించడం జరిగింది. తరువాత అడిషనల్ ఎస్పి కాజల్ సింగ్ ఐపీఎస్ మాట్లాడుతు, గుండాల గ్రామ ప్రజలకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. పోలీసులు ఎల్లప్పుడూ ప్రజల శ్రేయస్సుకోసమే కృషి చేస్తారని, యువత ఎలాంటి చెడు వ్యసనాలకు బానిస కాకూడదని, మద్యం సేవించి వాహనాలు నడపరాదని, అలాగే



సైబర్ క్రైమ్ గురించి ప్రజలకు వివరించారు. సైబర్ నేరం జరిగిన 24 గంటల లోపులో 1930 నంబరుకు కాల్ చేసి ఫిర్యాదు చేస్తే, అటువంటి నేరాలను నివారించవచ్చని చెప్పారు. అలాగే మాదకద్రవ్యాలు (గంజాయి, డ్రగ్స్) వంటి వాటికి అలవాటు పడకూడదని ప్రజలకు సూచించారు. మరియు గుండాల గ్రామ ప్రజలు తప్పకుండా డ్రైవింగ్ లైసెన్స్ తీసుకోవలసిందని చెప్పడం జరిగింది. మరియు సెకండ్‌హ్యాండ్ బైక్‌లు (అన్ని పాత వాహనాలు) కొనుగోలు చేసేటప్పుడు సమస్యలు



ఎదురకూడదనే ఉద్దేశ్యంతో, సెకండ్‌హ్యాండ్ బైక్ కొనుకున్న వెంటనే మీ పేరును గ్రహణ/రిజిస్ట్రేషన్‌లో నమోదు చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఇచ్చోడ సీఐ బండారి రాజు అలాగే ఎస్ఐ వి.పురుషోత్తం,గుడిహట్నూర్ ఎస్ ఐ ఎల్. శ్రీకాంత్, నేరడిగొండ ఎస్ఐ ఇమ్రాన్, సిరికొండ ఎస్ఐ పూజ,ఇచ్చోడ సర్కిల్ పోలీస్ సిబ్బంది మరియు స్పెషల్ పార్టీ పోలీసులు పాల్గొన్నారు.

# సన్న బియ్యం సరఫరా సజావుగా జరగాలి ..అదనపు కలెక్టర్ శ్రీనివాస రెడ్డి

**-ఖమ్మం రూరల్ మండలం ముత్తగూడెం లో ఎం.ఎల్.ఎస్. పాయింట్ ను ప్రారంభించిన అదనపు కలెక్టర్**

(తెలంగాణ పత్రిక అక్టోబర్ 29 ఉమ్మడి ఖమ్మం జిల్లా బ్యూరో)

ఎం.ఎల్.ఎస్. పాయింట్ నుంచి రేషన్ షాపు లకు సన్న బియ్యం సరఫరా సజావుగా జరిగేలా చూడాలని అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి అన్నారు. అదనపు కలెక్టర్, ఖమ్మం రూరల్ మండలం ముత్తగూడెంలో బుధవారం ఎం.ఎల్.ఎస్. పాయింట్ ను ప్రారంభించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి మాట్లాడుతూ రేషన్ షాపులకు సన్న బియ్యం సరఫరా సకాలంలో పూర్తి చేసేందుకు ఏర్పాటు చేసిన ఎం.ఎల్.ఎస్. పాయింట్ లను పూర్తి



స్థాయిలో సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. ఖమ్మం రూరల్, తిరుమలాయపాలెం, చింతకాని మండలాలకు సంబంధించి బియ్యం పంపిణీ కి స్థానిక నర్తకి థియేటర్ వద్ద ఉన్న ఎంఎల్ఎ పాయింట్ ను ముత్తగూడెం కు తరలించి, బుధవారం



ప్రారంభించినట్లు అదనపు కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో పౌర సరఫరాల సంస్థ జిల్లా మేనేజర్ శ్రీలత, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# తుఫాను పట్ల అప్రమత్తంగా ఉండండి..ప్రణవ్..

**- ప్రజలందరూ జాగ్రత్తగా ఉండాలని ప్రణవ్ సూచన.**

**- ఐకెపి,ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో కొనుగోళ్లు త్వరితగతిన పూర్తి చేయాలని అధికారులకు ఆదేశాలు..**

హుజురాబాద్ అక్టోబర్ 29 (తెలంగాణ పత్రిక)

రాష్ట్రానికి మొంథా తుఫాను ప్రభావం మరో రెండు రోజులు ఉన్నదని వాతావరణ శాఖ హెచ్చరికల నేపథ్యంలో,చలి గాలుల తీవ్రత ఎక్కువగా ఉంటుందని దీని దృష్ట్యా హుజురాబాద్ నియోజకవర్గంలోని ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలని,ముఖ్యంగా ఇది వరి కోతల సమయం కాబట్టి పత్తి,వరి రైతులు



జాగ్రత్తగా ఉండాలని వాతావరణ శాఖ అధికారులు చెప్పే సూచనలను పాటించి జాగ్రత్తలు తీసుకోవాలని హుజరాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి వొడితల ప్రణవ్ ఒక ప్రకటన విడుదల చేశారు. ఈ మేరకు ధాన్యం కొనుగోలు విషయంలో త్వరితగతిన పూర్తి చేయాలని రైతులకు ఇబ్బంది కలగకుండా టార్పలిన్ కవర్లు అందించాలని మార్కెటింగ్ శాఖ అధికారులకు ఇప్పటికే ఆదేశాలు ఇచ్చామని తెలిపారు.

# అత్యవసర సమయాల్లో కంట్రోల్ రూమ్ టోల్ ఫ్రీ నెంబర్ 1077 ను సంప్రదించాలి

**-జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి**

**-భారీ వర్షాల నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలి**

**-కంట్రోల్ రూమ్ నెంబర్ పై పత్రికా ప్రకటన విడుదల చేసిన జిల్లా కలెక్టర్**

(తెలంగాణ పత్రిక అక్టోబర్ 29 ఉమ్మడి ఖమ్మం జిల్లా బ్యూరో)

తుఫాన్ నేపథ్యంలో ఖమ్మం జిల్లాలో భారీ వర్షాలు కురుస్తున్న దృష్ట్యా జిల్లా వ్యాప్తంగా ప్రజలు ఏదైనా అత్యవసర పరిస్థితులు, సమస్యలకు వెంటనే కంట్రోల్ రూమ్ టోల్ ఫ్రీ నెంబర్ 1077 కు కాల్ చేయాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి బుధవారం ఒక ప్రకటనలో కోరారు. వాతావరణ శాఖ సూచనల ప్రకారం బంగాళాఖాతంలో ఏర్పడిన మొంథా తుఫాన్ కారణంగా మన ఖమ్మం జిల్లాలో



అక్టోబర్ 29, 30 తేదీలలో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని అన్నారు. తుఫాన్ నేపథ్యంలో కలెక్టరేట్ లో కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేయడం జరిగిందని, వరద సహాయక చర్యలో భాగంగా జిల్లా వ్యాప్తంగా ప్రజలు ఏదైనా ప్రమాదాల్లో చిక్కుకుంటే వెంటనే కలెక్టరేట్ కంట్రోల్ రూమ్ టోల్ ఫ్రీ నెంబర్



1077 కు ఫోన్ చేయాలని అన్నారు. వరదలు, భారీ వర్షాలకు సంబంధించి ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు ఉన్న వెంటనే కంట్రోల్ రూమ్ టోల్ ఫ్రీ నెంబర్ 1077, సెల్ ఫోన్ నెంబర్ 9063211298 నెంబర్లకు ఫోన్ చేసి ఫిర్యాదు అందించాలని జిల్లా కలెక్టర్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

# పత్తిపాక ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు వైద్య పరీక్షలు

తెలంగాణ పత్రిక అక్టోబర్ 29 ధర్మారం

పెద్దపల్లి జిల్లా ధర్మారం మండలం పత్తిపాక ప్రాథమిక పాఠశాలలో బుధవారం విద్యార్థులకు రాష్ట్రీయ బాల స్వాస్త్య కార్యక్రమంలో భాగంగా వైద్య పరీక్షలు నిర్వహించి విద్యార్థులు సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలనీ, తగిన జాగ్రత్తలు తీసుకొని ఆరోగ్యం కాపాడుకోవాలని డాక్టర్లు అనిత, మల్లేష్ లు అన్నారు. సీజనల్ వ్యాధుల పట్ల అవగాహన కల్పించారు.విద్యార్థుల ఆహారపు అలవాట్లను అడిగి తెలుకున్నారు. విద్యార్థులు తీసుకునే ఆహారంలో పాలు,పండ్లు, కూరగాయలు ఎక్కువగా ఉండేలా చూసుకోవాలన్నారు.జెంక్ ఫుడ్ మానేయాలని అన్నారు. అలాగే చిన్న పిల్లలు సెల్ ఫోన్ ఎక్కువగా ఉపయోగించుట వలన వారికి కంటి చూపు సమస్యలు వచ్చే ప్రమాదముందని కావున విద్యార్థులు తక్కువగా ఉపయోగించటం మంచిదని అన్నారు. ఈ సందర్భంగా బలహీనంగా ఉన్న పిల్లలను గుర్తించి బి విటమిన్ మాత్రలు అందించారు. రక్తహీనత గల విద్యార్థులకు బ్లడ్ టెస్ట్ చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు నూతి మల్లన్న, రాష్ట్రీయ బాల స్వాస్త్య డాక్టర్లు అనిత, మల్లేష్,ఏ.ఎన్.ఎం సఫియా, ఫర్మాసిస్ట్ మమత సిబ్బంది పాఠశాల



ఉపాధ్యాయులు సిరిపురం సునిల్, క్లస్టర్ రిసోర్స్ పర్సన్ ఎదుల్ల ప్రేమ్ సాగర్, విద్యావాలంటీర్లు అరుణశ్రీ, స్రవంతి, విద్యార్థులు పాల్గొన్నారు.

# అధిక వర్షాల వల్ల పత్తి నష్టం



ఏన్కూర్ తెలంగాణ పత్రిక అక్టోబర్ 29:

ఏన్కూరు మండల ప్రాంతాల్లో పత్తి పంటకు ఇటీవల విపరీతమైన వర్షాలు కారణంగా భారీ నష్టం జరిగింది. పంట కోత దశలో ఉన్న పంటలు పూర్తిగా నీటిలో మునిగిపోయాయి మరియు దిగుబడి భారీగా పడిపోయింది.ముఖ్య నష్టాలు కాయలు పగిలి పోవడం, రంగు మారడం, వరుసగా వర్షాలతో పత్తి కాయలు పగిలి పోవడం తో తక్కువ దాణా, రంగు మారడం, పూత రాలిపోవడం జరుగుతోంది.దిగుబడి తగ్గడం.గత సంవత్సరం ఎకరాకు 10 క్వింటాళ్లు వచ్చి ఉండగా, ఈ ఏడాది 3%-%6 క్వింటాళ్లు మాత్రమే దిగుబడి అంచనాలు ఉన్నాయి.నష్టానికి గల ముఖ్య కారణాలు వరుస వర్షాలు పంట కోత సమయంలో రావడం కాయలు మచ్చలు, కాయలు మురిగి పోవడం, తేమ ఎక్కువగా ఉండడం పెట్టుబడి కూడా తిరిగి వచ్చిన పరిస్థితి లేదు, మండలం స్థాయిలోని గ్రామాల్లో ఎకరాలను దెబ్బతినడం. పత్తి పంట పైనే అత్యధిక ప్రభావం రైతులకు పరిష్కార సూచనలు ఇచ్చి తక్షణ క్రాప్ డామేజ్ సర్వే చేసి, రైతులకు నష్ట పూరణ అందించాలి.ప్రభుత్వ నష్ట పూరణ, క్రాప్ ఇన్సూరెన్సు మరింత పటిష్టంగా అమలు చేయాలి.ఈ పరిస్థితుల దృష్ట్యా, రైతులు తీవ్ర ఆందోళనలో ఉంటూ, పెట్టుబడులు కూడా తిరిగి రాకపోవడంతో ఆర్థికంగా నష్టపోతున్నారు. ప్రభుత్వం ఆదుకోవాలని రైతులు కోరుకుంటున్నారు.

# ఎత్తోండలో విద్యుత్ షాక్ తో ఒకరు మృతి.

తెలంగాణ పత్రిక అక్టోబర్ 29.



కోటగిరి మండలంలోని ఎత్తోండ గ్రామ పంచాయతీ కార్యాలయంలో కంప్యూటర్ ఆపరేటర్ గా పని చేస్తున్న తాళ్ల లలిత భర్త తాళ్ల శ్రీనివాస్ అనే వ్యక్తి ఇంటి ఆవరణలో ఇనుప మెట్లపై కూర్చోగా ప్రమాద శాత్తు విద్యుత్తు షాక్ తగిలి అక్కడికక్కడే మృతి చెందాడు. విద్యుత్ మీటర్ వైర్ తెగిపోవడంతో ఇనుప నిచ్చెన పై కూర్చున్న తాళ్ల శ్రీనివాస్ కరెంట్ షాక్ తగలడంతో అక్కడికక్కడే మృతి చెందాడు. మృతునికి భార్య ఇద్దరు పిల్లలు ఉన్నారు.

# వివాదాస్పదంగా బంజారా కాలనీ బందుల దొడ్డి ప్రభుత్వ స్థలం



తెలంగాణ పత్రిక దమ్మపేట అక్టోబర్ 29

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా దమ్మపేట మండలం దమ్మపేట బంజర కాలనీలో తరతరాలుగా వస్తున్న బందులు దొడ్డి ఉండేది. బందెల దొడ్డి కోలగొట్టి అక్కడ శ్రీరామనవమి అలాగే వినాయక చవితి జరుపుతూ వచ్చారు 10 సంవత్సరాలుగా అధికారులు పట్టించుకోకపోవడంతో అక్కడ రచ్చబండ గుడి లాగా కట్టి వాడుకుంటున్నారు అలాగే ఇప్పుడు మొత్తం ఫెన్సింగ్ ఏసి తాళాలేసి ప్రభుత్వ భూముల్లో వాళ్లు ఎవరిని కూడా రానేకుండా తాళం వేసేశారు అది మా అందరిదీ అంటే కాదు అది నేను కొనుక్కున్న అని అక్కడ కమిటీ సభ్యులు అన్నారు అందుకని ప్రభుత్వం తక్షణమే అట్లపై చర్య తీసుకొని బంజారా కాలనీలో అంగనవాడి అనే సెంటర్ ఇప్పుడు దాకా లేదు అది ప్రభుత్వ భూమి కాబట్టి మేము మా పిల్లల భవిష్యత్తు కోసం అక్కడ అంగన్వాడి సెంటర్ కావాలని కోరుకుంటున్నాం కావున ప్రభుత్వంలో అంగన్వాడి సెంటర్ కట్టాలని అక్కడున్న ప్రజలు నిర్ణయించుకున్నారు.

# ఉత్తమ ప్రణాళిక తోనే ఉత్తమ ఫలితాలు

**-నీట్ లో మెరిసిన వెంకట్రావుపేట గ్రామం విద్యార్థి.**

మల్లాపూర్ అక్టోబర్ 29 (తెలంగాణ పత్రిక)



మల్లాపూర్ మండలం వెంకట్రావుపేట్ గ్రామానికి చెందిన మామిడిపెల్లి శేఖర్ ఆర్ఎంపి కుమారుడు సాయి దిక్షిత్ ఇటీవల వెలువడిన ఫలితాల్లో ఉత్తమ ప్రదర్శన కనబరిచి నిజామాబాద్ వైద్య కళాశాలలో కన్వీనర్ కోటాలో ఉచితంగా సీటు సాధించడం జరిగింది. సాయి దీక్షిత్ మాట్లాడుతూ ప్రణాళిక బద్ధంగా చదివితే ఏమైనా సాధించొచ్చు అని తెలుపుతూ పేదలకు మెరుగైన వైద్యం అందించడమే నా లక్ష్యం అని తెలియజేశారు. ఇట్టి కార్యక్రమం లో గ్రామ ప్రజలు.యువకులు వివిధ నాయకులు సాయి దీక్షిత్ ను అభినందించారు.

తెలంగాణ పత్రిక
TELANGANA PATRIKA TELUGU DAILY
తెలుగు దిన పత్రిక
నిజం మా నిజన్



# జోగిపేట్ లో ఉర్స్ షరీఫ్ కవ్వళి కార్యక్రమానికి ప్రత్యేక ఆహ్వానం

-అదిలాబాద్ కాంగ్రెస్ సీనియర్ నాయకులు ఏలేటి అశ్విన్ రెడ్డి



బోథ్ నియోజకవర్గ ప్రతినిధి-తెలంగాణ పత్రిక-అక్టోబర్ 29 :-




అదిలాబాద్ జిల్లా ఇచ్చోడ మండలంలోని జోగిపేట్ లో నవంబర్ 01 తేది నా జరిగే ఉర్స్ షరీఫ్ జోగిపేట్ కవ్వళి కార్యక్రమానికి జోగిపెట్ గ్రామ ప్రజలు అదిలాబాద్ కాంగ్రెస్ సీనియర్ నాయకులు ఏలేటి అశ్విన్ రెడ్డి ని ప్రత్యేకంగా ఆహ్వానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో జోగిపేట్ గ్రామ పెద్దలు సదర్ ఇస్మాయిల్ , రంజాన్ , షేక్ , ఇర్ఫాన్, ఇచ్చోడ మండల కాంగ్రెస్ ఉపాధ్యక్షులు శివకుమార్ , తాజా మాజీ కుమారి ఉప సర్పంచ్ నరేష్ రెడ్డి, కిషన్ , రామ్ లక్ష్మణ్ గౌడ్, సాయి ఇతరులు మండలాల సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# బోధన్ మున్సిపాలిటీకి అర్బన్ డెవలప్మెంట్ నిధులు విడుదల చేసిన కేంద్ర ప్రభుత్వ



తెలంగాణ దినపత్రిక : అక్టోబర్ 29.

బోధన్ మున్సిపాలిటీ కి కేంద్ర ప్రభుత్వ పథకమైన అర్బన్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ డెవలప్మెంట్ ఫండ్ నుండి 18.7 కోట్లు అండర్ గ్రౌండ్ డ్రైనేజీ డ్రింకింగ్ వాటర్ అభివృద్ధి పనుల కొరకు నిధులు ఇచ్చినందుకు. బోధన్ పట్టణంలో బుధవారం రోజున బిజెపి పట్టణ శాఖ ఆధ్వర్యంలో అంబేద్కర్ చౌరస్తాలో దేశ ప్రధాని గౌరవనీయులు నరేంద్ర మోడీ కి ఇందూర్ పార్లమెంట్ సభ్యులు ధర్మపురి అరవింద్ కు స్థానిక బిజెపి నేతలు ధన్యవాదాలు తెలుపు కుంటూ చిత్రపటానికి పాలాభిషేకం కార్యక్రమం నిర్వహించడం జరిగింది బోధన్ పట్టణ బిజెపి అధ్యక్షుడు పసుపులేటి గోపి కిషన్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వము తెలంగాణ అభివృద్ధికి ఎంతో కట్టుబడి ఉంది పేద ప్రజల కోసం రేషన్ బియ్యం ఉచితం గా ఇవ్వడం అలాగే చిన్న వ్యాపారుల కొరకు ముద్ర లోన్ పథకము సహకారం అందిస్తూ వ్యాపా రస్తులకు జీఎస్టీ తగ్గించి పేద ప్రజలకు ఎంతో ఊరట కలిగించి ఘనత దేశ ప్రధాని నరేంద్ర మోడీ ఇందూర్ పార్లమెంట్ సభ్యులు ధర్మపురి అరవింద్ చొరవతో నిజమాబాద్ అభివృద్ధి పరుగులు తీయడంలో ధర్మపురి అరవింద్ కృషి ఎంతో ఉన్నదని అన్నారు. మాధవ నగర్, అర్సపల్లి ఫ్లైఓవర్ బ్రిడ్జిలు, రోడ్లు, కేంద్రీయ విద్యాల యాలు, నవోదయ స్కూల్స్ ఇలా జిల్లాలో ప్రజలకు ఉపయోగపడే అభివృద్ధి పనులు సాధించడంలో అరవింద్ అన్నకి సాటి ఎవరు రాలేరని పసుపులేటి గోపి కిషన్ కొనియాడారు. ఈ కార్య క్రమంలో మున్సిపల్ మాజీ కౌన్సిలర్ వినోద్, పేరుక వెంకటేష్,కిసాన్ మోర్చా అధ్యక్షుడు ఏశాల సూరి, కోశాధికారి పప్పుల వేణు, కార్యదర్శి దేవకట్ట శివ, స్వప్ని ల్, చరణ్ , పాండవుల భూమన్న, రాజు, పడాల శ్రీను, కిరణ్, కళ్యాణ్, ప్రవీణ్, శివ, చిన్న, అనిల్ బిజెపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# వర్షంలో ఆగని సహాయం

-యాచకుల ఆకలి తీర్చడమే మా కర్తవ్యం

-జె పి ఆర్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు,ఇడుపుల రాజు



కొత్తగూడెం ఆర్ సి అక్టోబర్ 29 (తెలంగాణ పత్రిక )

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా జూలూరుపాడు , కొత్తగూడెం,పాల్వంచ పరిసర ప్రాంతాలలో నివసిస్తున్న యాచకులకు జెపిఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో భోజనం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఫౌండేషన్ వ్యవస్థాపకులు ఇడుపుల రాజు మాట్లాడుతూ వర్షం ఎక్కువగా పడటం వల్ల బస్టాండ్ రైల్వే స్టేషన్ లో ఆకలితో అలమటిస్తున్న యాచకులకు ఆకలి తీర్చాలని సదుద్దేశంతో ఈ కార్యక్రమాన్ని చేపట్టినట్లు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# హలో దళితుడా ఛలో హైదరాబాద్ దళితుల ఆత్మగౌరవ ప్రదర్శనను విజయవంతం చేద్దాం

-ఎమ్మార్పీఎస్ మండల ప్రధాన కార్యదర్శి శనిగరపు నరేష్ వర్మ

గంభీరావుపేట తెలంగాణ పత్రిక అక్టోబర్ 29

రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండలం ఎమ్మార్పీఎస్ మండల ప్రధాన కార్యదర్శి శనిగరపు నరేష్ వర్మ పత్రిక ప్రకటన ద్వారా తెలియజేస్తూ అక్టోబర్ 6న సుప్రీం కోర్టులో చీఫ్ జస్టిస్ బిఆర్ గవాయిపై జరిగిన దాడిని తీవ్రంగా కండిస్తున్నాం ఈదేశ అత్యున్నత న్యాయవేవస్థలో దాడి జరిగి 25 రోజులు గడిచిన న్యాయస్థానం కేంద్ర మానవ హక్కుల కమిషన్ సుమోటోగా తీసుకొని ఎందుకు కేసు చేసి నిందితుడు రాకేష్ కిషోర్ ను అరెస్ట్ చెయ్యలేదు ఇది ముమ్మాటికీ బిఆర్ గవాయి దళితుడు కావడమేన సుప్రీం కోర్టులోనే న్యాయమూర్తుల పై దాడి జరిగితే ఈ దేశంలో దళితులకు రక్షణ ఎక్కడ ఉన్నదో భారత ప్రభుత్వం ఒక్కసారి ఆత్మ పరిశీలన చేసుకోవాలి బిఆర్ గవాయి పై జరిగిన దాడి భారత రాజ్యాంగం యావత్తు దళితుల ఆత్మ గౌరవం



మీద జరిగిన దాడిగా భావిస్తున్నాం పద్మ శ్రీ మంద కృష్ణ మాదిగ డిమాండ్ ప్రకారం వెంటనే భారత అత్యున్నత న్యాయస్థానం కేంద్ర మానవ హక్కుల కమిషన్ సుమోటోగా తీసుకొని నిందితుడు రాకేష్ కిషోర్ ను వెంటనే అరెస్ట్ చెయ్యాలి దాడి చేసింది ఎంత పెద్ద వేవస్థ అయిన లేదా వ్యక్తి అయిన మేము భయపడేది లేదు మాకు ఆత్మగౌరవం కంటే ఇంకేది ముఖ్యం కాదు భవిష్యత్తులో దళితుల పై ఇలాంటి దాడులు మళ్ళీ జరుగకుండా బిఆర్ గవాయి పై దాడి చేసిన నిందితుడు రాకేష్ కిషోర్ ను చట్ట పరంగా శిక్షించాలని భారతదేశం మొత్తం హైదరాబాద్ వైపు చూసేలా పద్మ శ్రీ మంద కృష్ణ మాదిగ నాయకత్వం లో నవంబర్ 1న జరిగే దళితుల ఆత్మగౌరవ నిరసన ప్రదర్శన ను విజవంతం చెయ్యడానికి గంభీరావుపేట మండలంలోని అన్ని గ్రామాల నుండి దళిత నాయకులు,రాజ్యాంగం రక్షణ కోరుకునేవారు,ప్రజాస్వామికులు ఎమ్మార్పీఎస్, విహెచ్పిఎస్ ఎంఎస్పి నాయకులు అధిక సంఖ్యలో పాల్గొనాలని ఇట్టి కార్యక్రమం ను విజయవంతం చెయ్యాలని విజ్ఞప్తి చేస్తున్నాను.

# భారీ వర్షాల నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

-పాలేరు నియోజకవర్గ ఆత్మ కమిటీ చైర్మన్ చావా శివరామకృష్ణ విజ్ఞప్తి.

(తెలంగాణ పత్రిక అక్టోబర్ 29 ఉమ్మడి ఖమ్మం జిల్లా బ్యూరో)

బంగాళాఖాతంలో ఏర్పడిన 'మొంథా' తుఫాన్ ప్రభావంతో ఖమ్మం జిల్లా మరియు పాలేరు నియోజకవర్గంలో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉండటంతో ప్రజలు అత్యంత అప్రమత్తంగా ఉండాలని పాలేరు ఆత్మ కమిటీ చైర్మన్ చావా శివరామకృష్ణ ఒక ప్రకటనలో విజ్ఞప్తి చేశారు. వాతావరణ శాఖ తాజా అంచనాల ప్రకారం అక్టోబర్ 29, 30 తేదీలలో జిల్లాలో విస్తారంగా వర్షాలు కురిసే అవకాశం ఉందని ఆయన పేర్కొన్నారు. వర్షాల తీవ్రత దృష్ట్యా ప్రజలు అజాగ్రత్తగా బయట తిరగరాదని, జలాశయాలు, చెరువులు, వాగులు, వంకల పరిసర ప్రాంతాలకు వెళ్లకూడదని



సూచించారు."ప్రజల భద్రత మాకెప్పుడూ ప్రధాన ప్రాధాన్యత. వర్షాలు ఎంత తీవ్రంగా ఉన్నా ప్రభుత్వ సూచనలు, అధికారుల హెచ్చరికలను ఖచ్చితంగా పాటించాలి. నీటి వనరుల సమీపంలో నివసించే కుటుంబాలు ముందస్తు చర్యలు తీసుకోవాలి. చిన్న పిల్లలు, వృద్ధులు ముఖ్యంగా జాగ్రత్తలు తీసుకోవాలి" చావా శివరామకృష్ణ పిలుపునిచ్చారు. జాగ్రత్త సూచనలు: వాగులు, వంకల దాటే రహదారులపై ప్రయాణాలు చేయకండి. మత్స్యకారులు చేపల వేటకు వెళ్లకుండా ఉండండి. అత్యవసర పరిస్థితులు తప్ప ఇళ్ల నుండి బయటకు రావొద్దు.విద్యుత్ తీగలు, పగిలిన స్తంభాలు, నీటి ప్రవాహాలు ఉన్న ప్రదేశాలకు దూరంగా ఉండండి. కాంగ్రెస్ పార్టీ కార్యచరణలు వర్షాల సమయంలో: వర్షాల కారణంగా ఎక్కడైనా అత్యవసర పరిస్థితులు తలెత్తితే, స్థానిక కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు వెంటనే సహాయక చర్యలకు సిద్ధంగా ఉండాలని శివరామకృష్ణ సూచించారు. గ్రామాలు, పట్టణాల్లో ప్రజలకు హెచ్చరికలు, జాగ్రత్తలపై అవగాహన కల్పించాలన్నారు.

# ఐక్యత పాదయాత్ర వాల్ పోస్టర్ ఆవిష్కరణ

-జిల్లా కలెక్టర్ హరి చందన దాసరి

-ఐక్యత పాదయాత్రలో యువత విరివిగా పాల్గొనాలి.

సికింద్రాబాద్/కంటోన్మెంట్/ తెలంగాణ పత్రిక అక్టోబర్ 29:

సర్దార్ వల్లభాయ్ పటేల్ 150వ జయంతి ఉత్సవ వేడుకలు నేపథ్యంలో ఐక్యత పాదయాత్ర (యూనిటీ మార్చ్) చేపట్టనున్నట్లు జిల్లా కలెక్టర్ హరిచందన దాసరి అన్నారు. బుధవారం కలెక్టరేట్ లోని తన చాంబర్లో సర్దార్ వల్లభాయ్ పటేల్ 150వ జయంతి ఉత్సవ వేడుకలు నేపథ్యంలో జిల్లాలోని ఐక్యత పాదయాత్ర నిర్వహణ సందర్భంగా మీడియా సమావేశం ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వ సమన్వయ సహకారంతో కేంద్ర యువజన వ్యవహారాలు,క్రీడ మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో సర్దార్ వల్లభాయ్ పటేల్ 150వ జయంతి ఉత్సవాల వేడుకలను అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టనున్నట్లు తెలిపారు. యువత భాగస్వామ్యం అలాగే భవిష్యత్ తరాలకు స్ఫూర్తిదాయకంగా నిలిచే విధంగా ప్రణాళికలు







సిద్ధం చేయనున్నట్లు తెలిపారు. అలాగే త్వరలో ఐక్యత పాదయాత్రలు ( యూనిటీ మార్చ్ ) కార్యక్రమంలో జిల్లాలోని యువత ఎక్కువగా పాల్గొనేలా చూడాలని సంబంధిత అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలోఎన్ఎస్ఎస్, ఎన్సిసి శాఖలు అలాగే స్వచ్ఛంద సంస్థలు విరివిగా పాల్గొనాలని సూచించారు.జాతీయ సమైక్యతను ప్రోత్సహించడానికి కేంద్ర యువజన సర్వీసులు,క్రీడ మంత్రిత్వ శాఖ అనేక కార్యక్రమాలు నిర్వహిస్తుందని అన్నారు. జయంతి నేపథ్యంలో అక్టోబర్ 10 నుంచి నవంబర్ రెండు వరకు జాతీయ స్థాయిలో వ్యాసరచన,లఘు చిత్రాల పోటీలు, క్విజ్ పోటీలు mybharath.gov.In వెబ్సైట్ ద్వారా నిర్వహించడం జరుగు తుందని తదుపరి డిసెంబర్ మొదటి వారం లేదా రెండవ వారంలలో బహుమతులు ప్రధానం ఉంటుందని యువత ఎక్కువ సంఖ్యలో పాల్గొని అన్నారు.పోటీలలో పాల్గొనే అభ్యర్థులు 15 సంవత్సరాల నుండి 29 సంవత్సరాల లోపు వారు పాల్గొనాలని తెలిపారు.అనంతరం ఐక్యతపాదయాత్ర వాల్ పోస్టర్ ను కలెక్టర్ ఆవిష్కరించారు. మీడియా సమావేశంలో డిస్టిక్ యూత్ వెల్ఫేర్ ఆఫీసర్ కుష్బూ గుప్తా, జిల్లా యువజన క్రీడల అధికారి సుధాకర్,యూత్ ఆఫీసర్ సైదా,సిబ్బంది తదితరులు పాల్గొన్నారు..

## ఖమ్మంపల్లి గ్రామ శివారులోకి రాగానే తృటిలో పెను ప్రమాదం తప్పిందని స్థానికులు, ప్రయాణికులు ఆవేదన వ్యక్తం చేశారు

అందోల్ ప్రతినిధి అక్టోబర్ : 29 ( తెలంగాణ పత్రిక )

1స్కూల్ విద్యార్థులకు తప్పిన పెను ప్రమాదం

2కాంగ్రెస్ ప్రభుత్వ తీరుపై ఆగ్రహం ఆర్టీసీ బస్సులో ప్రయాణం భద్రమని గొప్పలు చెబుతున్న కాంగ్రెస్ ప్రభుత్వం 3బస్సులు రాకపోకలు సాగించేందుకు రోడ్లు సైతం అంతే ముఖ్యమని ఎందుకు చెప్పడం లేదని మండల వాసులు కాంగ్రెస్ ప్రభుత్వ తీరుపై తీవ్రంగా మండిపడుతున్నారు బుధవారం మునిపల్లి మండలంలోని బోడపల్లి, చిన్నచెల్మడ, ఖమ్మంపల్లి గ్రామాల మీదుగా మండల కేంద్రమైన మునిపల్లికి వెళ్లే ఆర్టీసీ బస్సుకు ఖమ్మంపల్లి గ్రామ శివారులోకి రాగానే తృటిలో పెను ప్రమాదం తప్పిందని స్థానికులు, ప్రయాణికులు ఆవేదన వ్యక్తం చేశారు ఈ సందర్భంగా ప్రజలు ప్రయాణికులు మాట్లాడుతూ.. ఖమ్మంపల్లి-మునిపల్లి రోడ్డు పనులు ప్రారంభించి నెలలు గడుస్తున్నప్పటికీ రోడ్డు నిర్మాణ పనులు పూర్తి కాకపోవడంతోనే ప్రమాదాలు చోటు



చేసుకుంటున్నాయని స్థానికులు ప్రభుత్వ తీరుపై మండిపడుతున్నారు. బోడపల్లి, చిన్నచెల్మడ, ఖమ్మంపల్లి గ్రామాల నుంచి స్కూల్ విద్యార్థులు, ప్రజలు ఆర్టీసీ బస్సులో ప్రయాణం చేస్తున్న క్రమంలో ఖమ్మంపల్లి-మునిపల్లి మధ్య రోడ్డు బాగాలేకపోవడంతో బస్సు అదుపు తప్పి గుంతలోకి దూసుకుపోయినట్లు స్థానికులు తెలిపారు. డ్రైవర్ అప్రమత్తమై బస్సును కంట్రోల్ చేయడంతో ప్రయాణికులు బస్సు నుండి దిగి ప్రైవేట్ వాహనాల్లో వారి వారి గమ్యాలకు వెళ్లిపోయారు.

**ఆగస్టు 22న మంత్రి చేత పనులు ప్రారంభం అయినా**

రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ మునిపల్లి- ఖమ్మంపల్లి గ్రామానికి నూతన రోడ్డు నిర్మాణం కోసం ఆగస్టు 22న పనులు ప్రారంభించారు. పనులు ప్రారంభానికి పరిమితమైనవి తప్ప పనులు ప్రారంభం కాలేదు. సంబంధిత అధికారులు నిర్లక్ష్యమా ప్రభుత్వం నిర్లక్ష్యమా రోడ్డు నిర్మాణ పనులు మాత్రం ఎక్కడ వేసిన గొంగడి అక్కడే అన్నట్టు దర్శనమిస్తున్నాయి. మంత్రి దామోదర్ రాజనర్సింహ ప్రత్యేక చొరవ తీసుకొని మండలంలోని గ్రామాలకు మెరుగైన రోడ్డు సౌకర్యం కల్పించేందుకు నూతన రోడ్డు నిర్మాణాలు నిర్మించేలా ప్రత్యేక చర్యలు తీసుకోవాలని మండల వాసులు మంత్రిని కోరుతున్నారు.

# ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలను వేగవంతం చేయాలని కాంగ్రెస్ ఇన్చార్జ్ సూచన

వాంకిడి, అక్టోబర్ 29 (తెలంగాణ పత్రిక): -

వాంకిడి మండలం జైత్పూర్ గ్రామపంచాయతీలో మంజూరైన ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలను కాంగ్రెస్ పార్టీ ఆసిఫాబాద్ నియోజకవర్గ ఇన్చార్జ్ అజ్మీర్ శామ్ నాయక్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన లబ్ధిదారులు ఇళ్ల నిర్మాణాలను త్వరితగతిన పూర్తి చేయాలని సూచించారు. ప్రభుత్వ పథకాలను అర్హులు సమర్థంగా వినియోగించుకోవాలని పిలుపునిచ్చారు. వాంకిడి మండల ఎంపిడిఓ జ్యోత్స్న పాటిల్, మండల కాంగ్రెస్ యువనేత దీపక్ ముండే, మాజీ ఉప సర్పంచ్ సెల్వట్కర్ పెంటు, నాయకులు విలాస్, హంసరాజ్, గ్రామ కార్యదర్శి, లబ్ధిదారులు, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.



# పాల్వంచ సొసైటీ ద్వారా 5 ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు

**-సొసైటీ అధ్యక్షులు డీసీఎంఎస్ మాజీ చైర్మన్ కొత్వాల**

**కొత్తగూడెం ఆర్ సి అక్టోబర్ 29 (తెలంగాణ పత్రిక)**





భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, పాల్వంచ కో-ఆపరేటివ్ సొసైటీ ద్వారా మండలం పరిధిలో,5 ధాన్యం కొనుగోలు కేంద్రాలు, ఏర్పాటు చేసి,ప్రభుత్వ మద్దతు ధరకు రైతుల వద్ద నుండి ధాన్యం కొనుగోలు చేయనున్నామని పాల్వంచ సొసైటీ అధ్యక్షులు డీసీఎంఎస్ మాజీ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు, అన్నారు.పాల్వంచ సహకార సంఘం కార్యాలయంలో బుధవారం కొనుగోలు కేంద్రాల నిర్వహకులు,వ్యవసాయ శాఖ అధికారుల సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా,కొత్వాల, మాట్లాడుతూ మండల పరిధిలోని రెడ్డిగూడెం(ప్రభాత్ నగర్),కారేగట్టు,సోముల గూడెం, నాగారం,మున్సిపాలిటీ పరిధిలోని పేటచెరువులి,ప్రాంతాల్లో ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయనున్నామని అన్నారు.ఈ సంవత్సరం వరి ధాన్యం సాధారణ రకం 2,369రూ//,ఏ గ్రేడ్ రకం 2,389రూ//ప్రభుత్వ మద్దతు ధర ప్రకటించింది అన్నారు.సన్నరకం దాన్యానికి క్వింటాలకు 500రూ//బోనస్ ఇవ్వనున్నామని రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని,కొత్వాల, అన్నారు. పాల్వంచ సొసైటీ కార్యదర్శి లక్ష్మీనారాయణ(శ్రీను)బూర్గంపాడు సొసైటీకి బదిలీ, పాల్వంచ సొసైటీలో కార్యదర్శిగా(సీఈవో) గా పనిచేస్తున్న,జి లక్ష్మీనారాయణ (శ్రీను),బూర్గంపాడు సొసైటీ కి బదిలీ అయ్యారు.పాల్వంచ నూతన కార్యదర్శిగా,బత్తిన వెంకటప్రసాద్, బుధవారం బాధ్యతలు తీసుకున్నారు.ఈ సందర్భంగా,కొత్వాల, తో పాటు పాలకవర్గం సభ్యులు సిబ్బంది,లక్ష్మీనారాయణ,ను శాలువా బోకేలతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో సొసైటీ వైస్ చైర్మన్ కాంపెల్లి కనకేష్,డైరెక్టర్లు బుడగం రామమోహనరావు, కనగాల నారాయణరావు,చౌగాని పాపారావు,సామా జనార్ధన రెడ్డి, జరభన సీతారాం బాబు,భూక్య కిషన్,ఎర్రంశెట్టి మధుసూదన్ రావు, కార్యదర్శులు బివి ప్రసాద్,జి లక్ష్మీనారాయణ,ఏ ఈ ఓ అణురిక, కొనుగోలు కేంద్రాల నిర్వహకులు, వ్యవసాయ శాఖ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# తరోడ బీసీ జేఏసీ కమిటీ ఎన్నిక



**ముధోల్:29అక్టోబర్(తెలంగాణ పత్రిక)**

మండలంలోని తరోడ బీసీ జేఏసీ కమిటీని ఏకగ్రీవంగా బుధవారం ఎన్నుకున్నారు. గౌరవ అధ్యక్షులుగా కే. మాధవరావు పటేల్, అధ్యక్షులుగా లక్ష్మణ్, ఉపాధ్యక్షులుగా బింగివార్ శేఖర్, ప్రధాన కార్యదర్శిగా శీలం హన్మండ్లు, కార్యదర్శిగా దిలీప్ సహకార్యదర్శిగా రాములు, కోశాధికారిగా గణేష్, సలహాదారులుగా రాజా గౌడ్,మోహన్ లను ఎన్నుకున్నారు. దీంతో నూతనంగా ఎన్నుకున్న సభ్యులను ఘనంగా శాలువాతో సన్మానించారు. అనంతరం సభ్యులు మాట్లాడుతూ మండల కేంద్రమైన ముధోల్ తోపాటు మండలంలోని ఆయా గ్రామాల్లో బీసీ జేఏసీ కమిటీ ఎన్నుకొని బీసీల ఐక్యతకు గ్రామాల వారీగా పోరాటం ఉద్యమించాలని వారు కోరారు.

# ప్రజల సౌకర్యార్థం క్యాన్సర్ స్క్రీనింగ్ శిబిరం

**-అశ్వారావుపేట నియోజకవర్గ ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి అని ఎమ్మెల్యే జారె పిలుపు**

**తెలంగాణ పత్రిక/దమ్మపేట (అక్టోబర్ 29):**

అశ్వారావుపేట నియోజకవర్గ ప్రజల సౌకర్యార్థం కొరకు గండుగులపల్లి గ్రామంలో గల ప్రాథమిక పాఠశాలలో గురువారం ఉదయం 9 గం నుండి సాయంత్రం 3 గంటల వరకు బసవతారకం ఇండో-అమెరికన్ క్యాన్సర్ హాస్పిటల్ - రీసెర్చ్ సెంటర్ వారి ఉచిత క్యాన్సర్ స్క్రీనింగ్ శిబిరం ఏర్పాటు చేయనున్నారు అని ఎమ్మెల్యే జారె తెలియజేశారు. ఈ అవకాశాన్ని నియోజకవర్గ ప్రజలు వినియోగించుకోవాలి అని ఒక ప్రకటనలో తెలియజేశారు. ఈ మెడికల్ క్యాంపు కు తప్పనిసరిగా




రావలసినవారు **-30 ఏళ్ల పైబడిన మహిళలు -పొగాకు, మద్యం సేవించే వారు -కుటుంబం లో క్యాన్సర్ చరిత్ర ఉన్న వారు. -శరీరంలో క్యాన్సర్ లక్షణాలు అని అనుమానంగా ఉన్నవారు.** ప్రస్తుత రోజుల్లో క్యాన్సర్ మహమ్మారి విస్తరిస్తున్న నేపథ్యంలో ప్రతీ ఒక్కరూ ముందు జాగ్రత్తగా ఈ శిబిరంలో పాల్గొని పెరుగుతున్న క్యాన్సర్ ముప్పుని ఎదుర్కోవడానికి సన్నద్ధం కావలసిన అవసరం ఉందని ఈ సందర్భంగా ప్రజలకు పిలుపునిచ్చారు.

# సెంట్రింగ్ యూనిట్ శిక్షణను సద్వినియోగం చేసుకుని మహిళలకు ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణంలో మొదటి ప్రధానేత కల్పిస్తాం

**-జిల్లా డిఆర్డిఓ రాథోడ్ రవీందర్.**

**అక్టోబర్ 29 (తెలంగాణ పత్రిక)**





సెంట్రింగ్ యూనిట్ శిక్షణను సద్వినియోగం చేసుకునే మహిళలకు వారి కుటుంబ సభ్యులకు ఇంద్రమ్మ ఇల్లు నిర్మాణంలో మొదటి ప్రధాన్యత కల్పిస్తామని ఆదిలాబాద్ జిల్లా డిఆర్డిఓ రాథోడ్ రవీందర్ అన్నారు. ఆదిలాబాద్ జిల్లా గ్రామీణ పేదరిక నిర్మూలన సంస్థ ఆధ్వర్యంలో నేషనల్ అకాడమీ ఆఫ్ కన్స్ట్రక్షన్ వారిచే స్వయం సహాయక సంఘ సభ్యులు వారి కుటుంబ సభ్యులకు ఆరు రోజుల శిక్షణలో కార్యక్రమంలో భాగంగా ఆదిలాబాద్ జిల్లా కేంద్రంలోని టీటీడీసీలో మంగళవారం రెండవ రోజు శిక్షణ కార్యక్రమానికి. ముఖ్య అతిథిగా హాజరైన డి ఆర్ డి ఓ రాథోడ్ రవీందర్ మాట్లాడుతూ. శిక్షణకు హాజరైన మహిళా సంఘ సభ్యులు వారి కుటుంబ సభ్యులు ఈ శిక్షణను సద్వినియోగం చేసుకోవడం ఒక అదృష్టంగా భావించాలని. ఈ శిక్షణను సక్రమంగా వినియోగించుకుంటే రాబోయే మూడు సంవత్సరాలు ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణంతో మంచి ఉపాధి అవకాశాలు పొందవచ్చని అన్నారు. సెంట్రింగ్ నిర్మాణం కోసం కావలసిన సామాగ్రి ముడి సరుకుల కోసం బ్యాంకు స్త్రీనిధి మండల సమాఖ్య పీఎంఈజీపి పథకాల కింద ఆర్థిక సహాయం అందించడానికి తన వంతు సహాయ సహకారాలు అందిస్తామని శిక్షణకు హాజరైన స్వయం సహాయక సంఘ సభ్యులకు వారి కుటుంబ సభ్యులకు. భరోసా ఇచ్చారు. జిల్లాలోని ప్రతి ఎంపీడీవోకు శిక్షణ పొందిన వారి యొక్క వివరాలను అన్ని మండలాల ఎంపీడీవోలకు పంపించి నేషనల్ అకాడమీ ఆఫ్ కన్స్ట్రక్షన్ సంస్థ ద్వారా శిక్షణ పొందిన స్వయం సహాయక సంఘ సభ్యులకు వారి కుటుంబ సభ్యులకు ఇందిరమ్మ ఇల్లు నిర్మాణంలో మొదటి ప్రాధాన్యత కల్పించడానికి ఒక సరుకులర్ జారీ చేస్తామని అన్నారు. సెంట్రింగ్ యూనిట్ శిక్షణను నేషనల్ కాంట్రాక్షన్ ఆఫ్ అకాడమీ ట్రేట్కనర్ పి మహేష్ శిక్షణకు హాజరైన మహిళలకు వారి కుటుంబ సభ్యులకు సెంట్రింగ్ నిర్మాణ పనులలో ఇన్ని రకాల సెంట్రింగ్ ఉంటుంది వాటిని ఏ విధంగా వాడాలి నాణ్యత ప్రమాణాలు ఎలా పాటించాలి. వివరించారు. శిక్షణకు హాజరైన వారి యొక్క సందేహాలను నివృత్తి చేస్తూ ప్రతి ఒక్క విషయాన్ని స్పష్టంగా శిక్షణ శిక్షకులకు వివరించారు. అనంతరం ఈ శిక్షణకు తీసుకుంటున్న మహిళలకు వారి కుటుంబ సభ్యులకు సెంట్రింగ్ నిర్మాణం సమయంలో భద్రత కోసం కావలసిన హెల్మెట్ డ్రెస్ సామాగ్రి భద్రపరచడానికి కావలసినటువంటి బ్యాగ్ ని టూల్స్ ని ఆర్ డి ఓ రాథోడ్ రవీందర్. న్యాక్ అసిస్టెంట్ డైరెక్టర్ పి స్వప్న రాణి చేతుల మీదుగా శిక్షణకు హాజరైన వారికి అందజేశారు. అనంతరం శిక్షణ తీసుకుంటున్న వారితో ఫోటో తీసుకున్నారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ డిఆర్డిఓ జాదవ గోవిందరావు నాన్ ఫామ్ డిపిఎం వెంకట్ సాయి ప్రసాద్ ఫామ్ ఏపిఎం రా పెల్లి స్వామి ఎస్విఈపి ఏపీఎంలు మాధవ్ రావు పవర్ గణేష్ న్యాక్ సిబ్బంది రామ్ నారాయణ రమేష్ దీపక్ శిక్షకులు తదితరులు పాల్గొన్నారు.

# శ్రీనన్న జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించిన కాంగ్రెస్ నాయకులు



**(తెలంగాణ పత్రిక అక్టోబర్ 29 ఉమ్మడి ఖమ్మం జిల్లా బ్యూరో)**

అప్పలనరసింహపురం గ్రామం, నేలకొండపల్లి మండలం పరిధిలో గ్రామ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో శ్రీనన్న జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ జానకిరామయ్య ప్రధాన అతిథిగా పాల్గొన్నారు. అలాగే శ్యామ్ లీగల్ అసోసియేట్స్ న్యాయవాది ఉపేందర్, మాజీ సర్పంచులు భూషయ్య, నగేశ్, యూత్ కాంగ్రెస్ నాయకులు స్వామి, కృష్ణ, రాంబాబు తదితరులు పాల్గొని శుభాకాంక్షలు తెలిపారు. గ్రామ కాంగ్రెస్ నాయకులు ఈ సందర్భంగా శ్రీనన్న సేవా కార్యక్రమాలను ప్రశంసిస్తూ, ఆయనకు దీర్ఘాయుష్మాన్భవ శుభాకాంక్షలు తెలియజేశారు.

# నేడు ఎస్ఎఫ్ఐ కళాశాలల బందుకు డివైఎఫ్ఐ మద్దతు




**వాంకిడి/ ఆసిఫాబాద్,అక్టోబర్ 29 (తెలంగాణ పత్రిక):-**

రాష్ట్రవ్యాప్తంగా ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో నేడు జరగబోయే కళాశాలల బందుకు డివైఎఫ్ఐ మద్దతు ప్రకటించింది. డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి గొడిసెల కార్తీక్ మాట్లాడుతూ, రాష్ట్రంలో ఇంటర్, డిగ్రీ, పీజీ విద్యార్థులకు పెండింగ్ లో ఉన్న రూ.1200 కోట్ల ఫీజు రీయింబర్స్ మెంట్, స్కాలర్షిప్‌లను ప్రభుత్వం వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఫీజులు అందక పేద విద్యార్థులు చదువును కొనసాగించలేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. గత ప్రభుత్వం నుండి ఇప్పటివరకు ఫీజు రీయింబర్స్‌మెంట్ నిలిచిపోవడం బాధాకరమని అన్నారు. విద్యార్థుల సర్టిఫికెట్ల కోసం ప్రైవేట్ ఇంటర్ మరియు డిగ్రీ కళాశాలల ప్రిన్సిపల్స్ విద్యార్థులను ఇబ్బంది పెడుతున్నారని పేర్కొన్నారు. ఈ సమస్య పరిష్కారం వరకు ఉద్యమం కొనసాగిస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు గెడం టికానంద్, సహాయ కార్యదర్శి దుర్గం రాజ్‌కుమార్ ఉన్నారు.

# సింగరేణి కొత్తగూడెం ఏరియాలోని జిఎం ఆఫీస్ నందు, యాజమాన్యంతో జరిగిన స్ట్రక్చర్ కమిటీ మీటింగ్లో పాల్గొన్న

**-ఐఎన్టియుసి వైస్ ప్రెసిడెంట్ ఎండి రజాక్,మరియు స్ట్రక్చర్ కమిటీ మెంబర్స్**

**కొత్తగూడెం ఆర్ సి అక్టోబర్ 29 (తెలంగాణ పత్రిక)**



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, సింగరేణి:- సింగరేణి కొత్తగూడెం ఏరియా జిఎం ఆఫీస్ నందు, యాజమాన్యంతో జరిగిన స్ట్రక్చర్ మీటింగ్లో కొత్తగూడెం ఏరియా వైస్ ప్రెసిడెంట్ ఎండి రజాక్ పాల్గొని మాట్లాడుతూ,ఐఎన్ టియుసి ట్రేడ్ యూనియన్ ద్వారా ప్రతిపాదించిన అంశాలు. సత్తుపల్లి డిస్పెన్సరీ నందు ఉద్యోగుల కుటుంబ సభ్యులకు మహిళా ఉద్యోగులకు గైనకాలజిస్ట్ లేడీ డాక్టర్ ఏర్పాటు చేయాలని,కొత్తగూడెం ఏరియాలో ఉన్న సోలార్ ప్లాంట్ నందు సింగరేణి సంస్థ నుండి సూపర్వైజర్ మరియు సిబ్బంధిని ఏర్పాటు చేయాలని, కొత్తగూడెం ఏరియాలోని ఏరియా వర్క్ షాప్ నందు మ్యాన్ పవర్ మరియు ప్లేడేలు పెంచే ఏర్పాటు చేయాలని , కొత్తగూడెం ఏరియా నుండి సత్తుపల్లి వరకు ఏరియా వర్క్ షాప్ ఆధ్వర్యంలోనే రిపేరింగ్ వర్క్ చేయడం జరుగుతుంది, కావున ప్రొడక్షన్ అంతరాయం అవకుండా ఉండేందుకు తగిన మ్యాన్ పవర్ మరియు ప్లే డేలు పెంచే విధంగా చూడాలని,జీ.కే ఓసిపి నుండి గతంలో సత్తుపల్లి జేవియర్ ఓపెన్ కాస్ట్ మరియు కిష్టారం ఓపెన్ కాస్ట్, ఇతర ఏరియాలకు డిప్యూటేషన్ మీద పంపిన ఉద్యోగులను మరల వీ.కే ఓ. సి.పి, మైన్ కు రిటర్న్ చేసే విధంగా ఏర్పాటు చేయాలని,జి.ఎం ఆఫీస్ నందు క్యాంటీన్ ఏర్పాటు చేసే విధంగా చూడాలి, ఏరియాలో ఉన్న డిపార్ట్మెంట్స్ లకు జి.ఎం ఆఫీస్ నుండి (ఏరియా వర్క్ షాప్) (సివిల్) (వీ.టి.సి), (ఎస్.ఎన్.పి.సి) లకు క్యాంటీన్ ఇచ్చే విధంగా ఏర్పాటు చేయాలని,సత్తుపల్లి జే.వి.ఆర్, ఓపెన్ కాస్ట్ మరియు కిష్టారం ఓపెన్ కాస్ట్ నందు ఆఫ్ లోడింగ్ లో పనిచేయుచున్న ఓవర్ మెన్ లకు నైట్ షిఫ్ట్ చార్జింగ్ అలవెన్స్ ఏర్పాటు చేయాలని,పివికే 5బి షాఫ్ట్ నందు సీ.ఎం డిస్టిక్ నందు వర్కింగ్ ప్లేస్ లో వెంటిలే షన్ ప్రాబ్లం ఉంది, ఎయిర్ డక్స్ ప్రాబ్లం ఉంది, డి వాటరింగ్ కాక ప్రాబ్లం ఏర్పడుతుంది, మ్యాన్ రైడింగ్ ను అన్ని షిఫ్ట్ లలో పూర్తిస్థా యిలో నడపడం లేదు ఎఫ్.ఎస్ 1 బెల్టు, ఎఫ్.ఎస్ 2 బెల్టు వెంబడి వెంటిలేషన్,మెరుగుపరచాలని,కొత్త సర్క్యులర్ ప్రకారం డిపెండెంట్ ఉద్యోగాలు ఉద్యోగుల చెల్లెలకు ఇచ్చే విధంగా ఏర్పాటు చేయాలని,జేవిఆర్ సిహెచ్ పి నందు ఉన్న సైలో బంకర్ లిఫ్ట్ పనిచేయడంలేదు, దాని ప్లేస్ లో కొత్తది ఏర్పాటు చేయాలని, కొత్తగూడెం ఏరియా లోని పాత జి. ఎం ఆఫీస్ నుండి రుద్రంపూర్ వచ్చే హైవే పక్కన ఉన్న ఫిల్టర్ బెడ్ ఏరియా లో స్ట్రీట్ లైట్ ఏర్పాటు చేయాలని, స్ట్రక్చర్ కమిటీ మీటింగ్లో ముఖ్యమైన అంశాలను పెట్టడం జరిగింది, కొత్తగూడెం ఏరియాలోని సత్తుపల్లి నుండి ప్రొడక్షన్ ఎక్కువ వస్తున్నందున స్పెషల్ ఇన్సెంటివ్ ఇచ్చే విధంగా చూడాలని, ఇదివరకు అడగడం జరిగింది అదేవిధంగా ఇప్పుడు కూడా ఇన్సెంటివ్ గురించి మాట్లాడడం జరిగింది, అలాగే పాత జిఎం ఆఫీస్ లో ఉన్నటువంటి క్లీనింగ్ సంబంధించిన సమస్యలపై అలాగే పి.వి.కే 5బి షాఫ్ట్ నందు ఉద్యోగుల ప్రమోషన్స్ మరియు టెక్నీషియన్స్ ట్రాన్స్ఫర్స్, ఇతర సమస్య లపై మాట్లాడడం జరిగింది ఈ కార్యక్రమంలో ఐఎన్టీయూసీ వైస్ ప్రెసిడెంట్ ఎండి రజాక్ కమిటీ సభ్యులు నాగార్జున, సీతారామరాజు, తదితరులు పాల్గొన్నారు.

# సెంచరీ పరిశ్రమ వ్యర్థ జలాలతో కలుషితమవుతున్న అల్లినగర్ కుంట

**-గ్రామస్తుల ఆగ్రహం - పిసిబి అధికారులు చర్యలు తీసుకోవాలని డిమాండ్**

**పటాన్చెరు నియోజకవర్గం అక్టోబర్ 29 తెలంగాణ పత్రిక**






సంగారెడ్డి జిల్లా జిన్నారం మండలం గడ్డపోతారం మున్సిపాలిటీ పరిధిలోని సెంచరీ పరిశ్రమ నుంచి వ్యర్థ జలాలను యాదృచ్ఛికంగా బయటకు పంపిస్తున్నారు. పరిశ్రమ నుంచి వచ్చే ఈ వ్యర్థ జలాలు అల్లినగర్ కుంటలోకి చేరి నీటిని కలుషితంగా మారుస్తున్నాయి. దీని వల్ల పర్యావరణ కాలుష్యం పెరిగిపోతోందని, తాగునీరు, వ్యవసాయానికి కూడా ప్రమాదం ఏర్పడుతోందని గ్రామస్తులు ఆందోళన వ్యక్తం చేశారు. ఈ సమస్యపై వెంటనే స్పందించి సెంచరీ పరిశ్రమపై తగిన చర్యలు తీసుకోవాలని పిసిబి (పొల్యూషన్ కంట్రోల్ బోర్డు) అధికారులను గ్రామస్తులు డిమాండ్ చేస్తున్నారు.

## సెస్ డైరెక్టర్ ను పరామర్శించిన కొండూరి



గంభీరావుపేట తెలంగాణ పత్రిక అక్టోబర్ 29

రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండల సెస్ డైరెక్టర్ గౌరినేని నారాయణరావు ఇటీవల తన పంట పొలాల్లో ప్రమాదవశాస్తు కాలుజారి కింద పడి కాలుకు గాయం కావడంతో నేడు నాఫ్స్కాబ్ చైర్మన్ కొండూరు రవీందర్ రావు వారి స్వగ్రామం శ్రీగాధ వెళ్లి పరామర్శించి గాయం కావడానికి గల కారణాలను అడిగి తెలుసుకుని త్వరగా కోలుకోవాలని ఆకాంక్షిస్తారు ఈ కార్యక్రమంలో గోగు లింగం యాదవ్ ఇరిగి సందీప్ ఇరిగి భాను తదితరులు ఉన్నారు.

## మొంథా తుఫాన్ తీవ్రత దృష్ట్యా విద్యుత్ ప్రమాద హెచ్చరిక




ఏన్కూర్ తెలంగాణ పత్రిక అక్టోబర్ 29:

ఏనుకూరు మండలంలో తుపాన్ కారణంగా విద్యుత్ తీగలు తెగి పడే ప్రమాదం ఉంది. తడిసిన తీగలు, ట్రాన్స్ఫార్మర్లు లేదా విద్యుత్ స్తంభాలకు దగ్గరగా వెళ్లవద్దు. నీటిలో నిలబడి ఎలక్ట్రిక్ పరికరాలు వాడవద్దు. ఎక్కడైనా తీగలు పడినట్లు కనిపిస్తే వెంటనే విద్యుత్ శాఖకు తెలియజేయండి ు డయల్ 1912 టోల్ ఫ్రీ నెంబర్ కు ఫోన్ 24 గంటల ఏప్పుడైనా ఫోన్ చేయవచ్చు ఏన్కూరు సబ్ స్టేషన్-8712483841 నాచారం సబ్ స్టేషన్-8712483854 జన్నారం సబ్ స్టేషన్-871248353 తిమ్మారావుపేట సబ్ స్టేషన్-8712483855 మరింత సమాచారం కొరకు పై సబ్ స్టేషన్స్ ను వివరాలు తెలుసుకొని సంప్రదించగలరు.

## జాతీయస్థాయి రెజ్లింగ్ పోటీలకు నిరీక్ష ఎంపిక

-నాలుగు పతకాలు సాధించిన -కేజీబీవీ దుగ్గొండి విద్యార్థినిలు



నర్సంపేట/దుగ్గొండి అక్టోబర్ 29 తెలంగాణ పత్రిక



తెలంగాణ రాష్ట్ర స్థాయి కళాశాలల సమాఖ్య రెజ్లింగ్ పోటీలో దుగ్గొండి కస్తూర్బా గాంధీ బాలిక విద్యాలయం విద్యార్థులు అద్భుత ప్రతిభ కనబరచి నాలుగు పతకాలు కైవసం చేసుకున్నట్లు ప్రత్యేక అధికారిణి పి.మంజుల తెలిపారు . హైదరాబాదులో ఈ నెల 21 నుండి 23 వరకు జరిగిన ఈ పోటీలో 68 కిలోల విభాగంలో ఇ. నిరీక్ష విశేషంగా రాణించి పసిడి పతకం కైవసం చేసుకుంది. అంతేగాకుండా వచ్చే నెలలో హర్యానా రాష్ట్రంలోని పానిపత్ లో జరగనున్న అఖిలభారత పాఠశాలల సమాఖ్య (ఎస్జీఎఫ్) అండర్-19 పోటీలో పాల్గొనే తెలంగాణ జట్టుకు ఎంపికైంది. రాష్ట్రస్థాయి పోటీలో 72 కేజీల విభాగంలో డి. సమీరా రజత పతకం సాధించగా , 50 కేజీలో కందికొండ మీనాక్షి 68 కిలోలో ఎస్ .సిరి కాంస్య పతకాలు సాధించారు. జాతీయస్థాయి పోటీలకు ఎంపికవడమే కాకుండా రాష్ట్రస్థాయిలో నాలుగు పతకాలు సాధించిన క్రీడాకారునణీలను వారికి శిక్షణనిచ్చిన రెజ్లింగ్ కోచ్ కందికొండ రాజు, కేజీబీవీ పిఈటి ఎస్. లావణ్యని కేజీబీవీ ఉపాధ్యాయులు వి.రమ ,కె.సుభాషిని ,బి..అనూష, డి. పుష్పలీల ,డి. సరస్వతి, సీహెచ్. స్రవంతి , జి. సంధ్య,ఆర్. స్రవంతి, కె.రమ్యశ్రీ, స్పందన, శ్రావణి లు అభినందించారు.

## మానేరు జలాశయం రెండు గేట్ల ఎత్తివేత

-దిగువకు నాలుగువేల క్యూసెక్కుల నీటి విడుదల

సిరిసిల్ల ప్రతినిధి, అక్టోబర్ 29, తెలంగాణ పత్రిక

మెంథా తుఫాన్ ప్రభావంతో రెండు రోజులుగా కురుస్తున్న వర్షాలతో లోయర్ మానేరు జలాశయం ప్రాజెక్టు పరిధిలోని ఆయకట్టు ప్రాంతాల నుంచి ఇన్ఫ్లో వచ్చి చేరుతుండగా జలాశయం సామర్థ్యం నిండడంతో అధికారులు గేట్లను ఎత్తి దిగువకు నీటిని విడుదల చేశారు. ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ ప్రాజెక్టులో ఇప్పటికే పూర్తిస్థాయి 24 టీఏంసి ల నీరు పూర్తి స్థాయిలో నిండడంతో రెండు గేట్లను ఎత్తి నాలుగువేల క్యూసెక్కుల నీటినీ దిగువకు వదులుతున్నామని తెలిపారు. ప్రాజెక్టుకు వచ్చే నీటి ఇన్ఫ్లో ఆధారంగా నీటి విడుదల కొనసాగుతుందని అధికారులు తెలిపారు. నదీ పరివాహక ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు.

# వర్షాల దృష్ట్యా ప్రజలు, రైతులు అధికారులు అప్రమత్తంగా ఉండాలి

-రాష్ట్ర అటవీ, పర్యావరణ, దేవదాయ శాఖ మంత్రి కొండా సురేఖ

-తుపాను ప్రభావంతో రైతులు నష్టపోకుండా చూడాలి

-జిల్లా అధికారులను ఆదేశించిన మంత్రి సురేఖ..

హైదరాబాద్, అక్టోబర్ 29, తెలంగాణ పత్రిక:

వాతావరణ శాఖ జిల్లాకు ఆరెంజ్ అలర్ట్ చేసిన నేపథ్యంలో క్షేత్ర స్థాయిలో అధికారులు అప్రమత్తంగా ఉంటూ రైతులు, ప్రజలకు ఇబ్బందులు కలగకుండా పటిష్ట చర్యలు చేపట్టాలని రాష్ట్ర అటవీ, పర్యావరణ, దేవదాయ శాఖ మంత్రి కొండా సురేఖ అధికారులను ఆదేశించారు. బుధవారం మంత్రి వరంగల్ క్యాంప్ కార్యాలయం నుండి జిల్లా కలెక్టర్ తో జిల్లా అధికారులతో మంత్రి మాట్లాడుతూ తుఫాను ప్రభావంతో కురుస్తున్న వర్షాల వల్ల రైతులకు నష్టం వాటిల్లకుండా వ్యవసాయ, మార్కెటింగ్, రెవిన్యూ, డిఆర్డీఓ సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో ముందు జాగ్రత్త చర్యలు తీసుకోవాలని అన్నారు. అధికారులు గత అనుభవాలను దృష్టిలో ఉంచుకొని అప్రమత్తంగా ఉంటూ, అవసరమైతే లోతట్టు ప్రాంతాల్లో ఉన్న ప్రజలను ముందస్తుగా సురక్షిత ప్రాంతాలకు తరలించాలన్నారు. పునరావస కేంద్రాల్లో అన్ని ఏర్పాట్లు చేసి ప్రజలకు తరలించేలా పూర్తి సన్నదతో ఉండాలని అధికారులకు సూచించారు. జిల్లాల్లోని అన్ని చెరువులు నిండి ఉన్నందున, ఆయా లోతట్టు ప్రాంతాల్లో ముందస్తుగా పునరావస కేంద్రాలను సిద్ధం చేసుకోవాలన్నారు. జిల్లా వ్యాప్తంగా జిల్లా మండల అధికారులు క్షేత్రస్థాయిలో ఉండి ముఖ్యంగా తాసిల్దారులు, ఆశా వర్కర్లు, అంగన్వాడి వర్కర్లు గ్రామాల్లో క్షేత్రస్థాయిలో తిరుగుతూ ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూడాలన్నారు. జలమయమయ్య ప్రాంతాలలో



నిర్వాసితులైన ప్రజలకు భోజనం, వృద్ధులకు పండ్లు, పిల్లలకు ఓఆర్ఎస్ పాకెట్లు పంపిణీ చేయాలన్నారు. చెరువులు నిండి వంకలన్నీ ఉధృతంగా ప్రవహించనున్న నేపథ్యంలో తహసీల్దార్లు, ఎంపీడీవోలు తమ మండల పరిధిలోని గ్రామాలు జల మాయమయ్యే ప్రాంతాల్లో ఎటువంటి ఆటంకాలు కలగకుండా పర్యవేక్షిస్తూ తక్షణ చర్యలు చేపట్టాలన్నారు. అలాగే ఉధృతంగా ప్రవహించే వాగుల వద్ద సంకేత బోర్డులు పెట్టాలన్నారు. అధికారులు 24 గంటలు అందుబాటులో ఉండి సేవలందించాలని కోరారు. జిల్లాలో ఎక్కడైనా వరద ఉధృతితో రోడ్లు తెగిపోయిన ఉదృతంగా ప్రవహించిన ఆయా ప్రాంతాల్లో ఆ గ్రామ ప్రజలు వెళ్లవద్దని, బ్యారికేడ్లు, ఇతర పరికరాలు ఏర్పాటు చేసి ప్రమాదాల బారిన పడకుండా చూడాలన్నారు. వర్షాలకు లోతట్టు ప్రాంతాలు జలమయ్యే అవకాశం ఉంటుందని, కావున రోడ్డు రవాణా విద్యుత్ సరఫరాలో అంతారం ఏర్పడి ప్రజలు ఇబ్బందులు పడకుండా రెవెన్యూ, విద్యుత్, రోడ్ల భవనాల శాఖ అధికారులు సమన్వయంతో ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు. నీటిపారుదల శాఖ అధికారులు చెరువులు, కుంటలలోని నీటిమట్టలను ఎప్పటికప్పుడు గమనిస్తూ ప్రజలను అప్రమత్తం చేయాలన్నారు. ప్రజలు అత్యవసరం అయితే తప్ప బయటకు వెళ్లొద్దని సూచించారు. మున్సిపల్ కార్పొరేషన్, మున్సిపాలిటీ, గ్రామాల్లో పారిశుద్ధ్య కార్యక్రమాలు ఎప్పటికప్పుడు చేస్తూ క్లోరినేషన్ చేపట్టాలన్నారు. నీటిపారుదల శాఖ అధికారులు వారి వారి పరిధిలోని చెరువులను నిత్యం పర్యవేక్షిస్తూ ఏదైనా అత్యవసర మరమ్మతులు ఉన్నచో యుద్ధ ప్రాతిపదికన చేపట్టి పూర్తి చేయాలన్నారు. భారీ వర్షాలు కురుస్తున్న దృష్ట్యా అధికారులు, ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అన్నారు. పారిశుద్ధ్య, ఆరోగ్య సమస్యల పరంగా మరింత క్లిష్టమైనపనని, అధికారులందరూ అప్రమత్తంగా ఉంటూ ముంపు సమస్యలపై శ్రద్ధ వహించాలన్నారు. ఏమైనా అత్యవసర పరిస్థితులను తన దృష్టికి గాని, జిల్లా కలెక్టర్ల దృష్టికి గాని తీసుకురావాలని మంత్రి కొండా సురేఖ సూచించారు. అత్యవసర సహాయం కొరకు ప్రజలు వరంగల్, హన్మకొండ జిల్లా కలెక్టరేట్ 1800 425 3424, 9154225936, 1800 425 1115 గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయంలో 1800 425 1980, 9701999676 , విద్యుత్కు సంబంధించిన సమస్యలను పీడీసీఎల్ ప్రధాన కార్యాలయంలో 1800 425 0028 ఏర్పాటుచేసిన కంట్రోల్ రూమ్ టోల్ ఫ్రీ నెంబర్లకు సంప్రదించాలని మంత్రి కొండా సురేఖ కోరారు.

# అభివృద్ధి పనుల్లో వేగం పెంచండి..

-మిషన్ భగీరథ మంచినీటి పంపిణీ వ్యవస్థలో ఆటంకాలు తొలగించండి..

-సింగూర్ డ్యాం మరమ్మత్తు సమయంలో ప్రతి గ్రామానికి మంచినీరు అందించేలా ప్రత్యేక ప్రణాళిక

-త్వరలో తెల్లాపూర్ మున్సిపల్ పరిధిలో అభివృద్ధి పనులకు శంకుస్థాపన..

-పటాన్చెరు, గుమ్మడిదల మండలాల పరిధిలోని గ్రామపంచాయతీలలో నూతన అభివృద్ధి పనులకు ప్రణాళిక

-సమీక్షా సమావేశంలో ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి

పటాన్చెరు నియోజకవర్గం అక్టోబర్ 29 తెలంగాణ పత్రిక





పటాన్చెరు నియోజకవర్గ పరిధిలో చేపడుతున్న అభివృద్ధి పనుల్లో వేగం పెంచాలని.. నిర్దేశించిన గడువులోగా పనులు పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకొని రావాలని పటాన్చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి అధికారులను ఆదేశించారు.. బుధవారం పటాన్చెరు డివిజన్ పరిధిలోని క్యాంపు కార్యాలయంలో వివిధ శాఖల అధికారులతో పలు అంశాలపై సమీక్ష సమావేశం నిర్వహించారు. పటాన్చెరు డివిజన్ పరిధిలోని సాకి చెరువు, బండ్లగూడ పరిధిలోని దోషం చెరువులలోకి మురుగనీరు చేరకుండా చేపడుతున్న ప్రత్యేక పైప్ లైన్ పనుల పురోగతిపై చర్చించారు. క్షేత్రస్థాయిలో పైపులైన్ నిర్మాణ పనులు నెమ్మదిగా కొనసాగుతున్నాయని.. త్వరితగతిన పూర్తిచేసేలా సంబంధిత కాంట్రాక్ట్ ఏజెన్సీలను ఆదేశించాలని జిహెచ్ఎంసి ఇరిగేషన్ విభాగం ఈఈ మల్లేష్ ను ఆదేశించారు. పటాన్చెరు సాకి చెరువు, రామచంద్రాపురం రాయసముద్రం చెరువుల సుందరీకరణ పనుల్లో వేగం పెంచాలని ఆదేశించారు. నిధుల అంశంలో ఇబ్బందులు తలెత్తితే తన దృష్టికి తీసుకొని రావాలని.. ఉన్నతాధికారులతో చర్చించి నిధులు మంజూరు చేయిస్తానని అధికారులకు సూచించారు. తెల్లాపూర్ మున్సిపల్ పరిధిలోని పోచారం రెవిన్యూ పరిధిలో పాలిటెక్నిక్ కళాశాల, యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ భవనాలకు త్వరలోనే భూమి కేటాయిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేయబోతుందని తెలిపారు. భవనాల నిర్మాణాలకు సైతం నిధులు కొరత లేకుండా చూస్తున్నామని తెలిపారు. నియోజకవర్గ పరిధిలోని వివిధ గ్రామాలు, మున్సిపాలిటీల పరిధిలో మిషన్ భగీరథ ద్వారా అందిస్తున్న మంచినీటి పంపిణీ అంశంలో ఇబ్బందులు తలెత్తుతున్నాయని..ప్రజల నుండి ఫిర్యాదులు అందుతున్నాయని సంబంధిత అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. జాతీయ రహదారి విభాగం అధికారులతో సమన్వయం చేసుకుంటూ మంచినీటి పంపిణీ అంశంలో ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు చేపట్టాలని మిషన్ భగీరథ ఎస్ ఈ రఘువీర్ ను ఆదేశించారు. పరిశ్రమలకు మంచినీరు అందించడం ఎంత ముఖ్యమో.. ప్రజలకు ఇబ్బందులు తలెత్తకుండా మంచినీటి అందించడం అంతకంటే ప్రాధాన్యత అంశమని తెలిపారు. పెరుగుతున్న జనాభాకు అనుగుణంగా ఏర్పాటు అవుతున్న కాలనీలకు సైతం మంచినీటిని అందించేలా ప్రణాళికలు రూపొందించాలని సూచించారు. మంచినీటి పంపిణీ అంశంలో అలసత్వం వహిస్తే తీవ్ర ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుందని అధికారులను హెచ్చరించారు. వచ్చేనెల 10వ తేదీ లోపు పంపిణీ అంశంలో గల ఇబ్బందులు పూర్తిస్థాయిలో తొలగిస్తామని సంబంధిత అధికారులు ఎమ్మెల్యే జిఎంఆర్ కు తెలిపారు. డిసెంబర్ నెల నుండి సింగూర్ డ్యాం మరమ్మత్తులు చేపడుతున్న సందర్భంగా సంవత్సరం పాటు మంచినీటి పంపిణీ ఆపివేయడం జరుగుతుందని సంబంధిత అధికారులు ఎమ్మెల్యే జిఎంఆర్ దృష్టికి తీసుకెళ్లారు. సింగూరు ద్వారా పంపిణీ జరుగుతున్న గ్రామాలు, పట్టణాలు, డివిజన్ల పరిధిలో మంచినీటి ఇబ్బందులు తలెత్తకుండా కాళేశ్వరం ప్రాజెక్టు ద్వారా అందించేందుకు చర్యలు చేపట్టాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. త్వరలోనే సంబంధిత ఉన్నత అధికారులు, ప్రజా ప్రతినిధులతో సమావేశం ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. పటాన్చెరు మండల పరిధిలోని భానూరు, క్యాసారం, నందిగామ, గుమ్మడిదల మండల పరిధిలోని అనంతారం, కానుకుంట, కొత్తపల్లి, మంబాపూర్, నాగిరెడ్డిగూడెం, నల్లవల్లి, రామిరెడ్డి బావి, వీరారెడ్డిపల్లి, తదితర గ్రామాల పరిధిలో చేపడుతున్న అభివృద్ధి పనులను సంబంధిత ఎంపీడీవోలు, కార్యదర్శులతో చర్చించారు. గ్రామ పంచాయతీల పరిధిలో నిధులు కొరత మూలంగా ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని సంబంధిత కార్యదర్శులు ఎమ్మెల్యే జిఎంఆర్ దృష్టికి తీసుకెళ్లారు. ప్రభుత్వం అందించే నిధులతోపాటు సి ఎస్ ఆర్ నిధులను అభివృద్ధి పనులకు కేటాయించనున్నట్లు తెలిపారు. ఎస్సీ సబ్ ప్లాన్ ద్వారా మంజూరైన నిధులను పూర్తిస్థాయిలో సద్వినియోగం చేయాలని కోరారు. గుమ్మడిదల నుండి కానుకుంట మీదుగా నూతనకల్ వరకు రహదారి నిర్మాణ పనులను అతి త్వరలో ప్రారంభిస్తామని తెలిపారు. నూతన అభివృద్ధి పనులకు సంబంధించి పూర్తిస్థాయి నివేదికలు సిద్ధం చేయాలని.. ప్రభుత్వంతో చర్చించి నిధులు కేటాయిస్తానని తెలిపారు. తెల్లాపూర్ మున్సిపల్ పరిధిలోని కర్దనూరు, ఘనాపూర్, వెలిమెల, కొల్లూరు, తెల్లాపూర్, ఉస్మాన్ నగర్ పరిధిలో 6 కోట్ల 80 లక్షల రూపాయలతో చేపట్టబోయే అభివృద్ధి పనులకు వచ్చే వారంలో శంకుస్థాపన చేయనున్నట్లు తెలిపారు. మున్సిపాలిటీల పరిధిలో విలీనమైన గ్రామాలలో ప్రణాళిక బద్ధంగా అభివృద్ధి పనులు చేపడుతున్నామని తెలిపారు. అభివృద్ధి పనుల్లో లసత్వం వహించవద్దని.. నిర్దేశించిన గడువులోగా పనులు పూర్తిచేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని ఆదేశించారు. ఈ సమావేశంలో అమీన్పూర్ మాజీ జడ్పీటిసి సుధాకర్ రెడ్డి, అమీన్పూర్ మాజీ ఎంపీపీ దేవానందం, పటాన్చెరు ఎమ్మార్వో రంగారావు, పటాన్చెరు ఎంపీడీవో యాదగిరి, గుమ్మడిదల ఎంపీడీవో ఉమాదేవి, తెల్లాపూర్ మున్సిపల్ కమిషనర్ అజయ్ రెడ్డి, మిషన్ భగీరథ ఈఈ విజయ లక్ష్మి, డీఈలు హరీష్, శ్రీనివాస్, ఏఈ మౌనిక, గ్రామపంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

Editor, Printer, publisher and owned by B. VENKATESHAM, printed at RAMANI WEB OFFSET PRINTERS, H. NO. 8-82/11/1,Auto Nagar, village Bommakal, Mdl and District :Karimnagar -500001. Telangana state, published at H. NO. 9-10/7A Krishna nagar, Bommakal village Mdl and district Karimnagar 505001,Telangana state, Editor :B. VENKATESHAM Cell :8341110143

# సిపిఐ లో 25 కుటుంబాలు చేరిక..

-పార్టీ కండువా కప్పి ఆహ్వానించిన జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా.

-వందేళ్ల సిపిఐ ఉత్సావాల జయప్రదంకోసం పార్టీ శ్రేణులు కృషి చేయాలి

మణుగూరు అక్టోబర్ 29, తెలంగాణ పత్రిక

సాంబాయిగూడెం గ్రామానికి చెందిన 25 కుటుంబాలు బుధవారం సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా సమక్షంలో సీపీలో చేరారు. వీరికి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు, ప్రాధమిక సభ్యత్వాన్ని అందించారు. ఈ సందర్భంగా సాబీర్ పాషా మాట్లాడుతూ మణుగూరు ప్రాంతంలో సిపిఐ ప్రజలకు చేస్తున్న సేవలు, ప్రజలపక్షాన నిర్వహిస్తున్న పోరాటాల ఫలితంగా జనం సిపిఐని ఆదరిస్తున్నారని అన్నారు. సిపిఐ వందేళ్ల ఉత్సావాల జయప్రదంకోసం





పార్టీ శ్రేణునులు కృషిచేయాలని, డిసెంబర్ 26న ఖమ్మంలో జరిగే ఉత్సావాల ముగింపు బహిరంగసభను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. సమావేశంలో సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ముత్యాల విశ్వనాధం, రాష్ట్ర సమితి సభ్యులు సరెడ్డి పుల్లారెడ్డి, మున్నా లక్ష్మీకుమారి, మండల-పట్టణ కార్యదర్శులు జక్కుల రాజబాబు, డి సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

## మొంథా తుఫాన్ కారణంగా నష్టపోయిన రైతులను ప్రభుత్వం ఆదుకోవాలి

-టీజీఎ జిల్లా అధ్యక్షులు మొడెం విద్యాసాగర్

నర్సంపేట అక్టోబర్ 29 తెలంగాణ పత్రిక

దుగ్గొండి మండలం లోని మొంథా తుఫాన్ భారీ అకాల వర్షం వళ్ళ మండలములో పలు గ్రామాలలో ప్రజలు తీవ్ర ఇబ్బందికి గురికావడం జరుగుతుంది తక్షణమే ప్రభుత్వం స్పందించి సంబంధిత అధికారులను అలర్ట్ చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్న టీ జి ఏ జిల్లా అధ్యక్షులు, మాజీ సర్పంచ్ మోడెం విద్యాసాగర్. ఈ అకాల వర్షం వళ్ళ ఏడ తెరిపి లేని వర్షానికి శితిలావస్థలో ఉన్న ఇండ్లలో వుండే వారినీ గుర్తించి వారిని పునరావాసం కల్పించాలి అలాగే వారికీ ఆహార సదుపాయం అందే విందగా అధికారులు చెర్యలు చేపట్టాలి, అలాగే రోడ్డుకు ఇరు వైపులా పెద్ద చెట్లు ఈ



వర్షానికి భూమి నానీ చెట్లు రోడ్డు మీద పడే అవకాశాలు వుంది కాబట్టి వాటిని గుర్తించి ప్రజలకు ఎటువంటి హాని, రవానకు అంతరాయం కలుగకుండా అధికారులు చెర్యలు చేపట్టాలని కోరడం జరుగుతుంది. అలాగె ఈదురు గాలులకు చలికి వృధాప్యములో ఉన్న వారిని ఆరోగ్యం రిత్య వారికీ సంబంధిత ఆరోగ్య శాఖ ధ్వారా ఆశల సహ కారముతో బాధితులకు పలు సూచనలు ఇవ్వాలి. అలాగే,పూర్తిగా పంటలు ఈ అకాల వర్షం వల్ల నేల మట్టం కావడం జరిగింది కావున వ్యవసాయ అధికారులు అందుబాటులో ఉండి క్షేత్ర స్థాయిలో పర్యవేక్షణ చేసి నష్టపరిహారం అంచనా వేసి ప్రభుత్వానికి నివేదిక అందేవిధంగా అధికారులకు కలెక్టర్ ఆదేశాలు ఇవ్వాలి అని డిమాండ్ చేస్తున్నాము.

# తుఫాన్ మొంథా ఎఫెక్ట్ తో రైతులు విలవిల

-రైతులకు ఊహించని కష్టాలు

ఓదెల అక్టోబర్-29 (తెలంగాణ పత్రిక)

ఓదెల మండల వ్యాప్తంగా మొంథా తుఫాన్ ఎఫెక్ట్ స్పష్టంగా కనిపిస్తోంది. బుధవారం మండలంలోని గ్రామాల్లో భారీ వర్షం కురుస్తుంది స్వల్పకాలిక రకాలైన వరి వంగడాలను కొద్దిగా గొప్ప వరి కోతలు కోసిన రైతులు తమ ధాన్యాన్ని ఉదయం పూట ఆరవస్తు సాయంత్రం పూట పోగుచేస్తూ అవస్థలు పడుతున్నారు. సాధారణంగా రైతులు ఒకసారి ధాన్యాన్ని ఆరబోస్తే పూర్తిగా ఆరినాక కుప్పగా చేసుకొని శుభ్రం చేసుకుంటారు. తుఫాన్ ప్రభావంతో పరిస్థితులు అంతగా అనుకూలంగా లేకపోవడంతో భారీ వర్షాలు కురుస్తుండడంతో ధాన్యం తడిసి ముద్ద అవుతున్నాయి వర్షపు వరదలకు కొట్టుకుపోతుందో అన్న భయం రైతులను వెంటాడుతోంది. ధాన్యం కొనుగోలు కేంద్రాలు పూర్తిస్థాయిలో ఓపెన్ కాకపోవడం వర్షం పడితే కప్పడానికి టార్పాలిన్స్





లేకపోవడం లేక రైతులు అవస్థ పడుతున్నారు. చేతి కాడికి వచ్చిన పంట నోటి దాకా రాదేమోనన్న భయం రైతులు వ్యక్తం చేస్తున్నారు. తుఫాను ప్రభావం మరో రెండు మూడు రోజులు ఉంటుందన్న వార్త కథనాలతో రైతులు హడలిపోతున్నారు. మరికొంత ఏరియాలో వరి కోతలు కోసేందుకు సిద్ధంగా ఉండడంతో తుఫాన్ అలెర్ట రైతులు కోతలను నిలిపివేశారు. మొంథా తుఫాన్ ప్రభావంతో రైతులను తీవ్ర ఇబ్బందులను ఎదుర్కొంటున్నారు. ముఖ్యంగా ధాన్యం కొనుగోలు కేంద్రాల వద్ద రైతుల పంట తడిసిపోతుంది. మరికొందరూ ఆరబెట్టుకోవాలని ధాన్యం కొనుగోలు వద్దకు వస్తే.. ధాన్యం ఆరేది ఏమో కానీ తడిసేదే ఎక్కువగా ఉందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు వెంటనే ప్రభుత్వం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసి ఖరీదు చేసిన ధాన్యాన్ని కాంట వేయించి వెంటనే తరలించే విధంగా ఏర్పాటు చేయాలని రైతులు కోరుతున్నారు మొత్తానికి మొంథా తుఫాన్ రైతులను కన్నీరు పెట్టించేందుకే వచ్చిందని వాపోతున్నారు రైతులు

# పరభాష కంటే మాతృభాషే ముద్దు

-గీతం జాతీయ సదస్సు ప్రారంభోత్సవంలో వేగా కన్వేయర్స్ ఎండీ శ్రీనివాస్ గరిమెళ్ల

పటాన్చెరు నియోజకవర్గం అక్టోబర్ 29 తెలంగాణ పత్రిక

స్థానిక భాషలలో ఆవిష్కరణ, శాస్త్రీయ ప్రసంగాన్ని ప్రోత్సహించాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉందని వేగా కన్వేయర్స్ అండ్ ఆటోమేషన్ మేనేజింగ్ డైరెక్టర్ శ్రీనివాస్ గరిమెళ్ల అన్నారు. మాతృభాషలో వ్యక్తీకరించే ఆలోచనలు లోతైన అర్థాన్ని, సృజనాత్మకతను కలిగి ఉంటాయని పేర్కొన్నారు. గీతం డీమ్డ్ యూనివర్శిటీ, హైదరాబాద్‌లో మూడు రోజుల పాటు జరుగుతున్న ద్విభాషా జాతీయ సదస్సు లి'ఫ్రాంటియర్ టెక్నాలజీల పరివర్తన ప్రభావం: పునరుత్పాదక శక్తి, శక్తి సమీకరణ, భూతాపం'లిను ఆయన బుధవారం జ్యోతిప్రజ్వలనతో ప్రారంభించారు. ఈ సదస్సు అఖిల భారత సాంకేతిక విద్యామండలి (ఏఐసీటీఈ)లోని భారతీయ భాషాభివృద్ధి పథకం "వానీ" సౌజన్యంతో నిర్వహిస్తున్నారు. సభను ఉద్దేశించి గరిమెళ్ల మాట్లాడుతూ, "ఆంగ్లంలో





మాత్రమే ఆవిష్కరణలు చేయాలన్న అవసరం లేదు. మాతృభాషలో ఆలోచించి వ్యక్తీకరిస్తేనే కొత్త ఆవిష్కరణలు వెలువడతాయి" అని విద్యార్థులు, పరిశోధకులను ప్రోత్సహించారు. పునరుత్పాదక ఇంధన రంగంలో భారత పురోగతిని ప్రస్తావిస్తూ, దేశం 2030 నాటికి 500 గిగావాట్ల సామర్థ్యాన్ని చేరుకుంటుందని, 2040 నాటికి వాహనాలు స్థిరమైన శక్తితో నడుస్తాయని అంచనా వేశారు. సభాధ్యక్షత వహించిన గీతం స్కూల్ ఆఫ్ టెక్నాలజీ డైరెక్టర్ ప్రొఫెసర్ వీ.ఆర్. శాస్త్రి మాట్లాడుతూ, ఈ సదస్సు నిర్వహణకు ఏఐసీటీఈకి ధన్యవాదాలు తెలిపారు. భారతదేశం ప్రత్యామ్నాయ ఇంధన రంగంలో సాధించిన విజయాలు, గుజరాత్‌లోని ప్రపంచంలోనే అతిపెద్ద సౌర విద్యుత్ ప్లాంటు ప్రాజెక్టును వివరించారు. మెకానికల్ విభాగాధిపతి డా. పి. శ్రీనివాస్ సదస్సు లక్ష్యాలను వివరించారు. సదస్సు సమన్వయకర్త డా. హేమరాజు పొల్లాయి స్వాగతోపన్యాసం చేయగా, డా. మల్లేశ్వరి కరణం వందన సమర్పణ చేశారు. మూడు రోజుల పాటు జరగనున్న ఈ సదస్సులో ప్రముఖ వక్తలు కీలకోపన్యాసాలు చేయనున్నారు.

## మొంతా తుఫాన్ ప్రభావంతో ఎర్ర చెరువులో కొట్టుకుపోయిన చేపలు

అక్టోబర్ 29 రఘునాథపాలెం (తెలంగాణ పత్రిక)

రఘునాథపాలెం మండలం మంచుకొండ సొసైటీ పరిధిలోని వర్ష ప్రభావంతో ఎర్ర చెరువు అలుగు పారి వలలు తెగి కొట్టుకుపోవడంతో సుమారు లక్ష రూపాయలు విలువ గల చేపలు కొట్టుకుపోవడం జరిగింది మత్స్యశాఖ సొసైటీ అధ్యక్షులు దంతాల కోటయ్య ఆవేదన వ్యక్తం చేసి నష్టం జరిగిన చెరువుని మత్స్య శాఖ ఏడి పరిశీలించి తమకు నష్టపరహారం ఇప్పించేలా కృషి చేయాలని సొసైటీ అధ్యక్షులు విజ్ఞప్తి చేశారు.



## శ్రీనన్న పుట్టినరోజు వేడుకల్లో హర్షాతిరేకం



(తెలంగాణ పత్రిక అక్టోబర్ 29 ఉమ్మడి ఖమ్మం జిల్లా బ్యూరో)

కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు పొంగులేటి శ్రీనివాస రెడ్డి కి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు నాయకులు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ "శ్రీనివాసరెడ్డి ప్రజా సేవలో ఎల్లప్పుడూ అగ్రగామిగా ఉండాలని, ఆయన్ని ఆరోగ్యంగా, దీర్ఘాయుష్మంతునిగా దేవుడు దీవించాలని మనస్పూర్తిగా కోరుకుంటున్నాము" అని తెలిపారు. కార్యక్రమంలో చింతమల్ల గురుమూర్తి, దుంపల రవి, కరాటే వేణు, తమ్మల్ల ఉపేందర్, అల్లిపురం నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## సీఐటీయూ జిల్లా మహాసభలు జయప్రదం చేయండి

-జిల్లా కమిటీ సభ్యులు సత్రపల్లి సాంబశివరావు



పినపాక అక్టోబర్ 29 (తెలంగాణ పత్రిక)

సెంటర్ ఆఫ్ ట్రేడ్ యూనియన్ సి ఐ టీ యు, జిల్లా మహాసభల ఆహ్వాన పోస్టర్ ఆవిష్కరణ చేయడం జరిగింది ఈ సందర్భంగా జిల్లా కమిటీ సభ్యులు సత్ర పల్లి సాంబశివరావు మాట్లాడుతూ సీఐటీయూ ఏర్పడ్డ కానుంచి కార్మికుల సమస్యల కోసం కార్మిక హక్కుల కోసం నిరంతరం పోరాటం చేస్తుందని . 40 సంవత్సరాల కాలంలో రేపు మహాసభలు మణుగూరు పట్టణంలో నవంబర్ 15 16 తేదీలలో జరుగుతున్నాయ ఈ మహాసభల లో కార్మికుల సమస్యలను ప్రభుత్వాలు. కార్మికుల వ్యతిరేకమైన చట్టాలు చేస్తున్నందున వాటిని ఎలా తిప్పి కొట్టాలనే దానిపై చర్చించుకోవడం జరుగుతుందని కనీస వేతన చట్టం అమలు చేయడం లేదని 26000 ఇవ్వాలని మహిళలకు పని ప్రదేశాలలో రక్షణ కల్పించాలని చర్చ జరుగుతాయని తెలియపరిచారు ఈ ఆవిష్కరణలో సిఐటియు సీనియర్ నాయకులు కొడిశాలరాములు. వై సాంబయ్య . శివ కృష్ణయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఛలో హైదరాబాద్ ను విజయవంతం చేయండి

- ఎమ్మార్పీఎస్ నాయకులు టొంకే సురేష్ మాదిగ

ముధోల్:29అక్టోబర్(తెలంగాణ పత్రిక)



పద్మశ్రీ మందకృష్ణ మాదిగ పిలుపు మేరకు వచ్చే నెల01వ తేదీన సీజేఐ బిఆర్ గవాయ్ పై దాడిని నిరసిస్తూ చలో హైదరాబాద్ దళితుల ఆత్మ గౌరవ సభను విజయవంతం చేయా లని ఎమ్మార్పీఎస్ నాయకులు టొంకే సురేష్ మాదిగ అన్నారు. బుధవారం మండల కేంద్రమైన తానూరులో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. సిజెఐ పై జరిగిన దాడి నిరసిస్తూ యావత్ దళిత సమాజం పై దాడిగా భావించాలని గుర్తుకు చేశారు. దాడి చేసిన వ్యక్తిని వెంటనే కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. చలో హైదరాబాద్ కార్యక్రమానికి మండల కేంద్రమైన తానూర్ తో పాటు మండలంలోని ఆయా గ్రామాల నుండి దళిత సంఘాల నాయకులు అధిక సంఖ్యలో తరలిరావాలని రావాలని ఆయన కోరారు.

## భారీ వర్షాలతో ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

-టీపీసీసీ రాష్ట్ర కార్యదర్శి,ఖమ్మం ఇంచార్జ్ కొత్త కుర్మ శివకుమార్

తుర్కయంజాల్ మున్సిపాలిటీ అక్టోబర్ 29 (తెలంగాణ పత్రిక )



భారీ వర్షాల నేపథ్యంలో ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలని టీపీసీసీ రాష్ట్ర కార్యదర్శి,ఖమ్మం ఇంచార్జ్ కొత్త కుర్మ శివకుమార్ అన్నారు.ప్రభుత్వం జారీ చేస్తున్న వాతావరణ హెచ్చరికలను గమనిస్తూ తగిన జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. వ్యవసాయ తదితర పరిసర ప్రాంతాల్లో విష సర్పాల పట్ల జాగ్రత్త వహించాలన్నారు.ఉదృతంగా ప్రవహించే చెరువులు,వాగుల వద్దకు వెళ్లకుండా ఉండాలన్నారు.పాత గోడలు,పాత ఇండ్లు కూలిపోయే స్థితిలో ఉంటే ముందస్తు జాగ్రత్తగా ఉండాలని,అత్యవసరం ఉంటే తప్ప బయటకు వెళ్లకూడదన్నారు.

## భారీ వర్షాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

-సీజనల్ వ్యాధులు రాకుండా అధికారులు చర్యలు తీసుకోవాలి.

నర్సంపేట అక్టోబర్ 29 తెలంగాణ పత్రిక



మోంథా తుఫాన్ నేపథ్యంలో ఉమ్మడి వరంగల్ జిల్లా నర్సంపేట నియోజకవర్గ ప్రజలంతా అప్రమత్తంగా ఉండాలి.వీలైనంత వరకు అత్యవసరం అయితే తప్ప ఈ 48 గంటలు బయటికి రాకపోవడం మంచిది.వృద్ధులు, వికలాంగులు, చిన్నారుల పట్ల అత్యంత అప్రమత్తంగా వ్యవహరించాలి.విద్యుత్ స్తంభాలకు, అధికంగా నీరు చేరిన ప్రదేశాలకు, అనుమానస్పద గుంతలకు దూరంగా ఉండాలి.గ్రామీణ ప్రాంతాల్లో విద్యుత్ వైర్లు తెగే ప్రమాణం ఉంటుంది. కాబట్టి, గమనించి వెళ్ళాలి. అలాగే చిన్నారులను, యువకులను చెరువులు, కుంటల వద్దకు వెళ్లకుండా చూడాలి.చిన్న పిల్లలను బయటకు వెళ్లకుండా చూడాలి.రైతులు వ్యవసాయ పనులు చేస్తున్నప్పుడు జాగ్రత్త వహించాలి.లోతట్టు ప్రాంతాలు, శిథిలావస్థ ఇళ్లలోని వారిని సురక్షిత ప్రాంతాలకుగానీ, పునరా వాస కేంద్రాలకుగానీ అధికారులు తరలించి వారికి భోజన సదుపాయం కల్పించే విధంగా చర్యలు తీసుకోవాలి. ప్రజలు అత్యవసరం అయితే తప్ప ఇళ్ళ నుండి బయటకు రావొద్దు. పెద్ది సుదర్శన్ రెడ్డి.నర్సంపేట మాజీ శాసనసభ్యులు బిఆర్ఎస్ రాష్ట్ర సీనియర్ నేత

## జూబ్లీహిల్స్ లో నవీన్ యాదవ్ గెలుపు ఖాయం

-బీఆర్ఎస్ నుంచి కాంగ్రెస్ లో భారీగా చేరికలు




మేడ్చల్ జిల్లా ప్రతినిధి ఉప్పల్ అక్టోబర్ 29తెలంగాణ పత్రిక

మంత్రి పొంగులేటి సమక్షంలో 200లకు పైగా గంగపుత్ర కుటుంబాలు చేరిక జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థి నవీన్ యాదవ్ గెలుపు ఖాయమని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి పేర్కొన్నారు ఎవరెన్ని తప్పుడు ప్రచారాలు చేసినా జూబ్లీహిల్స్ లో గెలుపు కాంగ్రెస్ దే అన్నారు బుధవారం మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి రెహ్మత్ నగర్ డివిజన్ కార్మిక బస్తీలలో నవీన్ యాదవ్ గెలుపు కోసం విస్తృతంగా ప్రచారం చేశారు ఈ సందర్భంగా 200లకు పైగా గంగపుత్ర కుటుంబాలు బి ఆర్ ఎస్ నుండి కాంగ్రెస్ లో పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి సమక్షంలో చేరాయికార్యక్రమంలో ఉప్పల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మందుముల పరమేశ్వర్ రెడ్డి ధర్పల్లి రాజశేఖర్ రెడ్డి వజ్రేష్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## వర్ష ప్రభావంతో మండల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

-సిఐ ఉస్మాన్ షరీఫ్ విజ్ఞప్తి

అక్టోబర్ 29 రఘునాథపాలెం (తెలంగాణ పత్రిక)



రఘునాథ పాలెం పోలీస్ స్టేషన్ పోలీస్ వారి విజ్ఞప్తి మొంథా తుపాన్ తీవ్రత దృష్ట్యా అప్రమత్తంగా ఉండండి. ఇప్పటికే మన ఊరు చెరువులు, కుంటలు నిండుకుండాలా ఉన్నాయి చెరువులు మత్తడి పొసే అవకాశం వాగులు పొంగే పరిస్థితులు ఉన్నాయి అనవసరంగా బయటికి రాకండి మత్తడి వాగులు దాటే ప్రయత్నం చేయకండి. రోడ్డుపై వెళ్ళేటప్పుడు గుంతలు గమనించండి చిన్న పిల్లలను బయటికి పంపించకండి మీరు క్షేమంగా ఉండాలి. పోలీస్ ఉన్నది మీ కోసమే. అత్యవసర పరిస్థితుల్లో మాత్రమే బయటకు రండి. మీరక్షణ మా బాధ్యత అత్యవసర పరిస్థితుల్లో డయల్ 100కి ఫోన్ చేయండి. పిఎస్ రఘునాథపాలెం సిఐ ఉస్మాన్ షరీఫ్ విజ్ఞప్తి

## ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మిక తనిఖీ చేసిన..

-జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ సాంబశివ రావు



నల్లబెల్లి అక్టోబర్ 29 తెలంగాణ పత్రిక

మండలంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని జిల్లా ఆరోగ్య అధికారి డాక్టర్ సాంబశివ ఆకస్మిక తనిఖీ చేశారు. తొలిత రికార్డులను హాస్పిటల్ వాతావరణాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా డిఎం హెచ్ ఓ సాంబశివ మాట్లాడుతూ వైద్యాధికారి డాక్టర్ ఆచార్య సిబ్బందికి వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో దోమల ద్వారా విష జ్వరాలు తదితర రోగాలు బారిన ప్రజలు పడే అవకాశం ఉందని ఆసుపత్రి సిబ్బంది అందుబాటులో ఉండే ప్రజలకు సరైన వైద్యం అందించాలని తెలిపారు. మెంతా తుఫాన్ వర్షం కురుస్తున్న నేపథ్యంలో డాక్టర్లు ప్రతి ఒక్కరు అందుబాటులో ఉండి ఆశా కార్యకర్తలు ఇంటింటికి వెళ్లి ప్రజల యొక్క ఆరోగ్య పరిస్థితి తెలుసుకొని మెడిసిన్ అందజేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ ఆచార్య, నిఖిల, హెచ్ఎ కృష్ణ, ఫార్మసిస్టు రంగారావు, ఆశా కార్యకర్తలు తదితర సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రపంచ స్ట్రోక్ దినోత్సవం...









-ముఖ్య అతిథిగా హాజరై కార్యక్రమాన్ని ప్రారంభించిన హైదరాబాద్ పోలీస్ కమిషనర్ సజ్జనార్

-బ్రెయిన్ స్ట్రోక్ పై అవగాహన కార్యక్రమం ప్రారంభించిన యశోద హాస్పిటల్స్

-యశోద హాస్పిటల్స్ గ్రూప్ డైరెక్టర్,డాక్టర్ పవన్ గోరుకంటి..

సికింద్రాబాద్/కంటోన్మెంట్/ తెలంగాణ పత్రిక అక్టోబర్ 29:

ప్రపంచ బ్రెయిన్ స్ట్రోక్ డే సందర్భంగా సికింద్రాబాద్ యశోద హాస్పిటల్స్ ఆధ్వర్యంలో నిర్వహించిన బ్రెయిన్ స్ట్రోక్ అవగాహన కార్యక్రమాన్ని హైదరాబాద్ సిటీ పోలీస్ కమిషనర్ సజ్జనార్,యశోద హాస్పిటల్స్ గ్రూప్ డైరెక్టర్,డాక్టర్ పవన్ గోరుకంటి తో కలిసి ప్రారంభించారు.ప్రపంచ స్ట్రోక్ దినోత్సవం (వరల్డ్ బ్రెయిన్ స్ట్రోక్ డే) ప్రతి సంవత్సరం అక్టోబర్ 29న జరుపుకుంటారు.స్ట్రోక్ సంకేతాలను త్వరగా గుర్తించడం మరియు సకాలంలో వైద్య సహాయం పొందడం ద్వారా ప్రాణాలను కాపాడవచ్చు. స్ట్రోక్ యొక్క తీవ్రత, నివారణ,చికిత్స మరియు లక్షణాల గురించి ప్రజలలో అవగాహన పెంచడం దీని ముఖ్య ఉద్దేశ్యం అని అన్నారు.ఈ సందర్భంగా లిహైదరాబాద్ సిటీ పోలీస్ కమిషనర్ సజ్జనార్ మాట్లాడుతూ బ్రెయిన్ స్ట్రోక్ అంటే మెదడుకు రక్త ప్రసరణకు అంతరాయం కలగడం.ఇది మెదడు కణాలకు ఆక్సిజన్, పోషకాలు అందకుండా చేసి,కొన్ని నిమిషాల్లో మెదడు కణాలు చనిపోవడానికి దారితీస్తుంది.స్ట్రోక్ లక్షణాలను వెంటనే గుర్తించడం చాలా ముఖ్యం.ఎందుకంటే తక్షణ వైద్య సహాయం ప్రాణాలను రక్షించగలదు మరియు శాశ్వత వైకల్యాన్ని నివారించ గలదు.తాజా గణాంకాల ప్రకారం భారత దేశంలో సంవత్సరానికి సుమారుగా 1.8 మిలియన్ల కొత్త బ్రెయిన్ స్ట్రోక్ కేసులు నమోదవు తున్నట్లుగణాంకాలు చెబుతున్నాయన్నారు. గత 30 సంవత్సరాలలో 51% కొత్త కేసులు (1990లో 650,000 నుండి 2025లో 1.25 మిలియన్లకు పైగా) పెరిగాయన్నారు.బ్రెయిన్ స్ట్రోక్ యొక్క ప్రాబల్యం పాశ్చాత్య దేశాలతో పోలిస్తే మన దేశంలో యువకులలో గణనీయమైన సంఖ్యలో బ్రెయిన్ స్ట్రోక్ లు పెరిగాయని, వాయు కాలుష్యం మరియు జీవనశైలి మార్పులు వంటి అంశాలు ఈ పెరుగుదలకు దోహదం చేస్తున్నాయన్నారు. బ్రెయిన్ స్ట్రోక్ యొక్క సాధారణ లక్షణాలు ఆకస్మిక బలహీనత,ముఖం,చేయి లేదా కళ్లల్లో తిమ్మిరి,మాట్లాడటంలో లేదా అర్థం చేసుకోవడంలో ఇబ్బంది,తీవ్రమైన తలనొప్పి, చూపు మందగించడం,నడవడంలో ఇబ్బంది ఏర్పడుతుంది అన్నారు.మహిళల తో పోలిస్తే పురుషుల్లో పక్షవాతం వచ్చే అవకాశం ఎక్కువగా ఉంటుంది. అధిక రక్తపోటు, మధుమేహం,ధూమపానం,మద్యపానం, ఊబకాయం వంటి ఆరోగ్య సమస్యలు పక్షవాతం ప్రమాదాన్ని పెంచుతాయి.అందుకే వయసు పెరిగే కొద్దీ క్రమం తప్పకుండా వైద్య పరీక్షలు చేయించు కోవడం తప్పనిసరని, ముఖ్యంగా బ్రెయిన్ స్ట్రోక్ పట్ల అందరిలో మరింత అవగహన రావడం ఎంతో అవసరమని, హైదరాబాద్ సిటీ పోలీస్ కమిషనర్ సజ్జనార్ తెలిపారు. యశోద హాస్పిటల్స్ గ్రూప్ డైరెక్టర్,డాక్టర్ పవన్ గోరుకంటి మాట్లాడుతూ బ్రెయిన్ స్ట్రోక్ ట్రీట్మెంట్ కోసం అందుబాటులోకి తెచ్చిన అత్యాధునిక చికిత్స విధానం మెకానికల్ థ్రోంబెక్టమీ అని పిలువబడే ఒక కొత్త చికిత్సా సాంకేతికత చాలా మంది రోగులను వైకల్యం మరియు ప్రాణాపాయం నుండి కాపాడు తోంది.మెదడుకు రక్త సరఫరా నిలిచిపోయి నప్పుడు స్ట్రోక్ సంభవిస్తుంది, ఫలితంగా మెదడు కణాలకు తాత్కాలిక లేదా శాశ్వత నష్టం జరుగుతుంది.మెకానికల్ థ్రోంబెక్టమీ ప్రక్రియ రక్త నాళాలలో గడ్డలను క్లియర్ చేయడంలో సహాయపడుతుంది, మెదడుకు రక్త ప్రసరణను తిరిగి ఏర్పాటు చేస్తుంది. యశోద హాస్పిటల్స్ ఈ చికిత్సను అందించడంలో ముందంజలో ఉంది. ఈ అత్యాధునిక మెకానికల్ థ్రోంబెక్టమీ చికిత్స విధానం ద్వారా బ్రెయిన్ స్ట్రోక్ తరువాత కూడా తిరిగి మములు జీవితం గడపగాల్గు తున్నారు. ఈ చికిత్స బ్రెయిన్ స్ట్రోక్ ప్రారంభ లక్షణాల తర్వాత 24 గంటల వరకు చేయవచ్చు అని యశోద హాస్పిటల్స్ గ్రూప్ డైరెక్టర్,డాక్టర్ పవన్ గోరుకంటి తెలియజేసారు.ఈ అవగాహన కార్యక్రమంలో సీనియర్ న్యూరాలజిస్టు,డాక్టర్ ఆర్.ఎన్. కోమల్ కుమార్,డాక్టర్ శివరామ్ రావు, సీనియర్ న్యూరో సర్జన్లు,డాక్టర్ అయ్యాదురై, డాక్టర్ కె.యస్.కిరణ్,సికింద్రాబాద్ యశోద హాస్పిటల్ యూనిట్ హెడ్,డాక్టర్ విజయ్ కుమార్,డాక్టర్లు,మెడికల్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు..

## తుఫాన్ ప్రభావంతో పాతర్లపాడు లో ఎస్సీ కాలనీ నీటమునక

(తెలంగాణ పత్రిక అక్టోబర్ 29 ఉమ్మడి ఖమ్మం జిల్లా బ్యూరో)

తిరుమలాయపాలెం మండలం లోని పాతర్లపాడు గ్రామం లోని తుఫాను ప్రభావంతో ఎస్సీ కాలనీ మాల వాడ లో ఉన్న 30 కుటుంబాలు మునిగి తేలాడుతున్నాయి. తుఫాను ప్రభావంతో ఎస్సీ కాలనీ ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. గ్రామంలో నిన్నటి నుండి ఎడతెరిపి లేకుండా కురుస్తున్న భారీ వర్షాని కి ఇండ్లలోకి నీరు చేరి పలు కుటుంబాలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నాయి. రోడ్లు వేసే సమయంలో సైడ్ కాలువలు మర్చిపోవడం మూలంగా వర్షపు నీరు బయటకు వెళ్లే మార్గం లేకపోవడంతో గ్రామస్తులకు ఈ దుస్థితి కారణమైందని గ్రామస్తులు తెలుపుతున్నారు.



ప్రభుత్వ అధికారులు స్పందించి తక్షణమే ఎస్సీ కాలనీలో నెలకొన్న అనిచ్చితిపై స్పందించాలని కోరుతున్నారు.. తుఫాను వానలతో పాతర్లపాడు గ్రామంలోని ఎస్సీ కాలనీ ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు ఇండ్ల పక్కనే ఉన్న పొలాలకు నీరు పోయే మార్గం లేకపోవడంతో వర్షపు నీరు కాలనీకు చేరి ఇళ్లలో నిలిచిపోయింది. అధికారుల నిర్లక్ష్యంతో గ్రామపంచాయతీ వ్యవస్థ పూర్తిగా కుంటుపడిందని రోడ్లు వేసిన సైడ్ కాలువలు లేకపోవడం ప్రతి సంవత్సరం వర్షం వస్తే ప్రజలు ఆందోళన చెందుతున్నారని కాలనీలో నీరు తొలగించేందుకు వెంటనే చర్యలు తీసుకోవాలని నీటి ప్రవా మార్గాలను ఏర్పాటు చేయాలని ఎస్సీ కాలనీ వాసులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నారు.



## మొంథా తుఫాన్ ప్రభావంతో ఎడతెరిపిలేని వర్షం జనజీవనం అస్తవ్యస్తం

-ఇండ్ల కే పరిమితమైన ప్రజలు

-మండల కేంద్రంలో స్పందించి మరమ్మతులు చేయించిన

-తహసిల్దార్ లూథర్ విల్సన్ ఎంపీడీవో షేక్ సిలార్ సాహెబ్

(తెలంగాణ పత్రిక అక్టోబర్ 29 ఉమ్మడి ఖమ్మం జిల్లా బ్యూరో)

మండల వ్యాప్తంగా మంగళవారం రాత్రి నుంచి కురుస్తున్న ఎడతెరిపిలేని వర్షంతో జనజీవనం వ్యాప్తంగా మారింది మంగళవారం రాత్రి నుంచి గ్రామాల్లో బుధవారం సాయంత్రం వరకు ఉదయం 8:30 నుండి మధ్యాహ్నం రెండు గంటల వరకు 88.9% వర్షం కురిసినట్లు సంబంధిత అధికారులు తెలిపారు బుధవారం ఉదయం నుంచి వివిధ పనులకు వెళ్లవలసిన ప్రజలు ఇండ్లకే పరిమితమయ్యారు భారీ వర్షానికి మండల పరిధిలోని పలు ప్రధాన రహదారిలో వాగులు రహదారిపై వర్షపు నీరు ప్రవహించడంతో రాకపోకలకు ఇబ్బందులు ఎదురయ్యాయి మండల



పరిధిలోని పిండిప్రోలు సుబ్లేడ్ తిరుమలాయపాలెం బీరోలు కాకరవాయి బచ్చోడు పాతర్ల పాడు వెదుళ్ళ చెరువు కేశవాపురం పాతర్ల పాడు హైదర్ సాయిపేట తిప్పారెడ్డి గూడెం కొక్కిరేణి ఎర్రగడ్డ తిమ్మక్కపేట తాళ్ళచెరువు సోలిపురం పైనంపల్లి గ్రామాల్లో వర్షం ఎడతెరిపి లేకుండా కురవడంతో వీధులన్నీ జలమయమయ్యాయి దీంతో ప్రజలు తీవ్ర అవస్థలు ఎదుర్కొన్నారు ఈ సందర్భంగా తహసిల్దార్ లూథర్ విల్సన్ ఎంపీడీవో షేక్ సిలార్ సాహెబ్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర వాతావరణ శాఖ రెండు రోజుల పాటు రాష్ట్రంలో ఎడతెరిపిలేని వర్షాలు వస్తాయని ప్రకటించిన సందర్భంగా మండల పరిధిలోని గ్రామాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని రాత్రి సమయాల్లో బయటికి వెళ్లొద్దని ప్రధాన రహదారి వెంబడి వెళ్లే వాహనదారులు విద్యుత్ స్తంభాలకు వైర్లకు ప్రజలందరూ మరీ జాగ్రత్తగా ఉండాలని వారు సూచించారు మండల కేంద్రంలోని సిహెచ్సి ఆసుపత్రికి వెళ్లే రోడ్డు లో భారీ వర్షానికి ఎక్కడికక్కడ నీళ్లు నిలిచి వరద నీరు ఇండ్లలోకి చేరడంతో తహసిల్దార్ లూథర్ విల్సన్ ఎంపీడీవో షేక్ సిలార్ సాహెబ్ రెవిన్యూ ఇన్స్పెక్టర్లు సుధీర్ లక్ష్మణ్ స్పందించి జెసిబి సాయంతో వర్షపు నీరు బయటికి వదిలారు దీనికి శాశ్వత పరిష్కారం సైడ్ కాలువ నిర్మించాలని ప్రజలు కోరుతున్నారు మండల పరిధిలోని రైతులు పత్తి వరి పంట ఇదే వర్షాలు మరికొన్ని రోజులు వస్తే తీవ్ర నష్టం వాటిల్లుతుందని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

## జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల ప్రచారంలో తెలంగాణ రాష్ట్ర ఓబిసి కన్వీనర్ గరిక సుధాకర్

మేడ్చల్ జిల్లా ప్రతినిధి ఉప్పల్ అక్టోబర్ 29 తెలంగాణ పత్రిక



జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల ప్రచారంలో భాగంగా కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్ కు ఓటు వేయాలని ఎర్రగడ్డ డివిజన్లో గరక సుధాకర్ ఆధ్వర్యంలో ఇంటింటికి ప్రచారం చేస్తూ కాంగ్రెస్ అభ్యర్థి నవీన్ కుమార్ యాదవ్ ను భారీ మెజారిటీ తోని గెలిపించాలని ప్రచారం చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో గరిక సుధాకర్ కొండ స్వామి డి దయానంద్ బండ వినేష్ కొంగల శ్రీధర్ ఏరువా అశోక్ వినయ్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# జీవితంలో క్రీడలది కీలక భూమిక

-గీతం క్రీడా పోటీల ప్రారంభోత్సవంలో ప్రొఫెసర్ చిన్నప్పరెడ్డి

పటాన్చెరు నియోజకవర్గం అక్టోబర్ 29 తెలంగాణ పత్రిక

వ్యక్తిత్వ వికాసం, సృజనాత్మకత, మానసిక శ్రేయస్సు పెంపొందించడంలో క్రీడలు కీలక పాత్ర పోషిస్తాయని వరల్డ్ ఫిజికల్ ఎడ్యుకేషన్ అలయన్స్ బోర్డు డైరెక్టర్, గ్లోబల్ కమ్యూనిటీ హెల్త్ టెక్నికల్ హెడ్ ప్రొఫెసర్ చిన్నప్పరెడ్డి అన్నారు. గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం, హైదరాబాదు క్యాంపస్ స్పోర్ట్స్ డైరెక్టరేట్ ఆధ్వర్యంలో 'గస్టో-2025-26' పేరిట నిర్వహిస్తున్న మూడు రోజుల అంతర్-విశ్వవిద్యాలయ, అంతర్-కళాశాల క్రీడా పోటీలను బుధవారం ఆయన జ్యోతి ప్రజ్వలతో లాంఛనంగా ప్రారంభించారు. విభిన్న విద్యాసంస్థల నుండి పాల్గొన్న యువ క్రీడాకారులను ఉద్దేశించి ప్రొఫెసర్ చిన్నప్పరెడ్డి మాట్లాడుతూ ు "ఆట ఉద్యోగం కోసం కాదుబీ అది వినోదం, ఉత్తేజం, పునరుజ్జీవనం కోసం" అన్నారు. విద్యార్థులు తమ ఆసక్తి, అభిరుచి ప్రకారం మార్గం ఎంచుకుని జీవితాన్ని ముందుకు



తీసుకెళ్లాలని ఆయన సూచించారు. క్రీడలు వ్యక్తిలో అభ్యాసశక్తి, జ్ఞాపకశక్తి, శారీరక సామర్థ్యాన్ని పెంచుతాయని వివిధ అంతర్జాతీయ, జాతీయ ఉదాహరణలతో వివరించారు. ఈ సందర్భంగా ప్రొఫెసర్ చిన్నప్పరెడ్డిని గీతం హైదరాబాదు అదనపు ఉప కులపతి ప్రొఫెసర్ డీ.ఎస్. రావు, రెసిడెంట్ డైరెక్టర్ డీ.వి.వి.ఎస్.ఆర్. వర్మ, ఆతిథ్య-క్యాంపస్ లైఫ్ డైరెక్టర్ అంబికా ఫిలిప్, స్పోర్ట్స్ డిప్యూటీ డైరెక్టర్ డాక్టర్ ఎం. నారాయణరావు చౌదరి సత్కరించారు. గస్టో-2025-26లో క్రికెట్,



వాలీబాల్, టేబుల్ టెన్నిస్, ఫుట్‌బాల్, బ్యాడ్మింటన్, కబడ్డీ, త్రోబాల్, బాస్కెట్‌బాల్ వంటి పోటీలు జరుగుతున్నాయి. సిద్ధార్థ, ఎంజీఐటీ, ఎంఎల్ఆర్డీ, భవన్స్ లయోలా అకాడమీ, మహీంద్రా, ఎన్ఐసీఎంఏఆర్, కేఎల్‌యూ-హెచ్, వీఎన్ఆర్‌వీజేఐటీ, గీతం వంటి ప్రముఖ సంస్థల జట్లు పాల్గొంటున్నాయి. ప్రాంగణం మొత్తం క్రీడా నైపుణ్యం, సంకల్పం, స్ఫూర్తితో నిండిపోయింది. మూడు రోజుల పాటు జరిగే ఈ ఉత్కంఠభరిత పోటీలు గస్టో యొక్క నిజమైన స్ఫూర్తి ు ఆట, అభిరుచి, పట్టుదల ును ప్రతిబింబిస్తున్నాయి.

# ముధోల్ లో చిరుతపులి సంచారం

- జాగ్రత్తగా ఉండాలని అధికారులు సూచన

ముధోల్:29అక్టోబర్(తెలంగాణ పత్రిక)

నియోజకవర్గ కేంద్రమైన ముధోల్ లో చిరుత పులి సంచారం మంగళవారం రాత్రి కలకలం రేపింది. బాసర %-% భైంసా జాతీయ రహదారిపై కంటి ఆస్పత్రి వద్ద వాహనాదారులకు కనిపించింది. చిరుతపులి జాతీయ రహదారి రోడ్డు దాటి ముధోల్ ,తరోడ వ్యవసాయ పంట శివారు వైపు వెళ్లినట్లు పలు వురు పేర్కొంటున్నారు. దీంతో బుధవారం విషయం తెలుసుకున్న ఫారెస్ట్ అధికారులు లక్ష్మణ్, కృష్ణ సంఘటన స్థలాన్ని పరిశీలించారు. రోడ్డు పక్కన, వ్యవసాయ చేనులో చిరుత పాద ముద్రలను గుర్తించారు. ఈ ప్రాంతంలో చిరుత పులి



సంచరించినట్లు వారు వెల్లడించారు. పంట పొలాలకు వేళ్ళే రైతులు, పశువుల కాపారులు , కూలీలు జాగ్రత్తగా ఉండాలని ఫారెస్ట్ అధికారులు



సూచించారు. ప్రజలు ఒంటరిగా వెళ్లకుండా కలిసి గుంపులుగా వెళ్లాలన్నారు.అదేవిధంగా చుట్టుపక్కల గ్రామాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని తెలిపారు.

# భారీ వర్షాల నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

-ఎస్సై దికొండ రమేష్

ఓదెల అక్టోబర్ 29 (తెలంగాణ పత్రిక)

మండల ప్రజలకు మానేరు పరివాహక ప్రాంత ప్రజలు భారీ వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఈ సందర్భంగా ఎస్సై దికొండ రమేష్ మాట్లాడుతూ రెండు రోజులు గా కురుస్తున్న వర్షాలకు వాగులు ఉధృతంగా ప్రవహిస్తుండటంతో నీట మునిగిన రోడ్లను దాటే ప్రయత్నం చేయవద్దని సూచించారు.,




పశువుల కాపర్లు చెరువులు, ఒర్రెలు వరద కాలువలు దాటవద్దని, గూడెం నక్కల ఒర్రె కొలనూర్ వరద కాలువ రైల్వే అండర్ బ్రిడ్జిలు నీళ్లు చేరి ప్రమాదం జరిగే పరిస్థితి ఉన్నదని యువకులు సెల్ఫీల కోసం నీటి ప్రవాహం వద్దకు వెళ్లవద్దని విజ్ఞప్తి చేశారు. వాగులు దాటే ప్రయత్నం చేయవద్దని, పిల్లలు ఇంట్లో నుంచి బయటకు వెళ్లకుండా తల్లిదండ్రులు జాగ్రత్తలు పాటించాలన్నారు. . ఇప్పటికే చెరువులు, వరద కాలువలు ఒర్రెల వద్ద పోలీస్ పెట్రోలింగ్ పెంచి ప్రమాద హెచ్చరికలను తెలియజేసేలా పోలీసు సిబ్బందిని ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు.

# వల్లభాయ్ పటేల్ 150వ జయంతి వేడుకలలో పెద్ద ఎత్తున పాల్గొనాలి

-బిజెపి మండల అధ్యక్షులు కోడె రమేష్

గంభీరావుపేట తెలంగాణ పత్రిక అక్టోబర్ 29

భారతీయ జనతా పార్టీ కేంద్ర రాష్ట్ర జిల్లా అధ్యక్షుల ఆదేశాల మేరకు బుధవారం రోజున మండల అధ్యక్షులు కోడె రమేశ్ ఆధ్వర్యంలో మండల సమావేశం నిర్వహించారు ఈ సందర్భంగా మండల అధ్యక్షులు కోడె రమేశ్ మాట్లాడుతూ 2025 సంవత్సరం భారత ఉక్కు మనిషి జాతీయ ఐక్యతకు నాయకత్వం వహించిన సర్దార్ వల్లభాయ్ పటేల్ 150వ జయంతి చారిత్రాత్మకతను పురస్కరించుకుని



జిల్లాలో నిర్వహించబడే 31 అక్టోబర్ న సర్దార్ 150 యూనిటీ మార్చ్ తోపాటు సర్దార్ వల్లభాయి పటేల్ 150 వ జయంతి వేడుకలను జిల్లా కేంద్రంలో ఘనంగా నిర్వహించుకోవడానికి మండల నాయకులందరూ అధిక సంఖ్యలో పాల్గొనాలని పిలుపునిచ్చారు. ఈకార్యక్రమంలో మైనార్టీ మోర్చా జిల్లా అధ్యక్షులు వజిత్ హుస్సేన్ మండల ఉపాధ్యక్షులు మోహన్ బిద్ది నర్సింలు కార్యదర్శి మహేష్ యాదవ్ నాయకులు డాక్టర్ సత్యనారాయణ దేవేందర్ యాదవ్ నర్సింలు శ్రీనివాస్ చారి స్వామి భాస్కర్ నాయక్ స్వామి రాజేష్ నవీన్ హరీష్ దేవరాజు తదితరులు పాల్గొన్నారు.

# టార్పాలిన్ పట్టాల కొరకు రైతులు రస్తారోకో

కోటగిరి తెలంగాణ పత్రిక అక్టోబర్ 29.

కోటగిరి మండల కేంద్రంలో రైతులు ప్రధాన రహదారిపై టర్పాలిన్ పట్టాలను మార్కెట్ కమిటీ కార్యాలయం నుండి సహకార సంఘానికి టర్పాలిన్ పట్టాలను అందజేశారు.ఆ టార్పాలిన్ పట్టాలు సహకార సంఘం సిబ్బంది వారు టార్పాలిన్ పట్టాలు ఇవ్వడం లేదంటూ కోటగిరి మండల కేంద్రంలో రైతులు ప్రధాన రహదారిపై రస్తారోకో ధర్నా చేపట్టారు. రైతులు మాట్లాడుతూ.... మండల కేంద్రంలోని పెద్ద రైతులకు టర్పాలిన్ పట్టాలను ఇచ్చి చిన్న సన్నగా రైతులకు ఇవ్వకపోవడంపై సహకార సంఘ పాలకవర్గంపై సిబ్బందిపై అగ్రహం వ్యక్తం చేశారు. తుఫాన్ ఉండడంతో దాన్యం కుప్పలపై కప్పుకోవడానికి టర్పాలిన్ పట్టాలు ఇవ్వమని అడగగా వారు ఇవ్వకపోవడంపై రాస్తారోకో చేపట్టడం జరిగిందని రైతులు తెలిపారు. వర్షానికి కాటాలు చేయకపోవడం పై రైతులు మా



బాధలు ఎవరికి చెప్పుకోవాలో తెలియక నిరాసన వ్యక్తం చేశారు. పంటలు సరైన దిగుబడి రాక సతమతమవుతున్న రోజులో రైతులు పండించిన ధాన్యాన్ని వర్షానికి తడవకుండా ఉండటానికి టర్పాలిన్ పట్టాలను అడగగా కోటగిరి సహకార సంఘ పాలకవర్గ సభ్యులు సిబ్బంది సమాధానం చెప్పకపోవడంపై చాలా బాధాకరమని ఆవేదన వ్యక్తం చేశారు.రైతులు రాస్తారోకో చేపడుతున్నారని సమాచారం తెలుసుకున్న మాజీ ఎంపిటిసి కొట్టం



మనోహర్ సంఘటన స్థలానికి చేరుకొని నిరాసన చేపడుతున్న రైతులకు టర్పాలిన్ పట్టాలను అందే విధంగా కోటగిరి సహకార సంఘ సిబ్బందితో మాట్లాడి టర్పాలిన్ పట్టాలు ఇప్పిస్తానని రైతులకు భరోసా ఇవ్వడంతో ధర్నా రాస్తారోకో రైతులు విరమింప చేశారు.

# కారు గుర్తుపై ఓటు వేసి గోపన్న ఆశయాన్ని నిలబెట్టండి

-సునీత గోపీనాథ్



మేడ్చల్ జిల్లా ప్రతినిధి ఉప్పల్ అక్టోబర్ 29 తెలంగాణ పత్రిక

భారీ వర్షాన్ని సైతం లెక్కచేయకుండా ప్రచారంలో పాల్గొన్న జూబ్లీహిల్స్ నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి సునీత గోపీనాథ్ జూబ్లీహిల్స్ నియోజక వర్గం ఎల్లారెడ్డి గూడ బూతు నెంబర్ 294 295,296 లో భారీ వర్షాన్ని సైతం లెక్క చేయకుండా కారు గుర్తుపై ఓటు వేసి తనను గెలిపించాల్సిందిగా సునీత గోపీనాథ్ ఓటు అభ్యర్థన చేస్తూ ప్రచారం కొనసాగించారు వారితోపాటు ఇన్చార్జీలు మాజీ మంత్రివర్యులు ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి రాష్ట్ర నాయకులు బన్నాల ప్రవీణ్ ముదిరాజ్ సోమాజిగూడ మాజీ కార్పొరేటర్ మహేష్ యాదవ్ సోమాజిగూడ బిఆర్ఎస్ పార్టీ నాయకులు పెద్ద ఎత్తున ఇంటింటి ప్రచారంలో పాల్గొన్నారు.

## వర్షాల నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

-ఎస్సై పి అనిల్ కుమార్

గంభీరావుపేట తెలంగాణ పత్రిక అక్టోబర్ 29




రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండల ప్రజలకు మానేరు పరివాహక ప్రాంత ప్రజలకు భారీ వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఎస్సై అనిల్ కుమార్ సూచించారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ రెండు రోజులు గా కురుస్తున్న వర్షాలకు వాగులు ఉధృతంగా ప్రవహిస్తుండటంతో నీట మునిగిన రోడ్లను దాటే ప్రయత్నం చేయవద్దని సూచించారు., పశువుల కాపర్లు చెరువులు, ఒర్రెలు వరద కాలువలు దాటవద్దని యువకులు సెల్ఫీల కోసం నీటి ప్రవాహం వద్దకు వెళ్లవద్దని విజ్ఞప్తి చేశారు. వాగులు దాటే ప్రయత్నం చేయవద్దని, పిల్లలు ఇంట్లో నుంచి బయటకు వెళ్లకుండా తల్లిదండ్రులు జాగ్రత్తలు పాటించాలన్నారు మండల ప్రజలు వర్షాల నేపథ్యంలో అప్రమత్తంగా ఉండాలని తెలిపారు.

## సాకేత్ కాలనీ అభివృద్ధి కి అన్ని విధాలా కృషి చేస్తా

-ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి



మేడ్చల్ జిల్లా ప్రతినిధి ఉప్పల్ అక్టోబర్ 29 తెలంగాణ పత్రిక

సాకేత్ కాలనీ అభివృద్ధి కి అన్ని విధాలా కృషి చేస్తానని ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి హామీ ఇచ్చారు బుధ వారం కాప్రా డివిజన్ పరిధిలోని సాకేత్ కాలనీ లో రోడ్డు నీ అలాగే స్టీమ్ వాటర్ డ్రైన్ నీ 44 లక్ష రూపాయల నిధులతో ఎమ్మెల్యే ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు ఈ సందర్భగా ఆయన మాట్లాడుతూ తన దృష్టికి వచ్చిన సమస్యల పరిష్కారానికి తప్పకుండా కృషి చేస్తానని హామీ ఇచ్చారు ఈ కార్యక్రమంలో బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు భైరీ నవీన్ గౌడ్ సాకేత్ కాలనీ అధ్యక్షులు జివిఎస్‌రావు, జాయింట్ సెక్రటరీ రవీందర్‌రావు కోశాధికారి చంద్రశేఖర్ రాజేశ్వర్‌రావు నిరంజన్‌రావు జగన్ నాథ రావు శ్రీనివాసరావు సాకేత్ స్వర్ణ అధ్యక్షులు సురేందర్‌రెడ్డి కళ్యాణ్ తదితరులు పాల్గొన్నారు.



తెలంగాణ పత్రిక
TELANGANA PATRIKA TELUGU DAILY
తెలుగు దిన పత్రిక
నిజం మా నిజం



# బి ఆర్ ఎస్వి ఆధ్వర్యంలో చేపట్టిన వరంగల్ జిల్లా కలెక్టరేట్ ముట్టడి కార్యక్రమం వాయిదా...

నర్సంపేట అక్టోబర్ 29 తెలంగాణ పత్రిక




వరంగల్ జిల్లాలో తుఫాను ప్రభావంతో ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాల కారణంగా.. కాంగ్రెస్ ప్రభుత్వం విద్యార్థులకు చెల్లించవలసినటువంటి ఫీజు రియంబర్స్మెంట్ బకాయలు చెల్లించాలంటూ భారత రాష్ట్ర సమితి విద్యార్థి విభాగం బిఆర్ఎస్వి ఆధ్వర్యంలో చేపట్టిన కలెక్టరేట్ ముట్టడి కార్యక్రమాన్ని రాష్ట్ర బిఆర్ఎస్వి నాయకుల సూచన మేరకు వాయిదా వేసుకోవడం జరిగింది...త్వరలోనే మళ్లీ మాజీ శాసనసభ్యులు పెద్ది సుదర్శన్ రెడ్డి రాష్ట్ర,జిల్లా నాయకులతో చర్చించి ...తదుపరి తేదీని ప్రకటిస్తాం.. దేవోజు హేమంత్... నర్సంపేట పట్టణ బిఆర్ ఎస్వి అధ్యక్షులు

# పిల్లలకు ఈ టీకాలు వేయిస్తున్నారా?

సికింద్రాబాద్/కంటోన్మెంట్/ తెలంగాణ పత్రిక అక్టోబర్ 29:



భారత ప్రభుత్వం సార్వత్రిక టీకా కార్యక్రమం కింద క్షయ(బీసీజీ), పోలియో, ధనుర్వాతం (టెటనస్), హెపటైటిస్-బి, డిఫ్తీరియా,కోరింత దగ్గు,మెదడువాపు (హిబ్),న్యుమోకోక్కల్ వంటి 10కి పైగా టీకాలను ఉచితంగా అందిస్తోంది. ఈ టీకాల ద్వారా పిల్లల మరణాల రేటు గణనీయంగా తగ్గినట్లు వైద్యులు చెబుతున్నారు. ఇవి లేకపోతే భారతీయ సగటు ఆయుర్దాయం 30-40 ఏళ్లకే పరిమితమయ్యేదట. అందుకే ప్రతి బిడ్డకు టీకాలు వేయించడం తప్పనిసరి అని అధికారులు తెలియజేశారు.

## కోనాపూర్‌లో ఉచిత గాలికుంటు టీకాల కార్యక్రమం

-పశువుల ఆరోగ్య రక్షణ కోసం పాడి రైతులు ముందుకు రావాలన్న జిల్లా పశువైద్యాధికారి




కొడిమ్యాల అక్టోబర్ 29 తెలంగాణ పత్రిక.

కొడిమ్యాల మండలంలోని కోనాపూర్ గ్రామంలో పశువైద్య %ఁ% పశు సంవర్ధక శాఖ ఆధ్వర్యంలో ఉచిత గాలికుంటు వ్యాధి నివారణ టీకాల కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని జిల్లా పశువైద్యాధికారి డాక్టర్ ప్రకాష్ సందర్శించారు. ఈ సందర్భంగా డాక్టర్ ప్రకాష్ మాట్లాడుతూ పాడి రైతులు తమ పశువులకు గాలికుంటు టీకాలు వేయించుకోవాలని సూచించారు. టీకాల ద్వారా పశువులు వ్యాధుల నుండి రక్షణ పొందడమే కాకుండా వాటి ఉత్పత్తి సామర్థ్యం కూడా పెరుగుతుందని తెలిపారు. ఎలాంటి అపోహలు నమ్మకుండా,కేంద్ర ప్రభుత్వ ఆర్థిక సహాయంతో నిర్వహిస్తున్న ఈ ఉచిత గాలికుంటు నివారణ కార్యక్రమాన్ని వినియోగించుకోవాలని ఆయన రైతులను కోరారు. ఈ కార్యక్రమంలో మండల పశువైద్యాధికారి డాక్టర్ సైండ్ల రాకేష్,డాక్టర్ గోపతి కమలాకర్, సహాయక సిబ్బంది రాజేషం, రవీందర్ బాబు, రాజు, ఉదయ్‌తో పాటు గ్రామ పాడి రైతులు పాల్గొన్నారు.

# రేణుక ఎల్లమ్మకు ప్రత్యేక పూజలు

తెలంగాణ పత్రిక/కొల్చారం/



రేణుక ఎల్లమ్మకు ప్రత్యేక పూజలు నిర్వహించిన పుణ్య దంపతులు మెదక్ జిల్లా కొల్చారం మండలం పోతంశెట్టిపల్లి గ్రామంలో నూతనంగా నిర్వహించినటువంటి రేణుక ఎల్లమ్మ ఆలయంలో రమేష్ గౌడ్ నర్మదా రాదా పుణ్య దంపతులు వారి కుటుంబ సభ్యులతో రేణుక ఎల్లమ్మకు ప్రత్యేక పూజలు నిర్వహించారు వారి కుటుంబ సభ్యులు మాట్లాడుతూ రేణుక ఎల్లమ్మకు ప్రత్యేక పూజలు నిర్వహించడం మా అదృష్టమంటూ వారి కుటుంబ సభ్యులు తెలిపారు అలాగే రేణుక ఎల్లమ్మ ప్రజలందరినీ చల్లగా దీవించాలని అలాగే పాడిపంటలు పశువులను ప్రజలందరినీ సుఖ సంతోషాలతో ఉండాలని వారు తెలిపారు ఈ కార్యక్రమంలో పోతంశెట్టిపల్లి గౌడ్ సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# " మొంథా తుఫాన్" నేపథ్యంలో అప్రమత్తంగా ఉండండి

-ప్రజలకు తుంగతుర్తి రవి విజ్ఞప్తి

మేడ్చల్ జిల్లా ప్రతినిధి ఉప్పల్ అక్టోబర్ 29 తెలంగాణ పత్రిక

బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడనం కారణంగా ఏర్పడిన మొంథా తుఫాన్ వల్ల గత కొద్ది రోజులుగా నిరంత రాయంగా వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో తెలంగాణ రాష్ట్ర ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అత్యవసర పరిస్థితిలో మాత్రమే ఇండ్ల నుండి బయటకు రావాలని వృద్ధులు చిన్నపిల్లల పట్ల మరింత జాగ్రత్తగా ఉండాలని పీర్జాదిగూడ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు తుంగతుర్తి రవి ప్రజలకు విజ్ఞప్తి చేస్తున్నారు అదేవిధంగా ఉమ్మడి రంగారెడ్డి జిల్లాలో రెడ్ అలర్ట్ ప్రకటించిన నేపథ్యంలో పిల్లలను పాఠశాలలకు పంపకుండా తల్లిదండ్రులు జాగ్రత్తలు తీసుకోవాలని విద్యుత్ స్తంభాల పరిసరాల ప్రాంతాల్లో ప్రజలు వాహనదారులు మరింత జాగ్రత్తగా ఉండాలని తుంగతుర్తి విజ్ఞప్తి చేస్తున్నారు దిశ ను మార్చుకొని ఆంధ్రను వదిలి తెలంగాణ వైపు పయనిస్తున్న మెంత తుఫాను భద్రాచలం నుండి 50 కిలోమీటర్లు ఖమ్మం నుండి 110 కిలోమీటర్ల దూరంలో తుఫాను కేంద్రీకృతమై ఉన్నదని వాతావరణ శాఖ హెచ్చరిక ప్రజలు అప్రమత్తంగా ఉండాలని తుంగతుర్తి రవి అన్నారు.






# వేములవాడ పట్టణ వాహనదారులకు బిగ్ అలెర్ట్

-ఇకపై సీసీ కెమెరాల ఆటోమేటిక్ క్లిక్..
-సీసీ కెమెరాల ఏర్పాటుకు ప్రజలు,వ్యాపారస్తులు,ప్రజాప్రతినిధులు ముందుకు రావాలి.

వేములవాడ, అక్టోబర్,29,తెలంగాణ పత్రిక.





వేములవాడ పట్టణ పరిధిలో ట్రాఫిక్ నియంత్రణను బలోపేతం చేస్తూ,వాహనాలను ఆటోమేటిక్‌గా గుర్తించే ఆధునిక సీసీ కెమెరాలను ఏర్పాటు.ట్రాఫిక్ నిబంధనలు ఉల్లంఘించే వాహనాలు,ర్యాష్ డ్రైవింగ్ చేసే వాహనాలు,వేములవాడ పట్టణానికి వచ్చే అనుమానాస్పద వాహనాలను గుర్తించేందుకు పట్టణనికి వచ్చే 05 కీలక ప్రాంతాల్లో కెమెరాలు ఏర్పాటు. వేములవాడ పట్టణ పోలీస్ స్టేషన్‌లో ఏర్పాటు చేసిన ఆటోమేటిక్ కెమెరాను వేములవాడ అదనపు ఎస్పీ శేషాద్రిని రెడ్డితో కలసి ప్రారంభించిన జిల్లా ఎస్పీ మహేష్ బి. గితే, ఐపీఎస్.జిల్లా ఎస్పీ మాట్లాడుతూ.వేములవాడ పట్టణ పరిధిలోని కోరుట్ల బస్టాండ్, సాయిరక్ష చౌరస్తా, ఒల్డ్ బిడ్జి, తిప్పపూర్ బస్టాండ్ కరీంనగర్ నుండి వచ్చే దారి, సిరిసిల్ల నుండి వచ్చే దారిలో ఆటోమేటిక్ నంబర్ ప్లేట్ రికగ్నిషన్ సీసీ కెమెరాలు ఏర్పాటు చేయడం జరిగిందని,ఈకెమెరాల ద్వారా పట్టణంలో ట్రాఫిక్ నిబంధనలు ఉల్లంఘించే వాహనాల,ర్యాష్ డ్రైవింగ్,త్రిబుల్ డ్రైవింగ్,మైనర్ డ్రైవింగ్,సెల్ ఫోన్ డ్రైవింగ్,నంబర్ ప్లేట్లు లేకుండా తిరిగే వాహనాల నంబర్ ప్లేట్స్ ఆటోమేటిక్‌గా స్కాన్ చేసి సంబంధిత వాహనాల యజమానులకు ఈ-చాలాన్ జారీ చేయబడుతాయన్నారు. ఈఆధునిక సాంకేతిక పరిజ్ఞానం ద్వారా ట్రాఫిక్ ఉల్లంఘనలను నియంత్రించడం,చోరీ వాహనాలను గుర్తించడం,అనుమానిత వాహనాలు గుర్తించడం,నేర పరిశోధనలో వేగం పెరగడం వంటి ప్రయోజనాలు కలుగుతాయని చెప్పారు.పట్టణ ప్రజలు,వాహనదారులు ట్రాఫిక్ నిబంధనలు పాటించి హెల్మెట్, సీట్ బెల్ట్ వినియోగం,స్పీడ్ పరిమితులలో డ్రైవింగ్, మద్యం సేవించి డ్రైవ్ చేయరాదు వంటి నియమాలను కచ్చితంగా పాటించాలని సూచించారు. ఆటోమేటిక్ సీసీ కెమెరాల ఏర్పాటుకు ముందుకు వచ్చిన వేములవాడ పట్టణానికి చెందిన IMA వారిని ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.వేములవాడ పట్టణానికి చెందిన ప్రజలు, వ్యాపారస్తులు, ప్రజాప్రతినిధులు పట్టణ పరిధిలో సీసీ కెమెరాల ఏర్పాటుకు ముందుకు రావాలని జిల్లా ఎస్పీ తెలిపారు. ఈకార్యక్రమంలో పట్టణ ఇన్స్పెక్టర్ వీరప్రసాద్, రూరల్ సి.ఐ శ్రీనివాస్, ఎస్.ఐ లు రామ్మోహన్,రూరల్ ఎస్.ఐ వెంకట్రాజం,ఎల్లగౌడ్, రాజు,పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# హైదరాబాద్ లో రెడ్ క్రాస్ గర్ల్స్ హై స్కూల్ కు కొత్త శోభ..

-జిల్లా కలెక్టర్,డీఈవో సూచనలతో పాఠశాలకు పెయింటింగ్...

సికింద్రాబాద్/కంటోన్మెంట్/ తెలంగాణ పత్రిక అక్టోబర్ 29:



హైదరాబాద్ జిల్లా కలెక్టర్, డీఈవో ఆధ్వర్యంలో నగరంలోని ఇండియన్ రెడ్ క్రాస్ గర్ల్స్ హై స్కూల్ ప్రాంగణానికి కొత్త మెరుగులు అద్దేందుకు పెయింటింగ్ కార్యక్రమం ఈరోజు ఘనంగా ప్రారంభమైంది. విద్యార్థులకు ఆహ్లాదకరమైన వాతావరణాన్ని కల్పించాలనే లక్ష్యంతో చేపట్టిన ఈ కార్యక్రమానికి యునైటెడ్ వే కన్స్ట్రక్షన్ అండ్ డెవలపర్,వెల్స్ ఫార్గో అనే ఎన్జీఓలు సహకారం అందించాయి. ఈ ముఖ్య కార్యక్రమాన్ని ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ, హైదరాబాద్ బ్రాంచ్ చైర్మన్ మామిడి భీమ్ రెడ్డి ,పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు (హెచ్.ఎం) సుచిత్ర, ఎన్జీవో సభ్యులు మురళి కృష్ణ,యశ్వంత్,షేక్ అజార్ కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా మామిడి భీమ్ రెడ్డి మాట్లాడుతూ పాఠశాలలకు మౌలిక సదుపాయాలు కల్పించడం మరియు విద్యార్థులకు మెరుగైన వాతావరణాన్ని అందించడం అనేది సమాజంలో ప్రతి ఒక్కరి బాధ్యత. ఈ మంచి పనిలో భాగమైన ఎన్జీఓల సేవలు అభినందనీయం అని కొనియాడారు. ఈ పెయింటింగ్ కార్యక్రమం ద్వారా పాఠశాల భవనం ఆధునిక రూపాన్ని సంతరించుకుని, బాలికలకు ఆదర్శ వంతమైన,సురక్షితమైన విద్యా, వాతా వరణాన్ని అందిస్తుందని నిర్వాహకులు ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఎం.బి.కృష్ణ యాదవ్, టీజీవో హైదరాబాద్ జిల్లా అధ్యక్షులు డాక్టర్ కే.విద్యాసాగర్, హైదరాబాద్ జిల్లా వైస్ ప్రెసిడెంట్ అందే శ్రీధర్ రెడ్డి,జాయింట్ సెక్రెటరీ కంచుమర్, కాన్సట్రేషన్ ఆఫ్ ఇండియా రవికుమార్ , పాఠశాల సిబ్బంది, 60 మంది ఎన్జీఓల, వాలంటీర్స్ తదితరులు పాల్గొన్నారు..

# పెద్దపల్లి మున్సిపల్ కు మహర్దశ

-పట్టణ అభివృద్ధికి రూ. 62.23 కోట్లు మంజూరు
-రానున్న రోజుల్లో మరిన్ని నిధులు మరింత అభివృద్ధి
-ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు

పెద్దపల్లి, ప్రతినిధి అక్టోబర్ 29 ( తెలంగాణ పత్రిక )





పెద్దపల్లి మున్సిపల్ అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం జీవో నెంబర్ 732 ద్వారా రూ. 62 కోట్ల23 లక్షలు మంజూరు అయినట్టు పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు వెల్లడించారు. ఈ మేరకు ఆయన బుధవారం మీడియాకు పత్రిక ప్రకటన విడుదల చేశారు. అర్బన్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ డెవలప్మెంట్ ఫండ్ (యు ఐ డి ఎఫ్) ద్వారా ఇట్టి నిధులను మంజూరు చేస్తూ రాష్ట్ర మున్సిపల్ శాఖ ఉత్తర్వులు జారీ చేసినట్లు చెప్పారు. ఇట్టి నిధులతో పెద్దపల్లి మున్సిపల్ పరిధిలో ఎనిమిది ప్యాకేజీల ద్వారా అభివృద్ధి పనులను చేపట్టడం జరుగుతుందని వివరించారు. ఎన్నికల్లో ప్రజలకు ఇచ్చిన హామీ మేరకు పట్టణ అభివృద్ధియే ధ్యేయంగా పని చేయడం జరుగుతుందని వివరించారు. ఇందుకోసం ప్రత్యేక ప్రణాళికలు రూపొందించి కార్యాచరణ అమలు చేస్తున్నట్టు వివరించారు. రానున్న రోజుల్లో పట్టణంలో మరిన్ని అభివృద్ధి పనులకు చర్యలు తీసుకోవడం జరుగుతుందని చెప్పారు. జిల్లా కేంద్రమైనటువంటి పెద్దపల్లి మున్సిపల్ పరిధిలో పెరుగుతున్న జనాభాకు అనుగుణంగా ప్రజలకు మౌలిక సదుపాయాలను పెంచేందుకు శాయశక్తుల, సాధ్యమైనంత మేరకు కృషి చేయడం జరుగుతుందని స్పష్టం చేశారు. అడిగిన వెంటనే నిధుల మంజూరు కి చర్యలు తీసుకున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి, రాష్ట్ర ప్రభుత్వానికి ఎమ్మెల్యే విజయ రమణారావు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. రానున్న రోజుల్లో ప్రజల సమస్యల పరిష్కారమే ధ్యేయంగా పనిచేసేందుకు ప్రజల సహకరించాలని కోరారు.

# విజయవంతమైన శాండ్విక్ కాంట్రాక్టు కార్మికుల ఆందోళన

-శాండ్విక్ పర్మినెంట్, కాంట్రాక్టు యూనియన్ అధ్యక్షులు ు సిఐటియు రాష్ట్ర అధ్యక్షులు చుక్క రాములు నేతృత్వంలో విజయం

-జీవో నెంబర్ 4 పైన రోజుకు అదనంగా రూ.285/- వేతన పెరుగుదల

పటాన్చెరు నియోజకవర్గం అక్టోబర్ 29 తెలంగాణ పత్రిక

పటాన్‌చెరు పారిశ్రామిక ప్రాంతంలోని శాండ్విక్ పరిశ్రమలో పనిచేస్తున్న కాంట్రాక్టు కార్మికుల వేతనాల పెంపు కోసం గత రెండు నెలలుగా కొనసాగిన ఆందోళన విజయవంతమైంది. శాండ్విక్



కాంట్రాక్టు వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో, శాండ్విక్ పర్మినెంట్ యూనియన్ సహకారంతో జరిగిన ఈ పోరాటంలో, సిఐటియు రాష్ట్ర అధ్యక్షులు చుక్క రాములు ప్రత్యేక కృషితో జీవో నెంబర్ 4లో పేర్కొన్న వేతనాలకంటే అదనంగా రోజుకు రూ.285/- పెరుగుదల సాధించగలిగారు.

బుధవారం నిర్వహించిన కాంట్రాక్టు కార్మికుల జనరల్ బాడీ సమావేశంలో చుక్క రాములు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ "యాజమాన్యంపై నిరంతర వత్తిడి తెచ్చి జీవో పైన అదనంగా రూ.285 వేతన పెరుగుదల సాధించాము. కాంట్రాక్టు కార్మికుల వేతనాలు, సౌకర్యాల కోసం రాష్ట్రవ్యాప్తంగా సిఐటియు నిబద్ధంగా పోరాటం చేస్తోంది. ఈ ఉద్యమానికి ఐక్యంగా మద్దతు ఇవ్వాలి," అని అన్నారు. ఈ కార్యక్రమంలో యూనియన్ నాయకులు పి. పాండురంగ రెడ్డి, వీరారావు, బి.వీఆర్‌కే రాజు తదితరులు పాల్గొన్నారు.

# మొంథా తుఫాన్ భారీ వర్షాల పాట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

-తాహసిల్దార్ ముప్పు కృష్ణ

నల్లబెల్లి అక్టోబర్ 29 తెలంగాణ పత్రిక

నల్లబెల్లి మండలంలో మొంథా తుఫాన్ ప్రభావంతో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉన్నందున ప్రజలు అప్రమత్తంగా ఉండాలని నల్లబెల్లి తహసిల్దార్ ముప్పు కృష్ణ సూచించారు. బుధవారం ప్రకటన ద్వారా వారు మాట్లాడుతూ.. కరెంట్ స్తంభాలను, విద్యుత్ వైర్లను, ట్రాన్స్‌ఫార్మర్లను తాకకుండా జాగ్రత్త పడాలన్నారు. మ్యాన్‌హోల్స్. డ్రైనేజీల ను గమనించి పక్కన




నడవాలని, ఉధృతంగా ప్రవహిస్తున్న చెరువులు, వాగుల దగ్గరకు వెళ్లవద్దని హెచ్చరించారు వ్యవసాయ ఇతర పరిసర ప్రాంతాల్లో విష సర్పాలతో జాగ్రత్తగా ఉండాలని. పాత గోడలు పాత ఇండ్లు కూలిపోయే ప్రమాదం ఉంటుందని, అదే క్రమంలో ప్రజలు ముందస్తుగా జాగ్రత్తలు తీసుకోవాలని అత్యవసరమైతే తప్ప తప్పని పరిస్థితులలో మాత్రమే బయటకు వెళ్లాలని తల్లిదండ్రులు పిల్లలను రోడ్లపైకి రానీయకుండా జాగ్రత్తలు తీసుకోవాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

# మల్కాజ్ గిరి ఎంపీ ఈటల రాజేందర్ ను కలిసిన ఉప్పల్ ఎమ్మెల్యే

మేడ్చల్ జిల్లా ప్రతినిధి ఉప్పల్అక్టోబర్ 29తెలంగాణ పత్రిక

హనుమాన్ ఆలయం ఉప్పల్ భాగాయత్ వెనుక మంజూరైన ఎస్ టీ పీ ప్లాంట్ స్థానాన్ని మార్చమని ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి మల్కాజ్ గిరి ఎంపీ ఈటల రాజేందర్ ను మర్యాద పూర్వకంగా కలిసి వినతపత్రం అందజేశారు ఉప్పల్ భాగయత్‌లోని హనుమాన్ ఆలయం సమీపంలో హైదరాబాద్‌లోని హెచ్ ఎం డబ్ల్యు ఎస్ %డ% ఎస్ బి మంజూరు చేసిన మురుగునీటి శుద్ధి కర్మాగారం ( ఎస్ టి పి ) నిర్మాణంపై నాలుగు కాలనీలు 1 కూర్మా నగర్ 2 ఉప్పల్ హిల్స్ 3 లక్ష్మీ నరసింహ నగర్ 4. సమదాన్ సొసైటీ నివాసితులు తీవ్రమైన అభ్యంతరాలను వ్యక్తం చేస్తూ అలాగే ఈ నాలుగు కాలనీలకు ఈ ప్రదేశం దగ్గరగా ఉంది ఇక్కడ 1997 నుండి దాదాపు 2,000 కుటుంబాలు నివసిస్తున్నాయి. ఈ నివాస ఉండడంఎస్ టి పి ఏర్పాటు వల్ల దుర్వాసన వస్తుందని, బ్యాక్టీరియా



వ్యాప్తి చెందుతుందని, గాలి పర్యావరణ కాలుష్యం సంభవిస్తుందని తద్వారా నివాసితుల ఆరోగ్యం శ్రేయస్సుపై ప్రభావం చూపు తుందని నివాసితులు ఆందోళన వ్యక్తం చేశారు పైన పేర్కొన్న విషయాలను దృష్టిలో ఉంచుకుని, ప్రతిపాదిత ఎస్ టీ పీ స్థానాన్ని పునఃపరిశీలించి, నివాసితుల అసౌకర్యాన్ని నివారించడానికి వారి ఆరోగ్యం శ్రేయస్సును కాపాడటానికి దానిని ప్రత్యామ్నాయ నాన్-రెసిడెన్షియల్ ప్రాంతానికి మార్చమని నేను



హైదరాబాద్ మెట్రోపాలిటన్ వాటర్ సప్లై -సీవరేజ్ బోర్డ్ ( హెచ్ ఎం డబ్ల్యు ఎస్ - ఎస్ బి ) మేనేజింగ్ డైరెక్టర్ తో మాట్లాడు తాను అని ఎంపీ ఈటల రాజేందర్ ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డికి హామీ ఇచ్చారు ఈ విషయంలో వీలైనంత త్వరగా అవసరమైన చర్యలు తీసుకోవాలని వారు కోరారు ఈ కార్యక్రమంలో పలువురు నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# మొంథా తుఫాను కారణంగా తడిసిన ధాన్యం చివరి గింజతో సహా కొనుగోలు చేస్తాం








- ఝాన్సీ రాణి

-రైతుల కళ్ళలో భరోసా నింపిన వ్యవసాయ మార్కెట్ చైర్మన్ తౌటం ఝాన్సీ రాణి

-పలు గ్రామాలలో ఐకేపీ కొనుగోలు కేంద్రాలను ప్రారంభించిన వ్యవసాయ మార్కెట్ చైర్మన్

కమలాపూర్ తెలంగాణ పత్రిక ప్రతినిధి ( అక్టోబర్ 29)

హనుమకొండ జిల్లా కమలాపూర్ మండల పరధిలో శ్రీరాములపల్లి, మాదన్నపేట, శనిగరం, నేరెళ్ల ,పంగిడిపల్లి, మర్రిపల్లిగూడెం, గుండేడు గ్రామాలలో ఐకేపీ ధాన్యం కొనుగోలు కేంద్రాలను వ్యవసాయ మార్కెట్ చైర్మన్ తౌటం ఝాన్సీరవీందర్ చేతుల మీదుగా ప్రారంభించారు. ఈ సందర్భంగా వ్యవసాయ మార్కెట్ చైర్మన్ తౌటం ఝాన్సీ రాణి రవీందర్ మాట్లాడుతూ,ఐకేపీ ద్వారా రైతుల వద్ద నుండి బుధవారం ఏర్పడిన వాయుగుండం ద్వారా కురుస్తున్న "మొంథా తుఫాన్" వలన తడిసిన ధాన్యం చివరి గింజతో సహా కొనుగోలు చేయడం జరుగుతుందని, రైతులు ఎలాంటి ఆందోళన చెందవలసిన అవసరం లేదని ,బోనస్ కూడా సత్వరమే ప్రభుత్వం చెల్లిస్తుందని తెలిపరు. ఈ సందర్భంగా రైతులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా చూడాలని ఐకెపి సిబ్బంది, అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ వైస్ చైర్మన్ దేశిని ఐలయ్య గౌడ్ ,ఐకేపీ ఏపీఎం లలిత మాజీ సర్పంచ్ గుండవు చరణ్ పటేల్,డైరెక్టర్లు కెత్తే విజయేందర్ ,చకిలం దయాకర్ యాకూబ్ పాషా ,నెగ్గుల లింగయ్య, కాంగ్రెస్ నాయకులు గూడెపు మొగిలయ్య, దూడ శ్రీకాంత్, నాంపల్లి ప్రభాకర ప్రజాపతి, తాటిపాముల రాములు, అబ్బరవేణి అనిల్, బాలపూరి కనకరత్నం, డాక్టర్ విజయేందర్ ,డాక్టర్ రాజు, సురేందర్రాజు ఉపాసికృష్ణ, ఐకెపి సిబ్బంది ఎస్ ఎచ్ జి సభ్యులు హమాలీలు తదితరులు పాల్గొన్నారు.

# విద్యుత్ పట్ల ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలి

- విద్యుత్ శాఖ ఏఈ గడ్డం నరేందర్ రెడ్డి

(తెలంగాణ పత్రిక అక్టోబర్ 29 ఉమ్మడి ఖమ్మం జిల్లా బ్యూరో)

మొంథా తుపాను ప్రభావంతో కుండపోతగా కురుస్తున్న అతి భారీ వర్షాల నేపథ్యంలో విద్యుత్ వినియోగదారులందరు అప్రమత్తంగా ఉండాలని తిరుమలాయపాలెం ఎలక్ట్రిసిటీ ఇంజనీర్ గడ్డం నరేందర్ రెడ్డి స్పష్టం చేశారు . భారీ వర్షాల వలన విద్యుత్ ప్రమాదాలు చోటు చేసుకునే అవకాశం ఎక్కువగా ఉంటుంది కనుక కాబట్టి విద్యుత్ వినియోగదారులందరు అత్యంత అప్రమత్తతతో ఉండి అవసరమైన జాగ్రత్తలు తీసుకోవాలని కోరుతున్నామన్నారు . . విద్యుత్ భద్రత కోసం పాటించవలసిన సూచనలు: వర్షాలు పడుతున్న సమయంలో, లేదా తడి ప్రదేశాల్లో తడిగా ఉన్న చేతులతో స్విచ్‌లు, మీటర్లు, ప్లగ్‌లు లేదా వైర్లు



తాకకండి. ఎక్కడైనా తెగిపోయిన విద్యుత్ తీగలు కనిపించినప్పుడు వాటి దగ్గరికి వెళ్లకుండా, వెంటనే మీ సమీప లైన్‌మన్‌కి లేదా 1912 టోల్ ఫ్రీ నంబర్‌కి సమాచారం ఇవ్వండి. తక్కువ ఎత్తులో వెళ్లే విద్యుత్ తీగల కింద వాహనాలు నడపకండి, పశువులను తీసుకెళ్లకండి. పిల్లలను విద్యుత్ పరికరాల దగ్గర ఆడనీయకుండా దూరంగా ఉండేటట్లు చూడాలి . పొలాల్లో లేదా బోర్‌వెల్‌ల వద్ద పనిచేసే సమయంలో తడి నేలపై నిలబడి విద్యుత్ మోటార్ స్విచ్‌లు ఆన్/ఆఫ్ చేయకండి. విద్యుత్ పరికరాల్లో తడినీరు ఉంటె వాటిని వినియోగం నుండి తొలగించండి వరద ప్రభావిత ప్రాంతాల్లో నీటిలో మునిగిన విద్యుత్ పరికరాలను తాకకుండా ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలని తిరుమలాయపాలెం ఎలక్ట్రిసిటీ ఇంజనీర్ గడ్డం నరేందర్ రెడ్డి తెలిపారు

## జీలకుంట గ్రామంలో పశువులకు గాలికుంటు టీకాలు



ఓదెల అక్టోబర్ 29 (తెలంగాణ పత్రిక)

ఓదెల మండలంలోని జీలకుంట గ్రామంలో పశువైద్యాధికారి డాక్టర్ మల్లేశం ఆధ్వర్యంలో పశువులకు గాలికుంటు టీకాలు వేశారు ఈ సందర్భంగా డాక్టర్ మల్లేశం మాట్లాడుతూ మండల వ్యాప్తంగా ఆవులు గేదలు ఇతర పశువులకు ఉచితంగా గాలికుంటు టీకాలు ఉచితంగా వేయడం జరుగుతుందని ప్రతి ఒక్క రైతు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని ప్రతి గ్రామంలో గాలి కుంటు వ్యాధి టీకాలు వేయడం జరుగుతుందని ప్యాడి రైతులు ప్రతి ఒక్కరు పశువులకు ఆవులకు గేదెలకు వేసుకోవాలని తెలిపారు ఈ కార్యక్రమంలో ఓదెల పశు వైద్యాధికారి మల్లేశంతో పాటు గోపాలమిత్ర వైద్యులు గోపతి ప్రవీణ్ తో పాటు రైతులు పాల్గొన్నారు.

## కార్తీక మాస అష్టమి కాలభైరవ స్వామి ఆలయంలో కార్తీకమాస అష్టమి పూజలు

-ఉష బాలకృష్ణ పంతులు ఆధ్వర్యంలో హెూమాలు

-కార్తీక మాసం నిత్యం ఆకాశ దీపాలంకరణ పూజలు



మేడ్చల్ జిల్లా ప్రతినిధి ఉప్పల్ అక్టోబర్ 29 తెలంగాణ

ఉప్పల్ హెచ్ ఎం డి ఏ లే అవుట్ భగయత్ నందు స్వయంభుగా వెలసిన కాలభైరవ స్వామి ఆలయంలో కార్తీకమాస అష్టమి సందర్భంగా అభిషేకము అర్చన విశేష పూజలు జరిగాయి వర్షాన్ని సైతం లెక్కచేయకుండా అధిక సంఖ్యలో భక్తులు కాలభైరవుని పూజలో పాల్గొని ఆలయ పూజారి రామకృష్ణ పంతులు స్వామివారి దీవెనలను భక్తులకు అందించారు అనంతరము ఉష బాలకృష్ణ పంతులు ఏర్పాటు చేసిన అష్టమి హెూమాలలో భక్తులు పాల్గొని స్వామివారి అన్న ప్రసాద వితరణ స్వీకరించి స్వామివారి అనుగ్రహము పొందారు ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ అశేష భక్త జనం తదితరులు పాల్గొన్నారు కార్తీక మాసం సందర్భంగా ప్రతిరోజు సాయంత్రం కాలభైరవ స్వామి పూజ అర్చన అనంతరం ఆకాశ దీపాలంకరణ పూజలు చేయడం జరుగుతుంది.

## ఏఐసీసీ ఎస్సీ విభాగం నేషనల్ కోఆర్డినేటర్ గా నియమితులైన సందర్భంగా ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్

-నాగరిగారి ప్రితం ను కలసి సన్మానించిన

-గద్దల రమేష్,టీపీసీసీ ఎస్సీ సెల్ రాష్ట్ర కన్వీనర్

కొత్తగూడెం ఆర్ సి అక్టోబర్ 29 (తెలంగాణ పత్రిక )

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, అల్ ఇండియా కాంగ్రెస్ కమిటీ (ఏఐసీసీ) ఎస్సీ విభాగం నేషనల్ కోఆర్డినేటర్ గా నియమితులైనా రాష్ట్ర ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ నగరిగారి ప్రితం ను టీపీసీసీ ఎస్సీ సెల్ రాష్ట్ర కన్వీనర్ గద్దల రమేష్ బుధవారం హైదరాబాద్ లోని అయన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిశారు ఈ సందర్భంగా నాగరిగారి ప్రితం కు గద్దల రమేష్ శుభాకాంక్షలు తెలిపి పూలబొకే అందించి శాల్వతో సన్మానించారు ఈ సందర్భంగా గద్దల రమేష్ మాట్లాడుతూ నాగరిగారి ప్రితం జాతీయ కాంగ్రెస్ లో మరెన్నో ఉన్నత పదవులు పొందాలని ఆకాంక్షించినట్లు తెలిపారు.



## చెక్ పోస్ట్ తనిఖీ చేసిన సివిల్ సప్లై అధికారి హన్మాండ్లు.

పోతంగల్ తెలంగాణ పత్రిక అక్టోబర్ 29.

పోతంగల్ మండల కేంద్రంలో మంజీరా నది వద్ద ఏర్పాటు చేసిన చెక్పోస్ట్ ను సివిల్ సప్లై అధికారి డి టి హన్మాండ్లు తనిఖీ చేశారు. తెలంగాణ రాష్ట్రంలోకి మహారాష్ట్ర నుంచి అక్రమంగా వచ్చే వరి ధాన్యాన్ని రాకుండా ప్రతి ఫోర్ వీలర్ వాహనాలను ట్రాక్టర్లను తనిఖీలను చేపట్టాలని చెక్ పోస్ట్ విధులు నిర్వహిస్తున్న పోలీస్ అధికారులకు ఆదేశించారు. ఆయన వెంట హెగ్డోల్లి ఏఈఓ శంకర్ పోలీస్ కానిస్టేబుల్ మల్కయ్య పోలీస్ సిబ్బంది పోతంగల్ రెవెన్యూ సిబ్బంది తదితరులు ఉన్నారు.



# బి టి పి ఎస్ నిర్వాసిత గ్రామాల అభివృద్ధి పట్ల వివక్షతను వీడాలి

-నిర్వాసిత గ్రామాల అభివృద్ధిపై దృష్టి సారించాలి.

-సిపిఐ (ఎంఎల్) మాస్ లైన్ (ప్రజాపంథా) మణుగూరు డివిజన్ కార్యదర్శి ఆర్. మధుసూదన్ రెడ్డి.

పినపాక,, అక్టోబర్ 29(తెలంగాణ పత్రిక)



బి టి పి ఎస్ నిర్వాసిత గ్రామాల అభివృద్ధి పట్ల ప్రభుత్వం వివక్షతను విడనాడి, నిర్వాసిత గ్రామాల అభివృద్ధి పై దృష్టి సారించాలని సిపిఐ (ఎంఎల్) మాస్ లైన్ (ప్రజాపంథా) మణుగూరు డివిజన్ కార్యదర్శి ఆర్. మధుసూదన్ రెడ్డి. ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బి టి పి ఎస్, సి ఎస్ ఆర్ నిధుల కింద ఇప్పటి వరకు 21 కోట్ల 35 లక్షల 49వేల రూపాయలు విడుదల చేస్తే, నిర్వాసిత గ్రామాల అభివృద్ధికి కేటాయించింది శూన్యం అన్నారు. ఈ నిధులను హరితహారం స్కీం కింద సిద్దిపేట జిల్లా, సిద్దిపేట టౌన్ కు కోటి రూపాయలు, ఎల్ ఈ డి లైట్స్ పేరుతో డోర్నకల్, మహబూబాబాద్ నియోజకవర్గాలకు 70 లక్షల 88,000, రూపాయలు, ఎల్ఈడి అండ్ ఎల్ఈడి బేస్డ్ సోలార్ స్ట్రీట్ లైట్స్ పేరుతో జయశంకర్ భూపాలపల్లి జిల్లా, రామప్ప గుడి వద్ద బొటానికల్ గార్డెన్ అభివృద్ధికి 49 లక్షల 98,000 వేల రూపాయలు, అదే పేరుతో ఇల్లందు, పినపాక నియోజకవర్గాలకు 67 లక్షల రూపాయలు, ఎల్ఈడి బల్బ్, సోలార్ మెకానిజం పేరుతో వరంగల్ రూరల్ జిల్లాలోని మండలాలకు 12 లక్షల 69,000 వేల రూపాయలు, స్ట్రీట్ లైట్స్ సిస్టం సీతారాంపురం నుండి జానంపేట వరకు, మరియు మణుగూరు, మరియు బయ్యారం క్రాస్ రోడ్ నుండి పినపాక వరకు పేరుతో 2 కోట్ల 12 లక్షల 37,000 రూపాయలు, ఏడూళ్ల బయ్యారం క్రాస్ రోడ్, మరియు పాల్వంచ టౌన్ లో సీసీ కెమెరాల కోసం 20 లక్షల రూపాయలు ఇలా తదితర పేర్లతో ఖర్చు చేశారు తప్ప నిర్వాసిత గ్రామాలను పట్టించుకోలేదన్నారు. ఇది అన్యాయం అన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వము, ప్రభుత్వ అధికారులు నిర్వాసిత గ్రామాలపై వివక్షత విడనాడి, నిర్వాసిత గ్రామాల అభివృద్ధి పట్ల దృష్టి సారించాలని ప్రభుత్వాన్ని, ప్రభుత్వ అధికారులను డిమాండ్ చేశారు. నిర్వాసిత గ్రామాల అభివృద్ధి పట్ల నిర్లక్ష్యం ప్రదర్శిస్తే మా పార్టీ ఆధ్వర్యంలో కలిసి వచ్చే అన్ని పార్టీలను, సంఘాలను కలుపుకొని ఆందోళన ఉధృతం చేస్తామన్నారు.

# తుఫాన్ తగ్గేవరకు ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

- ఎంపీడీవో కృష్ణయ్య, ఎస్సై కృష్ణదేవ



ఊరుకొండ అక్టోబర్ 29 (తెలంగాణ పత్రిక)

నాగర్ కర్నూలు జిల్లా ఊరుకొండ మండలంలో బుధవారం రోజు మోంథా తుఫాన్ వర్షాలు భారీగా కురుస్తున్న సందర్భంగా మండల పరిధిలోని గ్రామాల ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా ఎంపీడీవో కృష్ణయ్య, ఎస్సై కృష్ణదేవ చూడడం జరిగింది, వర్షాల కారణంగా రోడ్లపై, అలుగులపై పారుతున్న నీటి అంచనాను గుర్తించి రాకపోకలు నివారించుటకు తగు జాగ్రత్తలు తీసుకోవడం జరిగింది. ఈ సందర్భంగా ఊర్కొండపేట నుండి నర్సంపల్లి వెళ్లే దారిలో, జకినాలపల్లి నుండి ఊర్కొండపేట, జకినాలపల్లి నుండి జిల్లెల్ల రోడ్లపై నీటి ప్రవాహన్ని పరిశీలించి జకినాలపల్లి నుండి జిల్లెల్ల వెళ్లే దారిలో రాకపోకలు జరుగకుండా రోడ్డుపై కంపచెట్లతో కంచె వేయడం జరిగింది. అలాగే నర్సంపల్లి గ్రామ పరిధిలోని రేకులకుంట చెరువు కట్ట ఉపరితలం పైభాగం వరకు నీరు చేరినందున ముందు జాగ్రత్త చర్యలు తీసుకొనుటకు గ్రామస్తులతో పాటు ఇరిగేషన్ శాఖ అధికారులకు ఇసుక బస్తాలు సిద్ధంగా ఉంచుకొనుటకు తగు సూచనలు చేయడం జరిగింది. రాంరెడ్డిపల్లి, ముచ్చర్లపల్లి రహదారిపై కూడా రాకపోకలు నివారించడం జరిగింది. రాచాలపల్లి, ఊర్కొండపేట గ్రామాల్లోకొన్ని ఇండ్లలోకి నీరు చేరడంతో నీటి తరలింపు చర్యలు పంచాయతీ కార్యదర్శుల ద్వారా చేపట్టడం జరిగింది. వారిని బంధువుల ఇండ్లలో నివాసం ఉండుటకు చర్యలు తీసుకోవడం జరిగింది. అన్ని గ్రామాల్లో పంచాయతీ కార్యదర్శులు అప్రమత్తంగా ఉంటూ ఎప్పటికప్పుడు సమాచారం ఇచ్చుటకు ఆదేశాలు ఇవ్వడం జరిగింది. ఇలాంటి ప్రకృతి వైపరీత్యాల సమయంలో ఎవరైనా పంచాయతీ కార్యదర్శులు విధులపట్ల నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు తీసుకోబడునని, తుఫాన్ తగ్గేవరకు అందరు అప్రమత్తంగా ఉండి జాగ్రత్తలు తీసుకోవాలని చెప్పడం జరిగింది. ఎవరికి ఎలాంటి సమస్య వచ్చినా వెంటనే తనకు తెలియజేయాలని ఎస్సై కృష్ణదేవ అన్నారు. ఈ సందర్భనలో ఎంపీడీవో, ఎస్సై తోపాటు,పోలీస్ సిబ్బంది, ఇబ్రహీం, పంచాయతీ కార్యదర్శి, బాలకృష్ణ, ఏ. ఈ, ఇరిగేషన్ తదితరులు పాల్గొనడం జరిగింది.



# ముంచుకొస్తున్న మొంథా తుఫాన్..తీవ్రమైతున్న వర్షాలు..








-చేతికి అందివచ్చిన వరి పంటలు.. అల్లాడుతున్న అన్నదాతలు...

-మరో రెండు రోజులు పొంచి ఉన్న తుఫాన్ గండం..

-జాగ్రత్త వహించాలన్న వాతావరణ అధికారులు...

వీణవంక ప్రతినిధి, అక్టోబర్ 29( తెలంగాణ పత్రిక).

తెలుగు రాష్ట్రాలలో ఇటీవల ఏర్పడిన మొంథా తుఫాన్ ఉగ్ర రూపం దాల్చింది. తుఫాన్ దాటికి తెలుగు రాష్ట్రాల్లో ప్రజలు, అన్నదాతలు విల్లులాడుతున్నారు. తెలంగాణ రాష్ట్రంలోని పలు జిల్లాలకు వాతావరణ శాఖ రెడ్ అలర్ట్ జారీ చేసింది. కరీంనగర్ జిల్లా వీణవంక మండలంలో బుధవారం అధిక వర్షపాతంతో 26 గ్రామాలలో ప్రజలు, వ్యాపారస్తులు, కార్మికులు, కర్షకులు, వ్యవసాయదారులు, విద్యార్థులు, ఉద్యోగులు, ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. వీణవంక మండల వ్యాప్తంగా భారీ వర్షాలతో సాధారణ జన జీవనం స్తంభించింది. కుంటలు, లోయలు, లోతట్టు ప్రాంతాలు జలమయం అయ్యాయి. అన్నదాతలు వరి ధాన్యాన్ని సంరక్షించుకునేందుకు అతలాకుతలమయ్యారు. ఇటీవలే కొంతమంది రైతులు వరి కోతలు ప్రారంభించి సంతోషంతో వరి ధాన్యాన్ని ఆరబెట్ట సమయంలో తుఫాన్ రావడంతో పరదాలతో వరి ధాన్యం కుప్పలను కాపాడుకుంటున్నారు. చేతికొచ్చిన వరి పంటలు అధిక వర్షాల వల్ల నీరు నిలవ ఉండడంతో వరి చేనులు నేల ఓరగడంతో వరి ధాన్యం పూర్తిగా దెబ్బతింటుందని, ఆరు నెలల కష్టం తుఫాన్ వల్ల నష్టపోతున్నామని, తీవ్ర వర్ష ప్రభావం వల్ల మండలంలోని పత్తి చేనులో దిగుబడి తగ్గిందని, మళ్లీ తుఫాన్ రాకతో తెచ్చిన అప్పులే మిగిలాయని అన్నదాతలు విలవలాడుతున్నారు. మరో రెండు రోజుల తుఫాన్ ప్రభావం రాష్ట్ర వ్యాప్తంగా ఉండునట్లు వాతావరణ శాఖ అధికారులు తెలుపుతున్నారు. రాష్ట్రంలోని ప్రజలందరూ తుఫాను పట్ల అప్రమత్తంగా ఉండాలని, జిల్లా మండల అధికారులు ఆదేశించారు. తెలంగాణ ప్రభుత్వం వ్యవసాయ అధికారులతో గ్రామ గ్రామాన తుఫాన్ వల్ల నష్టపోయిన రైతులను వరి, పత్తి చేనులపై ప్రత్యేక సర్వే నిర్వహించి, రైతులను ఆదుకోవాలని రైతు సోదరులు వేడుకుంటున్నారు.

# వర్షాల దృష్ట్యా ప్రజలు,రైతులు అధికారులు అప్రమత్తంగా ఉండాలి

-వరంగల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి తక్కలపల్లి రవీందర్ రావు...

-తుపాను ప్రభావంతో రైతులు నష్టపోకుండా చూడాలి

- జిల్లా అధికారులను ఆదేశించిన తక్కలపల్లి రవీందర్ రావు.

నర్సంపేట అక్టోబర్ 29 తెలంగాణ పత్రిక



వరంగల్ జిల్లా వాతావరణ శాఖ జిల్లాకు రెడ్ అలర్ట్ చేసిన నేపథ్యంలో... క్షేత్ర స్థాయిలో అధికారులు అప్రమత్తంగా ఉంటూ రైతులు, ప్రజలకు ఇబ్బందులు కలగకుండా పటిష్ట చర్యలు చేపట్టాలని వరంగల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి తక్కళ్లపెల్లి రవీందర్ రావు అధికారులను ఆదేశించారు. జిల్లా అధికారులతో తక్కళ్లపెల్లి రవీందర్ రావు మాట్లాడుతూ..తుఫాను ప్రభావంతో కురుస్తున్న వర్షాల వల్ల...రైతులకు నష్టం వాటిల్లకుండా వ్యవసాయ, మార్కెటింగ్,రెవిన్యూ,ఆర్డీ ఓ సంబందిత శాఖల అధికారులు సమన్వయంతో ముందు జాగ్రత్త చర్యలు తీసుకోవాలని అన్నారు. అధికారులు గత అనుభవాలను దృష్టిలో ఉంచుకొని అప్రమత్తంగా ఉంటూ అవసరమైతే లోతట్టు ప్రాంతాల్లో ఉన్న ప్రజలను ముందస్తుగా సురక్షిత ప్రాంతాలకు తరలించాలన్నారు. పునరావస కేంద్రాల్లో అన్ని ఏర్పాట్లు చేసి ప్రజలకు తరలించేలా పూర్తి సన్నదతో ఉండాలని అధికారులకు సూచించారు. జిల్లాల్లోని అన్ని చెరువులు నిండి ఉన్నందున,ఆయా లోతట్టు ప్రాంతాల్లో ముందస్తుగా పునరావస కేంద్రాలను సిద్ధం చేసుకోవాలన్నారు. జిల్లా వ్యాప్తంగా జిల్లా మండల అధికారులు క్షేత్రస్థాయిలో ఉండి ముఖ్యంగా తాసిల్దారులు,ఆశా వర్కర్లు, అంగన్వాడి వర్కర్లు గ్రామాల్లో క్షేత్రస్థాయిలో తిరుగుతూ ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూడాలన్నారు. చెరువులు నిండి వంకలన్నీ ఉధృతంగా ప్రవహించనున్న నేపథ్యంలో తాసిల్దార్లు,ఎంపీడీవోలు తమ మండల పరిధిలోని లు గ్రామాలు జల మాయమయ్యే ప్రాంతాల్లో ఎటువంటి ఆటంకాలు కలగకుండా పర్యవేక్షిస్తూ తక్షణ చర్యలు చేపట్టాలన్నారు. ల్లాలో ఎక్కడైనా వరద ఉద్ధృతితో రోడ్లు తెగిపోయిన ఉధృతంగా ప్రవహించిన ఆయా ప్రాంతాల్లో ఆ గ్రామ ప్రజలు వెళ్లవద్దని బ్యారికలు ఇతర పరికరాలు ఏర్పాటు చేసి ప్రమాదాల బారిన పడకుండా చూడాలన్నారు. వర్షాలకు లోతట్టు ప్రాంతాలు జలమయ్యే అవకాశం ఉంటుందని,కావున రోడ్డు రవాణా విద్యుత్ సరఫరా లో అంతారం ఏర్పడి ప్రజలు ఇబ్బందులు పడకుండా రెవెన్యూ, విద్యుత్,రోడ్ల భవనాల శాఖ అధికారులు సమన్వయంతో ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు. నీటిపారుదల శాఖ అధికారులు చెరువులు కుంటలు లోని నీటిమట్టలను ఎప్పటికప్పుడు గమనిస్తూ ప్రజలను అప్రమత్తం చేయాలన్నారు. ప్రజలు అత్యవసరం అయితే తప్ప బయటకు వెళ్లొద్దని సూచించారు. నీటిపారుదల శాఖ అధికారులు వారి వారి పరిధిలోని చెరువులను నిత్యం పర్యవేక్షిస్తూ ఏదైనా అత్యవసర మరమ్మతులు ఉన్నచో యుద్ధ ప్రాతిపదికన చేపట్టి పూర్తి చేయాలన్నారు. భారీ వర్షాలు కురుస్తున్న దృష్ట్యా అధికారులు,ప్రజలు అప్రమత్తంగా ఉండాలని వరంగల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి తక్కల పెల్లి రవీందర్ రావు అన్నారు.

# రొంపికుంట పంచాయతీ కార్యదర్శి ను విధుల నుంచి తొలగింపు

అక్రమాలకు పాల్పడితే కఠిన చర్యలు

– జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష

పెద్దపల్లి, ప్రతినిధి అక్టోబర్29 ( తెలంగాణ పత్రిక )



ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం సంబంధించి ఎటువంటి అక్రమాలకు పాల్పడిన కఠిన చర్యలు తీసుకుంటామని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష స్పష్టం చేశారు. బుధవారం కమాన్ పూర్ మండలం రొంపికుంట గ్రామం జూనియర్ పంచాయతీ కార్యదర్శి ఎం. తిరుపతి విధుల నుంచి తొలగిస్తూ జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష ఉత్తర్వులు జారీ చేశారు. వారధి సొసైటీ ఔట్ సోర్సింగ్ విధానం ద్వారా కమాన్ పూర్ మండలం రొంపికుంట గ్రామానికి జూనియర్ పంచాయతీ కార్యదర్శి గా విధులు నిర్వహిస్తున్న ఎం.తిరుపతి ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల నుంచి డబ్బులు వసూలు చేస్తున్నట్లు వచ్చిన ఆరోపణల పై విచారణ చేసిన కలెక్టర్, అక్రమాలకు పాల్పడినట్లు తేలడంతో వెంటనే సంబంధిత ఔట్ సోర్సింగ్ ఉద్యోగ సేవలను టర్మినేట్ చేస్తూ నిర్ణయం తీసుకున్నారు. ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా ఇందిరమ్మ ఇండ్ల పథకం అమలు చేస్తుందని, ఈ పథకం అమలులో ఎటువంటి అక్రమాలకు పాల్పడినా అత్యంత కఠిన చర్యలు ఉంటాయని కలెక్టర్ స్పష్టం చేశారు.

# నూతన ఎంపీడీవోకు సన్మానించిన కాంగ్రెస్ నాయకులు

కోటగిరి తెలంగాణ పత్రిక అక్టోబర్ 29.



తెలంగాణ రాష్ట్రంలో ఇటీవల గ్రూప్ వన్ ఫలితాలు విడుదల కావడంతో కోటగిరి మండల అభివృద్ధి అధికారిగా మహబుబబాద్ జిల్లా కేసముద్రం మండలానికి చెందిన విష్ణు కోటగిరి ఎంపీడీవో పదవి బాధ్యతలు చేపట్టారు. ఆయనకు స్థానిక నాయకులు మండల కేంద్రంలోని మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో నూతన ఎంపీడీవో విష్ణును స్థానిక మండల కాంగ్రెస్ నాయకులు మాజీ ఎంపీటీసీ కొట్టం మనోహర్ బర్ల మధు శాలువాతో ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఎంపీడీవో విష్ణు మాట్లాడుతూ..... మండలంలోని ప్రజలకు అధికారులకు వివిధ గ్రామాల ప్రజలకు అందుబాటులో ఉంటూ మండల పరిషత్ కార్యాలయంలోని వివిధ శాఖల సమస్యలను పరిష్కరిస్తూ సహాయ సహకారాలు అందిస్తానన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ కొట్టం మనోహర్ బర్ల మధు స్థానిక రైతులు తదితరులు ఉన్నారు.

# కాఫెడు స్వచ్ఛంద సంస్థ డైరెక్టర్ లూర్దు రాజు గారి ఆదేశాల మేరకు మృతి చెందిన కుటుంబానికి బియ్యం పంపిణీ

వాజేడు తెలంగాణ పత్రిక అక్టోబరు 29



వాజేడు మండల కేంద్రంలోని చింతూరు గ్రామంలో యువ నాయకుడు పేట నగేష్ అనారోగ్యంతో మరణించటం జరిగింది. మరణించిన విషయం తెలుసుకొని కాఫెడు స్వచ్ఛంద సంస్థ బృందం పేట నగేష్ కుటుంబానికి 25 కేజీల బియ్యం పంపిణీ చేయడం జరిగింది . కాఫెడుసంస్థ బృందం ఆ కుటుంబాన్ని ఓదార్చడం జరిగింది. వాజేడు మండల కోఆర్డినేటర్ జి కామేష్ , యానిమేటర్ కె ప్రసాద్. పాల్గొనడం జరిగింది.

# పేదోళ్ల ఆత్మగౌరవానికి ప్రతీక ఇందిరమ్మ ఇల్లు







- పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు.
- మండలం లో విస్తృత పర్యటన.
- మద్దెల కుమారస్వామి మృత దేహానికి నివాళులు, కుటుంబానికి పరామర్శ.
- రాష్ట్ర స్థాయి అండర్ 17 క్రీడల ఏర్పాట్లు పరిశీలన.. అధికారులతో సమీక్ష.
- రైతులతో కలిసి ధాన్యం ఆరబోత యంత్రం ప్రారంభోత్సవం చేసిన ఎమ్మెల్యే.
- కస్తూర్బా పాఠశాలలో ఆకస్మిక తనిఖీలు.. మెనూ అమలుపై విద్యార్థుల నుంచి ఆరా.
- సీతంపేట, బోటిగూడెం గ్రామాల నుండి 100 కుటుంబాలు కాంగ్రెస్ లో చేరిక.
- 27 మంది లబ్ధిదారులకు రూ 27,00,430 విలువ గల చెక్కులు పంపిణీ.

పినపాక,, అక్టోబర్ 29(తెలంగాణ పత్రిక)

తెలంగాణ రాష్ట్ర ప్రజా ప్రభుత్వం ప్రజా పాలన అమలులో భాగంగా సంక్షేమ పథకాలను ప్రతి పేద ఇంటికి చేరవేస్తోందని, పేదోళ్ల ఆత్మగౌరవానికి ఇందిరమ్మ ఇల్లు ప్రత్యేకంగా నిలుస్తుందని పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు అన్నారు. బుధవారం మండలంలో విస్తృతంగా పర్యటించిన ఆయన పలు కార్యక్రమాలలో పాల్గొన్నారు. మల్లారం గ్రామానికి చెందిన మద్దెల కుమారస్వామి మృతదేహాన్ని సందర్శించి, నివాళులర్పించి, ఆయన కుటుంబాన్ని పరామర్శించారు. అనంతరం రాష్ట్రస్థాయి పాఠశాలల క్రీడల సమాఖ్య అండర్ 17 క్రీడల నిర్వహణ ఏర్పాట్లను పరిశీలించారు. అనంతరం అన్ని శాఖల అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించి ఏర్పాట్లను ముమ్మరం చేయాలని, శాఖల వారీగా తీసుకోవాల్సిన చర్యలు పై సూచనలు చేశారు. అనంతరం ఏడుళ్ల బయ్యారం గ్రామంలో గంగిరెడ్డి వెంకటేశ్వరరెడ్డి అనే రైతు నూతనంగా తీసుకొచ్చిన పచ్చి వరి ధాన్యాన్ని గంటల వ్యవధిలో ఆరబెట్టే యంత్రాన్ని ప్రారంభోత్సవం చేశారు. రైతులు సద్వినియోగం చేసుకుని, భారీ వర్షాలకు, మొంత తుఫాన్ నుంచి పంటలు కాపాడుకోవాలని సూచించారు. అనంతరం ఎల్చిరెడ్డిపల్లి లోని కస్తూర్బా ఆశ్రమ పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ చేసి విద్యార్థులకు అందించే భోజనాన్ని పరిశీలించి, విద్యార్థులతో మాట్లాడుతూ మెనూ ప్రకారం భోజనం, నాణ్యమైన ఆహారం అందిస్తున్నారా లేదా అని ఆరా తీశారు. అనంతరం ఏడూళ్ళ బయ్యారం క్రాస్ రోడ్ లోని జివిఆర్ ఫంక్షన్ హాల్లో జరిగిన కార్యక్రమంలో ఎమ్మెల్యే పాయం సమక్షంలో సీతంపేట, బోటుగూడెం గ్రామాల నుంచి సుమారు 100 కుటుంబాలు కాంగ్రెస్ పార్టీలోకి చేరాయి. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వారికి పార్టీ కండువాలు కప్పి ఆహ్వానించారు. అనంతరం పినపాక మండల అభివృద్ధి కార్యాలయంలో జరిగిన కళ్యాణ లక్ష్మి చెక్కుల పంపిణీ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరై చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా 27 మంది లబ్ధిదారులకు రూ 27,00,430 లక్షల విలువ గల చెక్కులు అందించి, ప్రభుత్వం అందించిన సాయాన్ని సద్వినియోగం చేసుకోవాలని, పేదల ప్రజా ప్రభుత్వానికి అండగా ఉండి, రాష్ట్రంలో ఏ ఎన్నికలు వచ్చినా గెలిపించుకోవాల్సిన బాధ్యత ప్రజలదేనన్నారు. కార్యక్రమంలో తహాశీల్దార్ గోపాలకృష్ణ, ఎంపీడీవో పోటు సంకీర్త్, ఎంపీ ఓకే వెంకటేశ్వరరావు, ఎంఈఓ కే నాగయ్య, పినపాక కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు గొడిశాల రామనాథం, మాజీ వైస్ ఎంపీపీ కంది సుబ్బారెడ్డి, మాజీ సర్పంచులు తోలం కళ్యాణి, కొరసా కృష్ణంరాజు, పోతినేని శివశంకర్, మాజీ ఎంపిటిసి పొనగంటి శివకృష్ణ, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గంగిరెడ్డి వెంకట్ రెడ్డి జి శ్రీనివాస్ రెడ్డి, దాట్లరాజేష్, బోడ రమేష్, ఉడుముల రవీందర్ రెడ్డి, కొండేరు సంపత్,బండారు సాంబ కృష్ణమూర్తి ఆరె నవీన్, కొడెం రామ్మోహన్, బిళ్ళం సాంబశివరావు, కేతా ప్రసాద్, పిట్టల సురేష్, మద్దెల సమ్మయ్య, తోలెం అర్జున్, పొనగంటి శ్రీను, సింహాద్రి మనోజ్, చీకటి సత్యనారాయణ, బుచ్చిబాబు, బతకయ్య, వార శంకర్ తదితరులు పాల్గొన్నారు.

# హరీష్ రావును పరామర్శించిన సిపిఐ నేత చాడ వెంకటరెడ్డి

కరీంనగర్ తెలంగాణ పత్రిక అక్టోబర్ 29:

గత కొంతకాలంగా అనారోగ్యానికి గురై మంగళవారం మృతి చెందిన తన్నీరు సత్యనారాయణ రావు కుమారుడైన మాజీ మంత్రివర్యులు,సిద్దిపేట శాసనసభ్యులు తన్నీరు హరీష్ రావు ను బుధవారం కోకాపేటలోని ఆయన నివాసంలో సిపిఐ మాజీ జాతీయ కార్యవర్గ సభ్యులు, మాజీ ఎమ్మెల్యే చాడ వెంకటరెడ్డి పరామర్శించారు.మాజీ మంత్రివర్యులు సత్యవతి రాథోడ్ మాజీ ఎంపీ సీతారాం నాయక్ తో కలిసి సత్యనారాయణ రావు చిత్రపటానికి చాడ వెంకటరెడ్డి పూలమాలవేసి నివాళులర్పించారు. చాడ వెంకటరెడ్డి మాట్లాడుతూ సత్యనారాయణ రావు ప్రభుత్వ ఉద్యోగిగా విధులు నిర్వహించి ఎంతో మంచి



పేరు సంపాదించుకున్నారని, ఉద్యోగ బాధ్యతలు నిర్వహిస్తున్న క్రమంలో అందరితో కలిసిమెలిసి ఉండేవారని,మంచితనం,మానవత్వంతో,ఉద్యోగ బాధ్యతల పట్ల ఎంతో అంకితభావం,నిబద్ధతతో పనిచేసారని, తన కుమారుడు హరీష్ రావు రాష్ట్ర రాజకీయాల్లో కీలక పాత్ర పోషిస్తూ ప్రజలకు సేవ చేయడం పట్ల తండ్రిగా సత్యనారాయణ రావు ఎంతో సంతోషపడేవారని అలాంటి గొప్ప వ్యక్తిత్వం ఉన్న సత్యనారాయణ రావు అనారోగ్యంతో మృతి చెందడం పట్ల తీవ్ర సంతాపాన్ని వ్యక్తం చేస్తూ వారి కుటుంబానికి సానుభూతి తెలియజేస్తున్నట్లు చాడ వెంకటరెడ్డి తెలిపారు. పరామర్శించిన వారిలో సిపిఐ జిల్లా కౌన్సిల్ సభ్యులు, సింగిల్ విండో డైరెక్టర్ చాడ శ్రీధర్ రెడ్డి ఉన్నారు.

# మొంథా తుఫాన్ ఎఫెక్ట్ తో రైతులకు ఊహించిన కష్టాలు

గంభీరావుపేట తెలంగాణ పత్రిక అక్టోబర్ 29

రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండల వ్యాప్తంగా మొంథా తుఫాన్ ఎఫెక్ట్ స్పష్టంగా కనిపిస్తోంది. బుధవారం మండలంలోని గ్రామాల్లో వర్షం కురుస్తుంది కొద్దిగా గొప్ప వరి కోతలు కోసిన రైతులు తమ ధాన్యాన్ని ఉదయం పూట ఆరవస్తు సాయంత్రం పూట పోగుచేస్తూ అవస్థలు పడుతున్నారు. సాధారణంగా రైతులు ఒకసారి ధాన్యాన్ని ఆరబోస్తే పూర్తిగా ఆరినాక కుప్పగా చేసుకొని శుభ్రం చేసుకుంటారు. తుఫాన్ ప్రభావంతో పరిస్థితులు అంతగా అనుకూలంగా లేకపోవడంతో భారీ వర్షాలు కురుస్తుండడంతో ధాన్యం తడిసి ముద్ద అవుతున్నాయి వర్షపు వరదలకు కొట్టుకుపోతుందో అన్న భయం రైతులను వెంటాడుతోంది వర్షం పడితే కప్పడానికి టార్పాలిన్స్ లేకపోవడంతో రైతులు అవస్థ పడుతున్నారు. చేతి కాడికి వచ్చిన పంట నోటి దాకా రాదేమోనన్న భయం రైతులు వ్యక్తం చేస్తున్నారు. తుఫాను ప్రభావం మరో రెండు మూడు రోజులు



ఉంటుందన్న వార్త కథనాలతో రైతులు హడలిపోతున్నారు. మరికొంత ఏరియాలో వరి కోతలు కోసేందుకు సిద్ధంగా ఉండడంతో తుఫాన్ అలెర్ట రైతులు కోతలను నిలిపివేశారు. మొంథా తుఫాన్ ప్రభావంతో రైతులను తీవ్ర ఇబ్బందులను ఎదుర్కొంటున్నారు. ముఖ్యంగా ధాన్యం కొనుగోలు



కేంద్రాల వద్ద రైతుల పంట తడిసిపోతుంది. మరికొందరూ ఆరబెట్టుకోవాలని ధాన్యం కొనుగోలు వద్దకు వస్తే.. ధాన్యం ఆరేది ఏమో కానీ తడిసేదే ఎక్కువగా ఉందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు వెంటనే ప్రభుత్వం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసి ఖరీదు చేసిన ధాన్యాన్ని కాంట వేయించి వెంటనే తరలించే విధంగా ఏర్పాటు చేయాలని రైతులు కోరుతున్నారు మొత్తానికి మొంథా తుఫాన్ రైతులను కన్నీరు పెట్టించేందుకే వచ్చిందని రైతులు వాపోతున్నారు.

# పూడూరులో రామాలయ నిర్మాణానికి విరాళం

-గ్రామస్తుల ఉదారతకు కమిటీ కృతజ్ఞతలు

కొడిమ్యాల అక్టోబర్ 29 తెలంగాణ పత్రిక.

కొడిమ్యాల మండలం పూడూరు గ్రామంలో నిర్మాణంలో ఉన్న నూతన రామాలయానికి పూడూర్ గ్రామ నివాసులు పెద్ది మల్లవ్వ, నర్సయ్య (తండ్రి పోచయ్య) రూ. 11,116/- (పదకొండు వేల ఒక వంద పదహారు రూపాయలు) విరాళంగా అందించారు. ఆలయ అభివృద్ధి కోసం చేసిన ఈ సేవకు రామాలయ కమిటీ సభ్యులు కడారి మల్లేశం, వడ్లకొండ నర్సయ్య, పైడిపల్లి సతీష్‌రావు, ఇనుకొండ ప్రభాకర్‌రెడ్డి, తాడ్వాయి అన్వేష్‌రెడ్డి, కుంట శ్రీనివాస్, కుంట రవి తదితర గ్రామస్థులు దాతలకు కృతజ్ఞతలు తెలిపారు. ఇంకా ఆలయానికి హిందూ భక్తులు ఈ రామాలయ నిర్మాణానికి ధన రూపేనా వస్తురూపమైన సహకరించాలని కమిటీ సభ్యులు కోరుతున్నారు.



# భారీ వర్షాల సమయంలో ప్రజలకు అండగా నిలవాలని

-మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి బిఆర్ ఎస్ యూత్ కు దిశానిర్దేశం

పరకాల నియోజకవర్గం అక్టోబర్ 29 తెలంగాణ పత్రిక



పరకాల నియోజకవర్గం బిఆర్ ఎస్ యూత్ సైన్యం కదలిక పరకాల నియోజకవర్గంలో భారీ వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో, ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను తక్షణమే పరిష్కరించేందుకు మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి అన్ని బిఆర్ ఎస్ యూత్ కార్యకర్తలకు తక్షణ దిశానిర్దేశాలు జారీ చేశారు. వర్షాల ప్రభావం ఎక్కువగా ఉన్న గ్రామాల్లో పార్టీ యూత్ కార్యకర్తలు ముందుకు వచ్చి అవసరమైన సేవలు అందిస్తూ, నిజమైన సేవాస్ఫూర్తి చాటాలని.మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి సందేశం ప్రజల కష్టసమయంలో వారితో ఉండటం రాజకీయ బాధ్యత అది మన మానవ ధర్మం. పరకాల నియోజకవర్గంలోని ప్రతి గ్రామంలో బిఆర్ ఎస్ కార్యకర్తలు ప్రజలకు అండగా ఉండాలి. ప్రజల నమ్మకాన్ని నిలబెట్టుకోవడం మన కర్తవ్యం."యువ కార్యకర్తలకు సూచనలు,ప్రతి గ్రామంలో అపత్కాల సహాయ బృందాలు ఏర్పాటు చేయాలి. ప్రజలు ప్రమాదంలో ఉన్న చోట తక్షణ సహాయం అందించాలి. వాగులు, చెరువులు, కాలువలు ఉప్పొంగే ప్రాంతాల్లో ప్రజలు వెళ్లకుండా అవగాహన కల్పించాలి.తక్కువ ఎత్తు ప్రాంతాల్లో ఉన్న ప్రజలను సురక్షిత ప్రదేశాలకు తరలించడంలో స్థానిక అధికారులతో సహకరించాలి. తాగునీరు, మందులు వంటి అవసరమైన వస్తువులను సిద్ధం ఉంచి పేద కుటుంబాలకు పంపిణీ చేయాలి. మైక్ ప్రకటనల ద్వారా అవగాహన కార్యక్రమాలు నిర్వహించి ప్రజలను అప్రమత్తం చేయాలి.అధికారులతో సమన్వయం చేస్తూ రెవెన్యూ, పంచాయతీ, పోలీస్ శాఖల సహకారంతో రక్షణ చర్యలు చేపట్టాలి.ప్రస్తుతం బిఆర్ ఎస్ యువ కార్యకర్తలు అన్ని గ్రామాల్లో సేవలను చేస్తూ ప్రజలకు అందుబాటులో ఉండాలి.చల్లా ధర్మారెడ్డి పిలుపు,మన పార్టీ ప్రజలతో మొదలై, ప్రజలతోనే జీవించాలి. ఈ వర్షాలు తగ్గేవరకు ప్రతి కార్యకర్త ప్రజల పక్కన ఉండి, ఒక్క ప్రాణం కూడా ప్రమాదంలో పడకుండా కాపాడండి. మన సేవే మన బలం..పరకాల నియోజకవర్గం బిఆర్ ఎస్ యువ నాయకులు తెలిపారు:మాజీ ఎమ్మెల్యే ఆదేశాల మేరకు ప్రతి గ్రామంలో కార్యకర్తలు నిత్యం పహారా కాస్తూ ప్రజలకు అండగా ఉన్నారని, అవసరమైన సేవలు తక్షణమే అందిస్తామని తెలిపారు.

## 58వ డివిజన్‌లో హల్దీ వేడుకలో పాల్గొన్న వాలబోయిన వెంకటేశ్వర్లు దుర్గ భవాని దంపతులు

(తెలంగాణ పత్రిక అక్టోబర్ 29 ఉమ్మడి ఖమ్మం జిల్లా బ్యూరో)



ఖమ్మం కార్పొరేషన్ పరిధిలోని 58వ డివిజన్, రాపర్తి నగర్‌కు చెందిన కుందూరు శ్రీనివాస్ రెడ్డి–అరుణ దంపతుల ప్రథమ పుత్రుడు చి. అభిలాష్ రెడ్డి "హల్దీ వేడుక"లో పాల్గొన్న కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు వాలబోయిన వెంకటేశ్వర్లు దుర్గ భవాని ముదిరాజ్ దంపతులు. కాబోయే నూతన వరుడిని వారి స్వగృహానికి వెళ్లి ఆశీర్వదించిన సందర్భంగా సంతోషకర వాతావరణం నెలకొంది.ఈ కార్యక్రమంలో డివిజన్ ప్రముఖులు పెడేటి వెంకట్, విరండి విశ్వనాథ చారి, అక్కినపల్లి రామకృష్ణ, పెడేటి రమేష్, మున్నేన జగన్, ఆణిముత్యం సూర్య, లింగం ఉపేందర్, బుర్రి వెంకటేశ్వర్లు గౌడ్, పుసులూరి శేఖర్, ఇంజం ప్రసాద్, పసుపునూటి రవికుమార్, శ్రీనివాస్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులు మంచి విలువలతో ఆదర్శంగా నిలవాలి..

-వీణవంక ఎస్సై ఆవుల తిరుపతి..



వీణవంక ప్రతినిధి, అక్టోబర్ 29 ( తెలంగాణ పత్రిక).

వీణవంక మండల కేంద్రంలో బుధవారం ప్రభుత్వ జూనియర్ కళాశాలలో సర్దార్ వల్లభాయ్ పటేల్ 150వ జయంతి ముందస్తు సందర్భంగా జాతీయ భద్రత, శాంతి భద్రతల పరిరక్షణ గురించి వ్యాసరచన పోటీలను స్థానిక పోలీస్ విభాగం ఆధ్వర్యంలో విద్యార్థులకు నిర్వహించడమైనది. గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు ప్రధానం చేయనైనది. ఈ కార్యక్రమానికి ప్రిన్సిపాల్ రాజిరెడ్డి అధ్యక్షత వహించారు. ముఖ్యఅతిథిగా వీణవంక పోలీస్ సబ్ ఇన్స్పెక్టర్ ఆవుల తిరుపతి మాట్లాడుతూ.. విద్యార్థులు ఏదైనా మంచి లక్ష్యాన్ని ఎన్నుకొని దానిని సాధించడానికి కృషి చేయాలని విద్యార్థి జీవితంలో ఎలాంటి కేసులు నమోదు కాకుండా చూసుకోవాలని సత్ప్రవర్తనతో మెలగాలని,గంజాయి మత్తుమందులకు దూరంగా ఉండాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు విద్యార్థులు పోలీసులు పాల్గొన్నారు.

తెలంగాణ పత్రిక
TELANGANA PATRIKA TELUGU DAILY
తెలుగు దిన పత్రిక
నిజం మా నిజం



# మెరుగైన వైద్య సేవల కోసం కేంద్ర మంత్రి బండి సంజయ్ కృషి..

- 1 కోటి 50 లక్షల సి ఎస్ ఆర్ నిధులతో 15 రకాల వైద్య పరికరాలను అందించిన కేంద్రమంత్రి బండి సంజయ్
- రాష్ట్ర ప్రభుత్వం ప్రభుత్వ ఆస్పత్రుల అభివృద్ధిని విస్మరించింది..
- జమ్మికుంట ఆసుపత్రిలో అనేక సమస్యలున్నాయి...
- జమ్మికుంట ప్రభుత్వాసుపత్రికి అవసరమైన వైద్యులను వెంటనే నియమించాలి
- బిజెపి జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి...



హుజురాబాద్ అక్టోబర్ 29 (తెలంగాణ పత్రిక)

జమ్మికుంట ప్రభుత్వాసుపత్రిలో ప్రజలకు మెరుగైన సేవలు అందించాలనే లక్ష్యంతో కేంద్రమంత్రి బండి సంజయ్ కుమార్ గారు పనిచేస్తున్నారని , ఆ దిశగా రూ.1 కోటి 50 లక్షల సి ఎస్ ఆర్ నిధులతో 15 రకాల విలువైన వైద్య పరికరాలు సామాగ్రిని కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ అందించారని బిజెపి జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి తెలిపారు. జమ్మికుంట ప్రభుత్వ ఆసుపత్రికి కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ సిఎస్ఆర్ నిధులతో వైద్య పరికరాలను అందజేసిన నేపథ్యంలో బిజెపి జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి జమ్మికుంట పట్టణ అధ్యక్షుడు కొలకాని రాజు, జిల్లా ఓబీసీ మోర్చ ప్రధాన కార్యదర్శి ఆకుల రాజేందర్ మరియు స్థానిక బిజెపి శ్రేణులతో కలిసి ఆస్పత్రిని సందర్శించారులి రోగులకు అందుతున్న వైద్య సేవలు, ఆస్పత్రి స్థితిగతులను గంగాడి కృష్ణారెడ్డి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ప్రభుత్వ ఆసుపత్రుల అభివృద్ధిని నిర్లక్ష్యం చేస్తుందన్నారు. జమ్మికుంట ప్రాంతంలో పేద , మధ్యతరగతి ప్రజల ఆరోగ్య సమస్యలకు పెద్ద దిక్కుగా ఉన్న జమ్మికుంట ప్రభుత్వ ఆసుపత్రిలో నేడు అనేక సమస్యలతోకొట్టుమిట్టాడుతుందన్నారు. ఆసుపత్రిలో వివిధ విభాగాల కు అవసరమైన వైద్యుల కొరత ఇక్కడ తీవ్రంగా ఉందన్నారు. సరైన మందులు, ఆరోగ్య పరీక్షలు కూడా లభించలేని స్థితిలో జమ్మికుంట ప్రభుత్వాసుపత్రి ఉందన్నారు. ఇక్కడి ఆసుపత్రిలో అవసరమైన వైద్య సేవలు లభించకపోవడంతో జమ్మికుంట ప్రాంత ప్రజలు ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. ఇక్కడి ప్రాంత ఆస్పత్రి సమస్యలను తెలుసుకున్న కేంద్ర మంత్రి బండి సంజయ్ జమ్మికుంట ఆసుపత్రి కి అవసరమైన వైద్య పరికరాల కొరతను తీర్చాలనే ఉద్దేశంతో, పేద మధ్యతరగతి ప్రజల ఆరోగ్య అవసరాల కోసం వినియోగించే విలువైన 15 రకాల వైద్య పరికరాలను అందించారని తెలిపారు. ప్రభుత్వ ఆసుపత్రుల సమస్యల పట్ల అలసత్వం ప్రదర్శిస్తున్న రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఇప్పటికైనా తమ పద్ధతి మార్చుకోవాలని , ఆసుపత్రులలో మెరుగైన వైద్య సేవలు అందించడానికి తగిన చర్యలు తీసుకోవాలని ఆయన ఈ సందర్భంగా డిమాండ్ చేశారు. ప్రధానంగా జమ్మికుంట ప్రభుత్వాసుపత్రిలో వివిధ విభాగాల్లో పని చేసే వైద్యుల కొరత తీవ్రంగా ఉందని , వెంటనే ఆ సమస్యను పరిష్కరించడానికి , ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించడానికి రాష్ట్ర ప్రభుత్వం తక్షణ చర్యలు చేపట్టాలని ఆయన డిమాండ్ చేశారు. ఈకార్యక్రమంలో ఇల్లంతకుంట మండల అధ్యక్షుడు రమణా రెడ్డి, బచ్చు శివకుమార్, కైలాసకోటి గణేష్, రాజేష్ ఠాకుర్, తిరుపతి రెడ్డి, రాకేష్ ఠాకూర్, బల్సుకూరి రాజేష్, రాచపల్లి ప్రశాంత్, రామ రెడ్డి, కేస స్వరూప, ముకుందా సుధాకర్, అప్పాల రవిందర్, ఆకుల తిరుపతి, యాంసాని సమ్మయ్య, చందా సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

# కోర్కాల్ లో కొనసాగిన గాలి కుంటు వ్యాధి నివారణ టీకా శిబిరం..

-వీణవంక పశువైద్యాధికారి శ్రీకాంత్..



వీణవంక ప్రతినిధి, అక్టోబర్ 29( తెలంగాణ పత్రిక).

వీణవంక మండలంలోని కోర్కాల్ గ్రామంలో బుధవారం వీణవంక పశు వైద్యశాల ఆధ్వర్యంలో పశు వైద్య శిబిరం ఏర్పాటుచేయగా, పశుపోషకుల నుండి విశేష స్పందన ఏర్పడింది.గ్రామంలో పశువులన్నింటికీ గాలి కుంటు వ్యాధికి నివారణ టీకాలను వేయడం జరిగింది.వీణవంక పశువైద్యాధికారి శ్రీకాంత్ మాట్లాడుతూ.. పశువుల్లో సాధారణంగా ఇచ్చే వ్యాధిలో గాలి కుంటు వ్యాధి ఒకటి అని, తెలంగాణ ప్రభుత్వం పశువుల సంరక్షణ కోసం 15 అక్టోబర్ నుండి 15 నవంబర్ వరకు ఉచిత పశువైద్య శిబిరాలను నిర్వహిస్తుందని, రైతు సోదరులు పశువులలో సంరక్షణ చర్యలు చేపట్టాలని, గేదెలు, ఆవులకు గాలి కుంటు వ్యాధి టీకాలను తప్పనిసారిగా ఇప్పిచాలన్నారు. ఈ కార్యక్రమంలో వెటర్నరీ డాక్టర్ శ్రీకాంత్,సిబ్బంది భాగ్య,స్వప్న, గోపాలమిత్రలు బాబురావు, సురేష్, శంకర్, రాజేందర్ తదితరులు పాల్గొన్నారు.

# మొంథా తుఫాన్ తీవ్రస్థాయిలో ఉంటుందనే వాతావరణ శాఖ హెచ్చరికల నేపథ్యంలో అధికారులు అందరూ అప్రమత్తంగా ఉండాలని..

-నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి సూచించారు.

నర్సంపేట అక్టోబర్ 29 తెలంగాణ పత్రిక

మొంథా తుఫాన్ బుధవారం నుంచి భారీ నుంచి అతి భారీ వర్షాలు తీవ్ర గాలులు వీస్తాయని వాతావరణ శాఖ జారీ చేసిన నేపథ్యంలో ఎక్కడ ఎటువంటి ప్రాణ నష్టం ఆస్తి నష్టం జరగకుండా చర్యలు తీసుకోవాలని అధికారులను ఎమ్మెల్యే ఆదేశించారు. ఎప్పటికప్పుడు ప్రజలను అప్రమత్తం చేసేలా సమాచార వ్యవస్థలు సిద్ధంగా ఉండాలని సూచించారు. విద్యుత్,త్రాగునీరు, అంతరాయం కలగకుండా చూడాలని అధికారులకు సూచించారు. రోడ్లు,చెరువులు మరియు కాలువ గట్లు కోతకు గురైతే తక్షణం మరమ్మత్తులు చేయాలని అధికారులకు సూచించారు. అలాగే శిథిలావస్థ ఇళు ్ళ,భవనాలలో ఉన్నవారిని ంగా ఉంచేలా చర్యలు తీసుకోవాలి చూసించారు. అవసరం అయితే వారిని



పునరావస్థ కేంద్రాలు తరలించి అక్కడ అవసరమైన అన్ని సౌకర్యాలు కల్పించాలని అధికారులు ఆదేశించారు. ప్రజలకు ఎటువంటి ఇబ్బంది లేకుండా చూడాలని అధికారులకు ఆదేశించారు. ప్రజలు కూడా భారీ వర్షాల వలన అప్రమత్తంగా ఉండాలని అవసరం అయితే పోలీసులకు , అధికారులకు సమాచారం అందించాలని కోరారు. ప్రజలు అధికార యంత్రంగానికి సహకరించాలని విజ్ఞప్తి చేసినారు.ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం నర్సంపేట నియోజకవర్గం

# ఫీజు రీయింబర్స్‌మెంట్, స్కాలర్‌షిప్‌ల విడుదల చేయాలి : ఎస్ఎఫ్ఐ

-బహదూర్‌పల్లి ఎక్స్‌రోడ్డు వద్ద విద్యార్థుల నిరసన
%-% అక్టోబర్ 30 రాష్ట్ర బంద్ పోస్టర్ ఆవిష్కరణ

తెలంగాణ పత్రిక, కుత్బుల్లాపూర్, అక్టోబర్ 29 :

కుత్బుల్లాపూర్ మండల ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో బహదూర్‌పల్లి ఎక్స్‌రోడ్డు వద్ద విద్యార్థులు నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా అక్టోబర్ 30న జరగనున్న రాష్ట్రవ్యాప్త ఎస్ఎఫ్ఐ బంద్ పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఎస్ఎఫ్ఐ మండల కార్యదర్శి భగత్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం విద్యార్థుల సమస్యల పట్ల పూర్తిగా నిర్లక్ష్య వైఖరి ప్రదర్శిస్తుందని అన్నారు. ఇప్పటికీ 8వేల కోట్లకు పైగా ఫీజు రీయింబర్స్‌మెంట్, స్కాలర్‌షిప్‌లు విడుదల చేయకపోవడం వల్ల వేలాది మంది విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారన్నారు. దసరా, దీపావళి సందర్భంగా వరుసగా 3వేల కోట్లు చొప్పున విడుదల






చేస్తామని, నవంబర్ మొదటి వారం నాటికి 6వందల కోట్లు విడుదల చేస్తామని కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీ ఇప్పటికీ అమలు కాలేదన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం విద్యార్థులపై చేసిన మోసం అని భగత్ అన్నారు. ప్రభుత్వం తక్షణమే ఉత్తర్వులు జారీ చేసి, యూజీ, పీజీ, ప్రొఫెషనల్, లా, బీటెక్ తదితర అన్ని కాలేజీలతో ఫీజు రీయింబర్స్‌మెంట్ సంబంధం లేకుండా విద్యార్థులకు సర్టిఫికేట్లు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ సమస్య పరిష్కారం కాకపోతే, మేడ్చల్ జిల్లా ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో మరింత భారీ స్థాయిలో ఉద్యమాలు చేపడుతామని హెచ్చరించారు.
ఈ కార్యక్రమంలో సాయి, అర్షద్, రోహిత్, సమీర్, షైభాజ్ తదితరులు పాల్గొన్నారు.

# పెట్టుబడిదారులకు ఊడిగం చేసే కేంద్ర ప్రభుత్వ విధానాలను తిప్పికొట్టాలి

-సిఐటియు రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎస్ వీరయ్య

నిజామాబాద్ బ్యూరో, అక్టోబర్ 29, తెలంగాణ పత్రిక

పెట్టుబడిదారులకు ఊడిగం చేసే కేంద్ర ప్రభుత్వ విధానాలను తిప్పికొట్టాలని సిఐటియు రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎస్ వీరయ్య పిలుపునిచ్చారు. నిజామాబాద్ లో సిఐటియు 11వ జిల్లా మహాసభల ముగింపు సందర్భంగా హాజరైన ప్రతినిధులను ఉద్దేశించి రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎస్. వీరయ్య మాట్లాడుతూ దేశంలో కార్మిక చట్టాలను మార్చేసి కార్మికులకు ఉన్న హక్కులను హరించే విధంగా 4 కోడులుగా విభజించి కార్మికులకు భద్రత లేకుండా కనీస వేతనాలు అమలు జరపకుండా. పనిగంటలను పెంచుతూ లాభాలను చేకూర్చే పద్ధతుల్లో విధానాలను రూపొందించి శ్రమ దోపిడీకి పాల్పడే విధంగా నరేంద్ర మోడీ ప్రభుత్వం ముందుకు పోతున్నదని విమర్శించారు.. దీని వల్ల పెరుగుతున్న ధరలకు అనుగుణంగా కార్మికులకు కనీస వేతనాలు అమలు జరపక కార్మిక కుటుంబాలు పస్తులు ఉండే పద్ధతుల్లో తన విధానాలను అవలంబిస్తున్నదని పేర్కొన్నారు. ప్రభుత్వ రంగ సంస్థలతో పాటు, ప్రైవేట్ రంగంలో



ఉపాధి అవకాశాలను తగ్గిస్తూ కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ విధానాన్ని పెంచి పోషిస్తూ కార్మికులను బానిసలుగా మారుస్తున్నదని అన్నారు. ప్రభుత్వ విధానాలకు వ్యతిరేకంగా కార్మిక వర్గం ఐక్యంగా పోరాటాలు చేయకుండా విద్వేషాలను రెచ్చగొట్టి ప్రజల భావోద్వేగాలతో రాజకీయ ప్రయోజనాలను పొందాలని చూస్తున్నారని ఆరోపించారు. మరొకవైపు ప్రభుత్వం అన్ని వ్యవస్థలను పెట్టుకుని శాశ్వతంగా తామే అధికారంలో ఉండే విధంగా ఆలోచించటం. మనువాద సిద్ధాంతానికి అనుగుణంగా తన విధానాలను అమలు జరపాలని చూస్తున్నారని ఈ విధానాలను తిప్పి కొట్టడానికి ప్రభుత్వానికి తగిన గుణపాఠం చెప్పటానికి కార్మిక వర్గం ఐక్యంగా కుల మతాలకు అతీతంగా సమరశీల పోరాటాలు చేయాలని పిలుపునిచ్చారు. తద్వారా మాత్రమే తమ హక్కులను కాపాడుకుంటారని అందుకు కార్మిక వర్గం సన్నద్ధం కావాలని పిలుపునిచ్చారు.

**సిఐటియు కొత్త కమిటీ**

సీఐటీయూ జిల్లా నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. సిఐటియు జిల్లా అధ్యక్షులుగా, శంకర్ గౌడ్, ప్రధాన కార్యదర్శిగా నూర్జహాన్, కోశాధికారిగా ఈవీఎల్ నారాయణ. ఉపాధ్యక్షులుగా స్వర్ణ, రమేష్ బాబు, మోహన్, శ్రీనివాస్ రాజు సహాయ కార్యదర్శులుగా నన్నే సాబ్, చంద్రకళ, సుకన్య, లతోపాటు మరొక 15 మందిని కమిటీ సభ్యులుగా ఎన్నుకోవడం జరిగింది. నూతనంగా ఎన్నికైన అధ్యక్ష కార్యదర్శులు మాట్లాడుతూ రాబోయే మూడు సంవత్సరాల కాలంలో జిల్లాలో కార్మిక వర్గం ఎదుర్కొనే సమస్యల పైన చిత్తశుద్ధితో కృషి చేస్తామని కార్మిక వర్గ ఐక్యత కోసం చేస్తామని వారు అన్నారు.

# విద్యార్థుల జీవితాలతో చెలగాటం ఆడుతున్న రాష్ట్ర ప్రభుత్వం

ఫీజు రీయింబర్స్మెంట్ బకాయిల విడుదల పై ప్రభుత్వం నిర్లక్ష్యం ఎందుకు?
పెండింగ్లో ఉన్న స్కాలర్షిప్ ఫీజు రిమోస్మెంట్ విడుదల చేయాలని ఏఐఎస్ఎఫ్ కరీంనగర్ జిల్లా సమితి ఆధ్వర్యంలో బిక్షాటన
ఏఐఎస్ఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి మచ్చ రమేష్

కరీంనగర్ తెలంగాణ పత్రిక అక్టోబర్ 29:

తెలంగాణ రాష్ట్రంలో పెండింగ్ లో ఉన్న ఫీజు రీయింబర్స్మెంట్, స్కాలర్షిప్ బకాయిలను విడుదల చేయకుండా ప్రభుత్వం నిర్లక్ష్యం చేయడం వల్ల ప్రైవేట్ కళాశాలల యాజమాన్యాలు కళాశాలలు బంద్ చేయడం వల్ల విద్యార్థుల చదువులకు తరచూ ఆటంకాలు కలుగుతున్న ప్రభుత్వం లో చలనం లేకపోవడం సిగ్గు చేటని, ఏఐఎస్ఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి మచ్చ రమేష్ అన్నారు. స్కాలర్షిప్ ఫీజు రీయింబర్స్మెంట్ విడుదల చేయాలని బుధవారం ఏఐఎస్ఎఫ్ కరీంనగర్ జిల్లా సమితి ఆధ్వర్యంలో భిక్షాటన చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఏఐఎస్ఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి మచ్చ రమేష్ మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వం ఫీజు రీయింబర్స్మెంట్ పథకాన్ని ఎత్తివేసే కుట్ర చేస్తూ ఫీజు బకాయిలు విడుదల చేయడం లేదని,సీఎం రేవంత్ రెడ్డి వద్ద విద్యాశాఖ ఉన్న ఫీజు బకాయిలు విడుదల చేయకపోవడం సీఎం నిర్లక్ష్యానికి నిదర్శనమని, గత మూడు విద్యాసంవత్సరాల నుండి ఫీజు బకాయిలు 8వేల కోట్లు పూర్తిగా పెండింగ్ లో ఉన్నాయని,ఫీజు బకాయిలు విడుదల లేక విద్యార్థులతో పాటు బడ్జెట్ కళాశాలల యాజమాన్యాలు,సిబ్బంది కూడా ఇబ్బందులు పడుతున్నారని, సీఎం రేవంత్ రెడ్డి ఫీజు బకాయిల విడుదల పై మాట తప్పారని, గతంలో డిగ్రీ కళాశాలలు రాష్ట్ర వ్యాప్తంగా సెమిస్టర్ పరీక్షలు బహిష్కరించడం వల్ల విద్యార్థులకు సకాలంలో పరీక్షలు జరగలేదని ఫీజు బకాయిలు విడుదల చేస్తామని చెప్తే కళాశాలల వారు పరీక్షలు నిర్వహించారని కానీ ఇప్పటికీ ఫీజు బకాయిలు విడుదల లేక డిగ్రీ పూర్తి అయిన విద్యార్థులు డబ్బులు కట్టి మరి సర్టిఫికెట్లు తీసుకుంటున్నారని, ఇప్పుడు ఇంజనీరింగ్ కళాశాలలు సైతం నవంబర్ 03 నుండి ఫీజు బకాయిలు విడుదల చేసే వరకు కళాశాలలు నిరవధిక బంద్ చేస్తామని ప్రకటించాయని ఇప్పుడిప్పుడే ఇంజనీరింగ్ కళాశాలల్లో తరగతులు ప్రారంభం అయ్యాయని ఇంజినీరింగ్ కళాశాలలు బంద్ చేయడం వల్ల విద్యార్థుల చదువులపై తీవ్ర ప్రభావం పడుతుందని, కాంగ్రెస్ ప్రభుత్వం కనీసం




వారు అధికారంలోకి వచ్చిన నాటి నుండి పెండింగ్ లో ఉన్న మరియు టోకెన్లు మంజూరు అయిన ఫీజు బకాయిలను విడుదల చేయడం ద్వారా ప్రభుత్వం పై భారం తగ్గుతుందని, వెంటనే ప్రభుత్వం కళాశాలల యాజమాన్యాలతో చర్చించి పెండింగ్ ఫీజు రీయింబర్స్మెంట్ స్కాలర్షిప్ బకాయిలను వెంటనే విడుదల చేయాలని లేనిపక్షంలో ఏఐఎస్ఎఫ్ విద్యార్థులను ఏకం చేసి ప్రభుత్వం పై మిలిటెంట్ ఉద్యమాలు నిర్వహిస్తామని మచ్చ రమేష్ హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ నగర కార్యదర్శి మామిడిపల్లి హేమంత్, నగర నాయకులు కసిరెడ్డి సందీప్ రెడ్డి, రాహుల్, ఏ నోస్ , మచ్చ అభిలాష్ రాజేష్ ఆకాష్, తదితరులు పాల్గొన్నారు.